RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,289 | పేజీలు -12 | శుక్రవారం - 13 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

LGTV

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తుంది

- సీఐఐ సదస్సులో ఏపీపై పారిశ్రామికవేత్తల ప్రశంసల జల్లు.. కియా రూ. 18 వేల కోట్ల పెట్టుబడి ప్రకటన
- ఏపీలో రూ. 18 వేల కోట్లతో ప్లాంట్ విస్తరణకు కియా నిర్ణయం
- ఇది 'ఈజ్' కాదు, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని జీఎంఆర్ ప్రశంస
- భోగాపురం విమానాశ్రయం ఏపీకి ఎకనామిక్ ఇంజన్‌గా మారుతుందన్న జీఎం రావు
- మహారాష్ట్ర నా జన్మభూమి అయితే, ఏపీ నా భాగ్య భూమి అన్న సాగర్ డిఫెన్స్ సీఈఓ
- సీఐఐ సదస్సు వేదికగా ఏపీ ప్రభుత్వ విధానాలపై పారిశ్రామికవేత్తల కితాబు

అమరావతి: పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తున్న తీరుపై పారిశ్రామిక దిగ్గజాలు ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, ప్రభుత్వ విధానాలు రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాయని కొనియాడారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా పలువురు మిగతా 2 లో

పాఠశాలల నిర్మాణ నాణ్యతలో రాజీపడొద్దు

➤వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి విధానం



➤9 నుంచి ఇంటర్ వరకు సీనియర్ సెకండరీ విద్యగా అమలు

➤పదో తరగతి తర్వాత డ్రాపౌట్లు తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నాం

➤"విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా విద్యారంగంలో సంస్కరణలు చేపడుతున్నాం

➤విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: వచ్చే విద్యా సంవత్సరం(2027-28) నుంచి రాష్ట్రంలో 12వ తరగతి విద్యా విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతి తర్వాత డ్రాపౌట్లు తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నామని.. దేశంలో 18 రాష్ట్రాల్లో 12వ తరగతి విద్యావిధానమే అమల్లో ఉందన్నారు. విద్యాశాఖపై హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం సమీక్ష నిర్వహించారు. పాఠశాల విద్యలో ఇంటర్‌బోర్డు విలీనంపై ఇప్పటివరకు ఉన్న ప్రగతిని అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ "విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా విద్యారంగంలో సంస్కరణలు చేపడుతున్నాం. అందులో భాగంగా నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5-8 తరగతుల మిగతా 2 లో

ఏపీలో 23 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికలకు నోటిఫికేషన్

- ఏపీలో పెండింగ్‌లో ఉన్న 4 కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- నవంబర్ 26న పోలింగ్.. 30న ఫలితాలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో పెండింగ్‌లో ఉన్న కొన్ని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నగారా మోగించింది. రాష్ట్రంలోని 4 నగరపాలక సంస్థలు, 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు సంబంధించి ఎన్నికల కమిషనర్ మిగతా 2 లో

స్థానిక ఎన్నికల్లో ఓటములపై లోకేశ్ సమీక్ష.. 4 అంశాలపై నివేదికలకు ఆదేశం!

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఓటములపై నారా లోకేశ్ దృష్టి
- నాలుగు అంశాల ఆధారంగా కారణాలను తెలియజేయాలని పార్టీ నేతలకు సూచన
- క్యాడర్ అభిప్రాయాలకు విరుద్ధంగా అభ్యర్థుల ఎంపికతో ఓడిన స్థానాలేంటో గుర్తించాలన్న మంత్రి
- ఎమ్మెల్యేల పనితీరు, కూటమి సమన్వయ లోపం, వైసీపీ సంస్థాగత బలంపైనా నివేదిక కోరిన లోకేశ్



ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌ను నియమించుకోవడం గౌరవంగా భావిస్తా: ఎలాన్ మస్క్



- హువాంగ్‌ను ఉద్యోగంలోకి తీసుకోవాలని ఓ నెటిజన్ సూచన
- దాన్ని గౌరవంగా భావిస్తానంటూ మస్క్ రిప్లై
- ఈ తరానికి చెందిన గొప్ప వ్యాపారవేత్తల్లో హువాంగ్ ఒకరన్న వాదనకు మస్క్ మద్దతు

పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల భీకర దాడి.. పది మంది పోలీసుల మృతి



- పాకిస్థాన్‌లో పోలీసు కాన్వాయ్‌పై ఉగ్రవాదుల మెరుపుదాడి
- కాల్పుల్లో 10 మంది పోలీసులు, 18 మంది ఉగ్రవాదులు మృతి
- దాడికి పాల్పడింది తామేనని ప్రకటించిన టీటీపీ
- రెండు పోలీస్ వాహనాలకు నిప్పు, మరికొన్ని వాహనాలు

తండ్రి ఆస్తిలో కొడుకుకు జన్మహక్కు ఉంటుందా? సుప్రీంకోర్టు కీలక తీర్పు



- తండ్రికి పంపకాల్లో వచ్చిన ప్రత్యేక ఆస్తిలో కొడుకుకు జన్మహక్కు ఉండదన్న సుప్రీంకోర్టు
- తాత ఆస్తి వారసులకు సంక్రమించి వ్యక్తిగత ఆస్తిగా మారితే కుమారుడు అందులో వాటా కోరలేడని స్పష్టీకరణ
- హిందూ వారసత్వ చట్టం-1956 ప్రకారం తాత ఆస్తి ఆయన క్లాస్-1 వారసులకు సంక్రమించిందన్న ధర్మాసనం

హైడ్రా చర్యలు కొందరికి కష్టమైనా.. నగరానికి ప్రయోజనం

- త్వరలో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు షురూ..
- మూసీలో తొలివిడతగా 21 కి.మీ. పునరుజ్జీవన కార్యక్రమం
- తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: హైదరాబాద్ ప్రజల భవిష్యత్తుకు అత్యంత కీలకమైన మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టుకు సంబంధించి అనుమతులన్నీ లభించాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. 55 కి.మీ. మేరకున్న మూసీలో తొలివిడతగా 21 కి.మీ. పునరుజ్జీవన కార్యక్రమం చేపడుతున్నట్టు చెప్పారు. హైదరాబాద్ నగరంలోని అత్యంత కీలకమైన మిగతా 2 లో

ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అందుకోవడమే లక్ష్యం

ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన

కాజీపేట టౌన్: ప్రపంచంతో తెలంగాణ రాష్ట్రం పోటీపడేలా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యావ్యవస్థను పటిష్టం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి పేద విద్యార్థి ఉన్నతవిద్యను అందుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. హనుమకొండ జిల్లా కాజీపేట విద్యానగర్‌లో మిగతా 2 లో






ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేస్తే సహించేది లేదు.. మంత్రి పొన్నం హెచ్చరిక

- ఆర్టీసీ ఉద్యోగులపై భౌతిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్న పొన్నం
- ఉద్యోగులు ఎక్కడైనా తప్పుగా ప్రవర్తిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సూచన
- ఉద్యోగులను కాపాడుకోవడం ప్రజల బాధ్యత అని పేర్కొన్న మంత్రి
- ఉచిత బస్సు వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని ప్రకటన

బంగాళాఖాతంలో రేపు అల్పపీడనం.. 15 నాటికి వాయుగుండం!


- ఆగ్నేయ బంగాళాఖాతంలో నవంబర్ 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం
- నవంబర్ 15 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం
- దక్షిణ అండమాన్ సముద్ర పరిసరాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో వర్షాలు పెరిగే అవకాశం
- సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరిక

ఢిల్లీ: బంగాళాఖాతంలో మరో కీలక వాతావరణ మార్పు చోటుచేసుకుంటోంది. దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నవంబర్ 13 నాటికి ఆగ్నేయ మిగతా 2 లో



2047 వరకు వేచి చూడాల్సిన పనిలేదు.. అంతకంటే ముందే వికసిత భారత్

- వికసిత భారత్ లక్ష్యం అందుబాటులోనే ఉందన్న ప్రధాని మోదీ
- 2047 అనేది డెడ్‌లైన్ కాదు, నిరంతర లక్ష్య సాధన మార్గమని వెల్లడి
- దేశ విజయాలను ప్రపంచానికి చాటిచెప్పాలని మీడియాకు పిలుపు
- స్వాతంత్ర్య ఉద్యమంలా చిన్న లక్ష్యాలతోనే పెద్ద గమ్యానికి చేరతామన్న ప్రధాని



ఢిల్లీ: 'వికసిత భారత్' లక్ష్యం మనకు పూర్తిగా అందుబాటులోనే ఉందని, ఇటీవలి సంవత్సరాలలో దేశం సాధించిన విజయాలే దీనికి నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. 2047వ సంవత్సరాన్ని మనం వేచి చూడాల్సిన డెడ్‌లైన్‌గా కాకుండా, ఆ లక్ష్యం దిశగా నిరంతరం పురోగతి సాధించాల్సిన మార్గంగా చూడాలని ఆయన స్పష్టం చేశారు. నేడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆధ్వర్యంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'దీపావళి మిలన్ సమారోహ్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

స్థానిక ఎన్నికల్లో ఓటములపై లోకేశ్ సమీక్ష..
4 అంశాలపై నివేదికలకు ఆదేశం!

అమరావతి: ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించినప్పటికీ.. కొన్ని చోట్ల ఎదురైన పరాజయాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దృష్టి సారించారు. ఓటమికి దారితీసిన కారణాలను గుర్తించి, భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా పార్టీ నేతల నుంచి నాలుగు అంశాలపై నివేదికలు కోరినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి మంచి ఫలితాలు సాధించింది. అయితే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల దగ్గరకు వచ్చేసరికి వైసీపీ నుంచి పలు చోట్ల గట్టి పోటీ ఎదురైంది. ఫలితంగా 76 జడ్పీటీసీ స్థానాలతో పాటు 1,700 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి ఓటమి చవిచూసింది. ఈ పరాజయాలకు కారణాలేంటన్నది తెలుసుకునేందుకు లోకేశ్ సమీక్షకు సిద్ధమయ్యారు. ఓటమికి దారితీసిన అంశాలను నాలుగు కేటగిరీలుగా విభజించి వివరాలు సేకరించాలని పార్టీ నేతలను కోరారు. తొలుత క్యాడర్ అభిప్రాయాలకు విరుద్ధంగా అభ్యర్థులను ఎంపిక చేయడం వల్ల ఓడిపోయిన స్థానాలను గుర్తించాలని సూచించారు. ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేక పరాజయం ఎదురైన స్థానాలు రెండో విభాగం కింద విభజించారు. కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపంతో ఓడిపోయిన స్థానాలు మూడో విభాగంగా గుర్తించాలన్నారు. వైసీపీకి సంస్థాగతంగా బలం ఉండటం వల్ల ఓటమి ఎదురైన స్థానాలు నాలుగో విభాగంగా నమోదు చేయాలని సూచించారు. పరిషత్ ఎన్నికల్లో కూటమి ఓటమికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో లోపాలు ఒక కారణమని తెలుస్తోంది. గెలిచే అవకాశమున్న పార్టీకి కాకుండా, కోటా ప్రాతిపదికన బలహీనమైన పార్టీకి కొన్ని స్థానాలు కేటాయించడం, బలహీన అభ్యర్థులను బరిలోకి దించడం వంటివి ప్రభావం చూపినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు వైసీపీ నుంచి ఇంతటి పోటీ ఎదురవుతుందని కూటమి అంచనా వేయలేకపోయిందని, ఆ పార్టీ క్షేత్రస్థాయి బలం కూడా కొన్ని చోట్ల ఫలితాలను ప్రభావితం చేసిందని విశ్లేషణలు పేర్కొంటున్నాయి. నాలుగు అంశాలపై నివేదికలు అందిన తర్వాత లోకేశ్ వాటిని పరిశీలించి, లోపాలను సరిదిద్దే చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌ను నియమించుకోవడం గౌరవంగా భావిస్తా

ఢిల్లీ: ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌ను తన సంస్థలో నియమించుకోవడానికి అవకాశం వస్తే గౌరవంగా భావిస్తానని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. హువాంగ్‌ను ఉద్యోగంలోకి తీసుకోవాలని ఓ నెటిజన్ ఎక్స్‌లో చేసిన సూచనకు మస్క్ స్పందించారు. "అది నాకు గౌరవంగా ఉంటుంది" అని బదులిచ్చారు. ఈ నెల ప్రారంభంలోనూ హువాంగ్‌కు మస్క్ మద్దతుగా నిలిచారు. సీక్వోయా క్యాపిటల్ భాగస్వామి షాన్ మాగ్వైర్ చేసిన ఓ పోస్టును ఆయన సమర్థించారు. ఈ తరానికి చెందిన గొప్ప వ్యాపారవేత్తల్లో హువాంగ్ ఒకరని మాగ్వైర్ ప్రశంసించారు. అయితే ఆయన ఓ తీవ్రమైన తప్పు చేశారని, అది అమెరికాకు నష్టదాయకమని పేర్కొన్నారు. హువాంగ్ చర్యల వెనుక దురుద్దేశం ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికా ఏఐ రంగానికి హువాంగ్ లాంటి నాయకుడు భర్తీ చేయలేనివారని రాశారు. మరోవైపు హువాంగ్ వ్యక్తిగత వ్యవహారాలపై వస్తున్న ఆరోపణలతో ఎన్విడియాలో ఆయన భవిష్యత్తుపై చర్చ మొదలైంది. కంపెనీ బోర్డు బుధవారం సమావేశమై ఆయన్ను పదవిలో కొనసాగించడంపై నిర్ణయం తీసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఉద్యోగులకు పంపిన ఈమెయిల్‌లో హువాంగ్ వివాహేతర సంబంధాన్ని అంగీకరించడంతో బోర్డు ఇప్పటికే స్వతంత్ర విచారణ చేపట్టినట్లు సమాచారం. ఎన్విడియా వైస్ ప్రెసిడెంట్ కింబర్లీ పావెల్‌తో హువాంగ్‌కు సంబంధం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అంతకుముందు చైనా అధికారిణిగా పనిచేసిన ఆలిస్ హువాంగ్ (హువాంగ్ లీ)తోనూ సంబంధం ఉందని, ఆమె చైనా గూఢచారి అయి ఉండొచ్చని అమెరికా నిఘా సంస్థలు భావిస్తున్నట్లు కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో న్యూయార్క్‌లో బుధవారం మార్కెట్ ముగిసిన తర్వాత జరిగిన ట్రేడింగ్‌లో ఎన్విడియా షేర్లు ఒక దశలో 10 శాతం వరకు పడిపోయాయి. ఐదు రోజుల వ్యవధిలో 13 శాతం నష్టపోయాయి. ఈ పతనం కొనసాగితే కంపెనీ మార్కెట్ విలువ 4 లక్షల కోట్ల డాలర్ల దిగువకు చేరే అవకాశం ఉందని నివేదికలు పేర్కొన్నాయి.

పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల భీకర దాడి..
పది మంది పోలీసుల మృతి

ఢిల్లీ: పాకిస్థాన్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. దేశ వాయవ్య ప్రాంతంలోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో పోలీసు కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని భీకర దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 10 మంది పోలీసులు వీరమరణం పొందగా, ఎదురుకాల్పుల్లో 18 మంది ఉగ్రవాదులు హతమయ్యారని ప్రావిన్షియల్ అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో మరో 12 మంది పోలీసు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. కోహట్ జిల్లాలోని గుంబట్ ప్రాంతంలో అక్రమ బంగారం మైనింగ్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ దాడి జరిగింది. పోలీసు కాన్వాయ్ ప్రయాణిస్తున్న సమయంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడినట్లు ఖైబర్ పఖ్తుంఖ్వా పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడిలో ఉగ్రవాదులు రెండు పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. మరో రెండు పోలీసు వాహనాలు, ఒక ప్రైవేట్ వాహనం గల్లంతైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు నిషేధిత ఉగ్రవాద సంస్థ తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ప్రకటించుకుంది. ఇదిలా ఉండగా.. కోహట్ జిల్లాలోని ఒరక్‌జాయ్ ప్రాంతంలో భద్రతా దళాలు జరిపిన మరో ఆపరేషన్‌లో 10 మంది టీటీపీ ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు తెలిపారు. వారి నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పోలీసులపై జరిగిన ఈ దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై తమ దేశ పోరాటం ఆగదని, ఇలాంటి పిరికిపంద చర్యలకు భయపడేది లేదని వారు తెలిపారు. పోలీసుల ప్రాణత్యాగం వృథా కాదని, దేశంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు పోరాడుతామని వారు స్పష్టం చేశారు.

బంగాళాఖాతంలో రేపు అల్పపీడనం..
15 నాటికి వాయుగుండం!

ఢిల్లీ: బంగాళాఖాతంలో మరో కీలక వాతావరణ మార్పు చోటుచేసుకుంటోంది. దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నవంబర్ 13 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ, చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం వెల్లడించాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ అల్పపీడనం వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 14 నాటికి తీవ్ర అల్పపీడనంగా బలపడుతుంది. ఆ తర్వాత నవంబర్ 15 నాటికి అదే ప్రాంతంలో మరింత కేంద్రీకృతమై వాయుగుండం (డిప్రెషన్)గా మారే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అనుకూలంగా ఉండటంతో ఇది మరింత బలపడే అవకాశం ఉన్నప్పటికీ, తుపానుగా మారుతుందా లేదా అనేదానిపై అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ వ్యవస్థ కదలికల విషయంలో వాతావరణ మోడల్స్ భిన్నమైన సంకేతాలు ఇస్తున్నాయి. ఇది తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాల వైపు దూసుకువస్తుందా? లేక ఈశాన్య దిశగా మలుపు తీసుకుని మయన్మార్ వైపు వెళుతుందా? అనే అంశంపై ఒకటి రెండు రోజుల్లో పూర్తి స్పష్టత రానుంది. ప్రస్తుతానికి మన్నార్ సింధుశాఖ పరిసరాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం కారణంగా తమిళనాడులోని దక్షిణ ప్రాంతాలు, డెల్టా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. నవంబర్ 15 తర్వాత వర్షాలు ఉత్తర తమిళనాడు వైపు విస్తరించే సూచనలు ఉన్నాయి. నవంబర్ నెలలో సాధారణ వర్షపాతం లోటుతో ఇబ్బంది పడుతున్న కావేరి డెల్టా సహా ఉత్తర తీర జిల్లాలకు ఈ వర్షాలు ఎంతో ఊరటనిస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ వాతావరణ వ్యవస్థ ప్రభావంతో అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో వాతావరణం ప్రమాదకరంగా మారనుంది. నవంబర్ 14, 15 తేదీల్లో సముద్రంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. సముద్రం అల్లకల్లోలంగా మారనున్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సముద్రంలో ఉన్నవారు వెంటనే తీరానికి తిరిగి రావాలని స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ గమనాన్ని బట్టి ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తామని అధికారులు తెలిపారు.

తండ్రి ఆస్తిలో కొడుకుకు జన్మహక్కు ఉంటుందా?

ఢిల్లీ: తండ్రికి చెందిన ఆస్తిలో కొడుకు జన్మహక్కు కింద వాటా కోరలేడని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తాత నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తి పంపకాల తర్వాత తండ్రికి ప్రత్యేక ఆస్తిగా మారితే, అందులో కొడుకుకు పుట్టుకతోనే హక్కు ఏర్పడదని పేర్కొంది. ఈ మేరకు ఆస్తిలో సగం వాటా కోరుతూ దాఖలైన అప్పీల్‌ను కొట్టివేసింది. ఈ కేసు 1997లో దాఖలైన ఆస్తి విభజన వ్యాజ్యానికి సంబంధించినది. 1,811 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి తొలుత తన తాతకు చెందిందని, వారసత్వంగా తనకు జన్మహక్కు వచ్చిందని ఓ మైనర్ బాలుడు కోర్టును ఆశ్రయించాడు. తల్లి ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేయించి ఆస్తిలో సగం వాటా కోరాడు. అయితే, ఆ బాలుడు పుట్టకముందే తాత మరణించారని, వారసత్వ ప్రక్రియ ప్రారంభమైందని సుప్రీంకోర్టు గుర్తుచేసింది. తాత ఆస్తిపై 1993లోనే విభజన ప్రక్రియ ప్రారంభమైంది. 1994 జనవరి 6న బాలుడు జన్మించగా, అదే ఏడాది ఫిబ్రవరి 3న ఆస్తి విషయంలో ఒప్పందం కుదిరింది. హిందూ వారసత్వ చట్టం-1956 ప్రకారం తాత ఆస్తి ఆయన క్లాస్-1 వారసులకు సంక్రమించిందని ధర్మాసనం పేర్కొంది. ఆస్తి విభజన తర్వాత ఒక్కొక్కరికి వచ్చిన వాటాలు వారి ప్రత్యేక ఆస్తులుగా మారాయని వివరించింది. ఈ క్రమంలో బాలుడి తండ్రికి వచ్చిన వాటా కూడా ఆయన వ్యక్తిగత ఆస్తిగా మారిందని తెలిపింది. తండ్రి తన వాటాను విక్రయించినప్పటికీ ఆ అమ్మకపు పత్రాలను ఎవరూ సవాలు చేయలేదని కోర్టు గుర్తించింది. పంపకాల్లో తండ్రికి వచ్చిన ఆస్తిపై కుమారుడికి జన్మహక్కు ఉండదని, ఆ ఆస్తిలో అతడు ఉమ్మడి హక్కుదారుడిగా (కోపార్సెనర్) హక్కు పొందలేదని స్పష్టం చేసింది. దీంతో కింది కోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొంటూ అప్పీల్‌ను కొట్టివేసింది.

పాఠశాలల నిర్మాణ నాణ్యతలో రాజీపడొద్దు

హైదరాబాద్: వచ్చే విద్యా సంవత్సరం(2027-28) నుంచి రాష్ట్రంలో 12వ తరగతి విద్యా విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతి తర్వాత డ్రాపౌట్లు తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నామని.. దేశంలో 18 రాష్ట్రాల్లో 12వ తరగతి విద్యావిధానమే అమల్లో ఉందన్నారు. విద్యాశాఖపై హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం సమీక్ష నిర్వహించారు. పాఠశాల విద్యలో ఇంటర్‌బోర్డు విలీనంపై ఇప్పటివరకు ఉన్న ప్రగతిని అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ "విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా విద్యారంగంలో సంస్కరణలు చేపడుతున్నాం. అందులో భాగంగా నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5-8 తరగతుల వరకు సెకండరీ, 9వ తరగతి నుంచి ఇంటర్‌మీడియట్ వరకు సీనియర్ సెకండరీ విద్యా విధానాన్ని అమలు చేయాలి. పదో తరగతి తర్వాత ఎక్కువ మంది విద్యార్థులు చదువు మానేస్తున్నారు. అందులో అత్యధికులు బాలికలు, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలే ఉంటున్నారు. 12వ తరగతి వరకు విద్య అందుతున్న కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో డ్రాపౌట్ల సంఖ్య చాలా స్వల్పంగా ఉంటోంది. అందుకే పాఠశాల, ఇంటర్ విద్యను విలీనం చేయాలని నిర్ణయించాం. దానివల్ల జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ప్రయోజనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. 12వ తరగతి వరకు విద్యార్థులను భాషా, సమాచార నైపుణ్యాలపై పూర్తి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలి. ఆ తర్వాత తమకు నచ్చిన సబ్జెక్టు ఎంచుకొని అందులో నిపుణులుగా మారేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలి.

పాఠశాలల నిర్మాణ నాణ్యతలో రాజీపడొద్దు

రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు ఎట్టిపరిస్థితుల్లోనూ అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదు. పూర్తి వసతులతో నిర్మించడానికి అవసరమైన కార్యాచరణ వెంటనే ప్రారంభించాలి. వాటికి అవసరమైన నిధులు విడుదల చేస్తాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి. వాటిలో ల్యాండ్ స్కేపింగ్ ఏర్పాటు, క్రీడా పరికరాలు, కిచెన్ సామగ్రి సేకరణకు అత్యుత్తమ సంస్థలను ఎంపిక చేయాలి. ఏ దశలోనూ నాణ్యతలో రాజీపడొద్దు. పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో మరుగుదొడ్లు నిర్మించాలి. వాటికి పూర్తిస్థాయిలో నీటి వసతి కల్పించాలి" అని సీఎం అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న పాఠశాలల నిర్మాణాల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఇంకా ఎక్కడైనా నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాలిటెక్నిక్‌ల ఉన్నతీకరణకు అవసరమైన నిధుల విడుదలను వేగవంతం చేయాలని ఆదేశించారు. విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆర్డినెన్స్ జారీ, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఆయన ఆమోదం తెలిపారు. అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టుల భర్తీ అంశం చర్చకు రాగా వీసీలు, అధికారులు అందరూ మాట్లాడుకొని ఏకాభిప్రాయంతో వాటి భర్తీ చేపట్టాలని సీఎం సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, సుదర్శన్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ సంజయ్‌జాజు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్‌బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్, విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, వైస్ ఛాన్సలర్లు ఎం.కుమార్, ఘంటా చక్రపాణి, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2047 వరకు వేచి చూడాల్సిన పనిలేదు.. అంతకంటే ముందే వికసిత భారత్: ప్రధాని మోదీ

ఢిల్లీ: 'వికసిత భారత్' లక్ష్యం మనకు పూర్తిగా అందుబాటులోనే ఉందని, ఇటీవలి సంవత్సరాలలో దేశం సాధించిన విజయాలే దీనికి నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. 2047వ సంవత్సరాన్ని మనం వేచి చూడాల్సిన డెడ్‌లైన్‌గా కాకుండా, ఆ లక్ష్యం దిశగా నిరంతరం పురోగతి సాధించాల్సిన మార్గంగా చూడాలని ఆయన స్పష్టం చేశారు. నేడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆధ్వర్యంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'దీపావళి మిలన్ సమారోహ్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ..

"భారత్ నేడు సాధిస్తున్న విజయాల దృష్ట్యా, వికసిత భారత్ లక్ష్యం మనకు అందనంత దూరంలో లేదు" అని అన్నారు. సాంకేతిక, మౌలిక సదుపాయాల రంగాల్లో దేశం సాధించిన ప్రగతిని ఆయన ఉదహరించారు. "ఒకప్పుడు ఊహించడానికే కష్టంగా ఉన్న మైలురాళ్లను భారత్ ఇప్పుడు అందుకుంటోంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను దింపి భారత్ చరిత్ర సృష్టిస్తుందని, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా ఎదుగుతుందని ఎవరైనా ఊహించారా? గత 12 ఏళ్లలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థను నిర్మించుకున్నాం. మన యూపీఐ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్‌గా నిలిచింది. ఇవన్నీ సాధించగలిగినప్పుడు, వికసిత భారత్ కలను కూడా మనం కచ్చితంగా సాకారం చేసుకోగలం. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి నిర్మిస్తారని ఎవరు భావించారు?" అని ప్రధాని పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వచ్చిన మార్పును ఆయన ఉదహరించారు. "మిత్రులారా.. 12 ఏళ్ల క్రితం నాలుగు లేన్ల రహదారి నిర్మాణం కూడా పెద్ద విజయంగా భావించేవారని గుర్తుంచుకోండి.

నేను ముఖ్యమంత్రిగా ఉన్న తొలి రోజుల్లో గ్రామాలకు వెళితే, కరవు పనుల్లో భాగంగా మా ఊరికి కనీసం ఒక రోడ్డు వేయించండి సారూ అని వినతిపత్రాలు ఇచ్చేవారు" అని ఆయన గుర్తుచేసుకున్నారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రభుత్వాల వైఖరిలో వచ్చిన మార్పును కూడా మోదీ వివరించారు. "ఒకప్పుడు ప్రతి నాయకుడు ఎర్రకోట నుంచి పేదరికాన్ని నిర్మూలిస్తామని నినదించేవారు. అది ఒక మంత్రంలా ఉండేది. ప్రతి ఎన్నికలోనూ పేదరికాన్ని పోగొడతామని హామీలు ఇచ్చేవారు. కానీ నేడు, పేదలు స్వయంగా పేదరికం నుంచి బయటపడుతున్నారు. పేదరికం తగ్గుముఖం పట్టడం మనం చూస్తున్నాం" అని తెలిపారు. వికసిత భారత్ లక్ష్యంపై మాట్లాడుతూ, ప్రధాని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉదాహరణగా చూపారు. "సంపూర్ణ స్వాతంత్ర్యం అనేది ఒకటి రెండు రోజుల్లో సాధ్యపడలేదు.

క్రమంగా చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరిగింది. అదే విశ్వాసం ఇప్పుడు దేశ ప్రజల్లో కనిపిస్తోందని, అదే మనల్ని వికసిత భారత్ లక్ష్యం వైపు నడిపిస్తుంది" అని పేర్కొన్నారు. భారతదేశ విజయగాథలను ప్రపంచానికి తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. "21వ శతాబ్దంలో కమ్యూనికేషన్ అనేది అతిపెద్ద బలం. మనకు యువ జనాభా, ప్రతిభ, టెక్నాలజీ, చౌకైన డేటా ఉన్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ప్రపంచానికి చెప్పడానికి మన దగ్గర ఒక అద్భుతమైన కథ 'ఇండియా స్టోరీ' ఉంది. నా 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా దేశ ప్రజల విజయాలకు నేను నిరంతరం ఒక వేదిక కల్పిస్తున్నాను. భారత మీడియా కూడా దేశ విజయాలను చాటిచెప్పే కథనాలపై పనిచేసి, వాటిని ముందుకు తీసుకెళ్లాలి. ఇది దేశానికి చేసే గొప్ప సేవ అవుతుంది" అని ప్రధాని కోరారు. అనంతరం దీపావళి, నవరాత్రి, ఛఠ్ పూజ పండుగల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

హైడ్రా చర్యలు కొందరికి కష్టమైనా.. నగరానికి ప్రయోజనం

హైదరాబాద్ నగరంలోని అత్యంత కీలకమైన హైటెక్ సిటీ ప్రాంతంలో అత్యంత అద్భుతంగా పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువును ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, నగరంలో చెరువులను చెరబట్టిన వారి నుంచి విముక్తి కల్పించడంలో ఎలాంటి సమస్యలొచ్చినా ఎదుర్కొని నిలబడి పరిష్కరించి నగరాన్ని అభివృద్ధి వైపు నడిపించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్పష్టం చేశారు. "మూసీ నదిని ప్రక్షాళన చేయాలని నిర్ణయం తీసుకున్నా. నా సంకల్పం మంచిదైనప్పుడు, భవిష్యత్తు తరాలకు ప్రయోజకరంగా ఉన్నప్పుడు ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. కొందరికి బాధ కలిగించవచ్చు. కానీ నాకంటూ స్వార్థం లేదు. ఎవరిపైనా కోపం లేదు. ఈ ప్రకృతిని కాపాడాలన్నదే నా ఆకాంక్ష" అని పేర్కొన్నారు. తమ్మిడికుంట చెరువును పునరుద్ధరించాలన్న నిర్ణయం తీసుకున్నప్పుడు కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైంది. ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయం వల్ల కొందరి మనసును నొప్పించి ఉండొచ్చు. కానీ రాబోయే కొన్ని తరాలకు ఉపయోగపడుతుంది. 14 ఎకరాల స్థలాన్ని 30 ఎకరాలకు విస్తరించి అద్భుతమైన చెరువుగా తీర్చిదిద్దడంలో సినీనటుడు అక్కినేని నాగార్జున గారు పెద్దమనసు చేసుకుని ఈ సమాజానికి తనవంతుగా ముందుకొచ్చి 2 ఎకరాల స్థలాన్ని అందించారు. ఉదాత్తమైన నిర్ణయంతో నాగార్జున గారు సినిమాల్లోనే కాదు నిజజీవితంలోనూ హీరోలా నిలబడ్డారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి తక్కువ సమయం ఉన్నప్పటికీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జున గారికి అభినందనలు. ఇలాంటి కార్యక్రమాల్లో పెద్దమనసుతో ముందుకొచ్చి అభివృద్ధిలో భాగస్వాములైన వారిని సత్కరిస్తామని శాసనసభ వేదికగా ప్రకటించాం. ఈ కార్యక్రమానికి వచ్చీరాగానే ముందుగా నాగార్జున గారికి శాలువా కప్పి సత్కరించాం. హైదరాబాద్ నగరమంటేనే లేక్స్ అండ్ రాక్స్. గొలుసుకట్టు చెరువులతో అత్యంత సుందరమైన రాక్ ఫార్మేషన్‌తో ఉంటుంది. శిల్పులు చెక్కని శిల్పాలుగా ఎంతో సౌందర్యవంతంగా ఈ రాక్ ఫార్మేషన్ ఉంటుంది. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు 1372 చెరువులు ఉండేవి. వివిధ కారణాలతో 50 శాతం చెరువులు కనుమరుగయ్యాయి. పట్టణాలకు వలసొచ్చి జీవనాధారం లేక మూసీ పక్కనే నివాసం ఏర్పాటు చేసుకోవడం, కొందరు కబ్జాలకు పాల్పడటం, ప్రభుత్వాల నిర్లక్ష్యం.. కారణాలు ఏవైనా చెరువులు కనుమరుగయ్యాయి. నగరంలో తమ్మిడికుంటతో పాటు బతుకమ్మకుంట, బుమ్-రుక్నుద్దౌలా, సున్నం చెరువు,నల్లచెరువు, ఫాక్స్ సాగర్, మియాపూర్ చెరువు.. దాదాపు 20 చెరువులను పునరుద్ధరించి అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నాం. కొన్నిచోట్ల 10 ఎకరాల నుంచి 500 ఎకరాల మేరకు విస్తరించి ఉండాల్సిన చెరువులు కబ్జా కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. వర్షాలొచ్చినప్పుడు రోడ్లన్నీ జలమయమై, గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్స్ ఎందుకు అవుతున్నాయో ఒకసారి ఆలోచన చేయాలి. నీళ్లు ఉండాల్సిన ప్రాంతాలను మనం ఆక్రమించుకుంటే, మనం ఉండాల్సిన చోటకి నీళ్లొస్తున్నాయి.

పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తుంది

అమరావతి: పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తున్న తీరుపై పారిశ్రామిక దిగ్గజాలు ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, ప్రభుత్వ విధానాలు రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాయని కొనియాడారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో తమ భవిష్యత్ ప్రణాళికలను, భారీ పెట్టుబడుల వివరాలను ప్రకటించారు. కియా, జీఎంఆర్, సాగర్ డిఫెన్స్ వంటి సంస్థల అధినేతలు ఏపీ ప్రభుత్వ పనితీరును ప్రత్యేకంగా అభినందించారు.

రూ. 18 వేల కోట్లతో విస్తరణ: కియా ఇండియా

కియా ఇండియా సీఈఓ, ఎండీ గ్వాంగ్ లీ మాట్లాడుతూ, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య విజయానికి ఏపీలోని కియా పరిశ్రమే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. "ముఖ్యమంత్రి చంద్రబాబుపై, ఏపీ ప్రభుత్వంపై ఉన్న పూర్తి భరోసాతోనే మేం భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాం. ప్రస్తుతం ఉన్న ప్లాంట్‌ను విస్తరించి, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలని నిర్ణయించాం. ఇందుకోసం రూ. 18 వేల కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నాం. ఈ విస్తరణ ద్వారా ప్రత్యక్షంగా 12 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి" అని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఏటా 4 లక్షల వాహనాలను ఉత్పత్తి చేస్తూ, ఏపీ ఆటోమొబైల్ ఎకో సిస్టమ్‌కు కియా అండగా నిలుస్తోందని తెలిపారు. ఇక్కడ తయారైన కార్లను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తూ, 'మేక్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నామని గర్వంగా చెప్పారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సుస్థిర ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలోనూ భాగస్వాములమవుతామని ఆయన స్పష్టం చేశారు.

ఇది 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్': జీఎంఆర్ గ్రూప్

జీఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ గ్రంథి మల్లికార్జునరావు మాట్లాడుతూ.. ఏపీలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మాత్రమే కాదని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నడుస్తోందని ప్రశంసించారు. "ఒక పెట్టుబడిదారుడిగా చెబుతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. భోగాపురం విమానాశ్రయం భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రధాన ఆర్థిక చోదక శక్తిగా (ఎకనామిక్ ఇంజన్) మారుతుంది. గతంలో మేం శంషాబాద్ విమానాశ్రయం గురించి ఆలోచించి నిర్మించడం వల్లే, ఇప్పుడు అది తెలంగాణకు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. అదే తరహాలో భోగాపురం ఏపీకి కీలకం కానుంది" అని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు జీఎంఆర్ గ్రూప్ ఒక ఏరోసిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

ఏపీ నా భాగ్య భూమి: సాగర్ డిఫెన్స్

సాగర్ డిఫెన్స్ సీఈఓ నికుంజ్ పరాశర్ మాట్లాడుతూ.. "మహారాష్ట్ర నా జన్మభూమి అయితే, ఆంధ్రప్రదేశ్ నా భాగ్య భూమి" అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. మారిటైమ్ టెక్నాలజీ రంగంలో ఐదో పారిశ్రామిక విప్లవం రాబోతోందని సీఎం చంద్రబాబు తరచూ చెబుతుంటారని, ఆ సమయం ఇప్పుడు ఆసన్నమైందని అన్నారు. అందుకే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చామని తెలిపారు. రక్షణ రంగంలో స్థానిక యువతను భాగస్వాములను చేస్తూ 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యం దిశగా తమ సంస్థ ముందుకు వెళుతోందన్నారు. తీరప్రాంత రక్షకులైన మత్స్యకారుల కోసం ఆధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడం ద్వారా సంపద సృష్టించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు.

ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేస్తే సహించేది లేదు..
మంత్రి పొన్నం హెచ్చరిక

హైదరాబాద్: ఆర్టీసీ ఉద్యోగులపై భౌతిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉద్యోగులు ఎక్కడైనా తప్పుగా ప్రవర్తిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప దాడులకు దిగవద్దని ప్రజలకు సూచించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ఆర్టీసీ బాధ్యత అయితే, ఉద్యోగులను కాపాడుకోవడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, కొత్త బస్సుల కొనుగోలు, బస్టాండ్ల ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేసి ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. ఆయన కుమారుడు హేమంత్ గౌడ్‌కు ఆర్టీసీలో ఉద్యోగ నియామక పత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం, ఆర్టీసీ ఇప్పటికే పరిహారం అందించాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు తమ ఒక రోజు వేతనం ద్వారా సుమారు రూ.కోటి సాయం చేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ఆయన కుమారుడికి ఉద్యోగం కల్పించామని చెప్పారు.

ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అందుకోవడమే లక్ష్యం

కాజీపేట టౌన్: ప్రపంచంతో తెలంగాణ రాష్ట్రం పోటీపడేలా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యావ్యవస్థను పటిష్ఠం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి పేద విద్యార్థి ఉన్నతవిద్యను అందుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. హనుమకొండ జిల్లా కాజీపేట విద్యానగర్‌లో రూ.10 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్(టీపీఎస్) భవన నిర్మాణానికి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా సెమీ రెసిడెన్షియల్ విధానంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అధునాతన బోధన పద్ధతులు, డిజిటల్ తరగతుల నిర్వహణ, పాఠశాలలోనే అల్పాహారం, మధ్యాహ్న భోజనం, విద్యార్థులను ఇళ్ల నుంచి తీసుకొచ్చి తిరిగి ఇళ్ల వద్దకు చేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. బోధన, బోధనేతర సిబ్బందికి వసతి కల్పనతోపాటు ప్రీప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యనభ్యసించేలా పబ్లిక్ పాఠశాలలు రూపొందుతున్నాయన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా ఛైర్మన్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో 23 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికలకు నోటిఫికేషన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో పెండింగ్‌లో ఉన్న కొన్ని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నగారా మోగించింది. రాష్ట్రంలోని 4 నగరపాలక సంస్థలు, 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు సంబంధించి ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఈరోజు షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ వెలువడటంతో సంబంధిత పురపాలక ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం... నవంబర్ 14 నుంచి 16 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నవంబర్ 17న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థుల ఉపసంహరణకు నవంబర్ 19 వరకు గడువు ఇచ్చారు. అనంతరం నవంబర్ 26న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. గతంలో న్యాయపరమైన వివాదాలు, వార్డుల పునర్విభజన కారణాలతో ఈ 23 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిలిచిపోయాయి. ఇటీవల హైకోర్టులో న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోవడం, రిజర్వేషన్ల ప్రక్రియ కూడా కొలిక్కి రావడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఈ ఎన్నికల ద్వారా శ్రీకాకుళం, కాకినాడ, రాజమండ్రి, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్లలోని 260 డివిజన్లతో పాటు, 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలోని 749 వార్డులకు ప్రజాప్రతినిధులను ఎన్నుకోనున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

భూభారతి, భూ రీ సర్వే అవగాహన సదస్సు



కామారెడ్డి జిల్లా (లోకల్ గైడ్) : కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రధాయిపల్లి, రంగంపేట గ్రామాలలో భూభారతి భూ సర్వే అవగాహన సదస్సును మండల తాసిల్దార్ ఉమలత ఆధ్వర్యంలో నిర్వహించారు, వారు మాట్లాడుతూ భూభారతి భూ సర్వేలో రైతులకు భూముల సమస్యలు తీర్చడానికి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు, రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు, భూభారతిలో ఎలాంటి సమస్యలు ఉంటాయో రైతులకు వివరించి చెప్పారు, రైతు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు, ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్స్పెక్టర్ రాజేశం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేష్, డిప్యూటీ సర్వేయర్ మౌనిక, రాధాయిపల్లి, గిద్ద సర్పంచ్ సరిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజు, రంగంపేట సర్పంచ్ షేక్ సలేహా సుల్తాన్ పయోజుద్దీన్, ఉప సర్పంచ్ శ్రావణ్ గౌడ్, రాధాయిపల్లి గిద్ద జిపిఓ అనిల్, రంగంపేట జిపిఓ కిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దు

ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



కామారెడ్డి జిల్లా (లోకల్ గైడ్) : కామారెడ్డి జిల్లా,రామారెడ్డి మండలం మోసన్ పూర్ గ్రామంలో రైతు వడ్ల కల్లాల దగ్గర స్థానిక నాయకులతో కలిసి వర్యటించినఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని. వరి ధాన్యం కొనుగోళ్లు జరపాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దు, ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతాంగానికి ఆదుకోవాలి.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. లేని పక్షంలో రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయంముట్టడిస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే వెంట కపిల్ రెడ్డి, మర్కంటి బుచ్చన్న, మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, మాజీ రైతు బంధు మండలాధ్యక్షుడు గురుజాల నారాయణరెడ్డి, పోసానిపేట్ సర్పంచ్ సుద్దాల లింగం, మోషన్ పూర్ ఉపసర్పంచ్ వంగ సంతోష్ రెడ్డి, ఉప్పల్వాయి ఉపసర్పంచ్ పర్వారెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పల్వాయి మాజీ సర్పంచ్ కొత్తల్ల గంగారం,నవీన్ రెడ్డి, పడిగెల శ్రీనివాస్, లింబాద్రి నాయక్, తిరుపతి, రాజేందర్, రెడ్డి మల్లేష్, జంగం లింగం, గౌస్ బాన్, శివరాజు,సత్య రాజు, పొన్నాల రాజేశ్వర్, మహేష్, సురేష్, గంగరాజు, కుబేర్ వారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

36వ వార్డులో అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ!



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 12 : మహబూబాబాద్ పట్టణంలోని 36వ వార్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పనుల పురోగతిపై సమీక్షిస్తూ, అభివృద్ధి పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా ప్రజలకు ఎలాంటి హాని కలుగకుండా, ఇబ్బంది కలగకుండా పలు జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా పైప్‌లైన్ పనుల కారణంగా పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత... ప్రతి వార్డు అభివృద్ధే లక్ష్యం... ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జ్యోతి రమేష్ నాయక్. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ముత్యం వెంకన్న, డీఈ ఉపేందర్, ఏఈ కుమార్, అదేవిధంగా సంబంధిత మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి శ్రీతేజను ఆశీర్వదించిన చైర్ పర్సన్



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 12 : మహబూబాబాద్ పట్టణంలోని 6వ వార్డు బేతోల్‌లో శేషం కిరణ్ కుమార్తె చిన్నారి శ్రీతేజ నూతన వస్త్రాలంకరణ (వడినింపు) వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ హాజరై చిన్నారి శ్రీతేజను ఆప్యాయంగా ఆశీర్వదించారు.చిన్నారి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసం తోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు ఇంచార్జ్ కాజాపాషా, పాషా, వార్డు నాయకులు మహేష్, వార్డు ముఖ్య నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ హెచ్-143 రికార్డు

నారాయణపేట జిల్లాలో 165 సభ్యత్వాల నమోదు



నాయకులసంబరాలు

నారాయణపేట నవంబర్ 12 : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమం నారాయణపేట జిల్లాలో విజయవంతంగా ముగిసిం ది. జిల్లా అధ్యక్షుడు కలాల్ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ని పార్కు సమీపంలో నిర్వ హించిన సభ్యత్వ నమోదు కార్య క్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లావ్యాప్తంగా భారీ సంఖ్యలో జర్నలిస్టు లు ముందుకు వచ్చి సభ్య త్వాలు నమోదు చేసుకు న్నారు. ఈ సందర్భంగా మొత్తం 165 సభ్యత్వాలు నమోదు చేసి జిల్లా స్థాయి లో యూనియన్ రికార్డు సృష్టించింది. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి అనూ హ్య స్పందన రావడంతో యూనియన్ నాయకులు, సభ్యుల్లో నూతనోత్సాహం నెలకొంది. జర్నలిస్టుల ఐక్యత, సంఘటిత శక్తికి ఈ సభ్యత్వ నమోదు నిదర్శ నమని నాయకులు పేర్కొ న్నారు. జర్నలిస్టుల హక్కు ల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం యూని యన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. 165 సభ్యత్వాల నమోదు ద్వారా జిల్లా స్థాయిలో రికార్డు సాధించడంతో యూనియన్ నాయకులు, సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్కు సమీపంలో బాణాసంచా కాల్చి, ఒకరి కొకరు మిఠాయిలు పంచు కుంటూ ఘనంగా సంబరా లు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్య డు వారధి నవీన్ కుమార్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల యూనియన్ (టీఈఎం జేయూ) జిల్లా అ ధ్యక్షుడు అవుటి రాజశేఖర్, నాయ కులు రమేష్ నారాయణ, రఫీ, శ్రీధర్, మోహన్ రాజ్, సంతోష్, మధు తదిత రులు పాల్గొన్నారు.

12 రోజుల్లో జాతర... అయినా అసంపూర్తిగానే కందికొండ రోడ్లు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై సత్యవతి రాథోడ్ ఫైర్



లోకల్ గైడ్, కురవి, నవంబర్ 12 : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ లక్ష్మీనరసింహ స్వామి జాతరకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేని కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ విమర్శించారు. కందికొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీగా నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేటీఆర్ కందికొండ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మొక్కుకున్న విషయాన్ని స్వయంగా తనకు చెప్పారని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో సుమారు రూ.9.40 కోట్లతో కందికొండ గుట్టకు అనుసంధానంగా వివిధ గ్రామాల నుంచి వచ్చే రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ద్వారా మరో రూ.3.5 కోట్లతో బీటీ రోడ్డు పనులకు అనుమతులు వచ్చాయని తెలిపారు. 2023లో ఈ పనులకు శంకుస్థాపనలు కూడా చేశామని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత పనులు నిలిచిపోయాయని, ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు. గత జాతర సమయంలో భక్తులు చెప్పులు లేకుండా గుట్టకు వస్తూ కంకర రోడ్లపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తన కాళ్లకు సైతం గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కందికొండను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తామని, రోప్‌వే ఏర్పాటు చేస్తామని, రోడ్ల మరమ్మతులకు రూ.5 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా ఆ హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరో 12 రోజుల్లో జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, ఎంపీ బలరాం నాయక్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ముఖ్యమంత్రి స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరారు. గతంలో ప్రారంభించిన పనులను రద్దు చేయడం, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రివైజ్డ్ ఎస్టిమేట్లు రూపొందించి, అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను పూర్తి చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డోర్నకల్ నియోజకవర్గంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో సుమారు రూ.250 నుంచి రూ.300 కోట్ల వరకు రోడ్ల అభివృద్ధికి నిధులు తీసుకొచ్చామని, ప్రస్తుత ప్రభుత్వం కనీసం ఆ పనులనైనా పూర్తి చేయాలని అన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు, బ్రిడ్జిలు, రోడ్లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయిన తర్వాత కందికొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, అవసరమైతే అదనంగా మరో రూ.10 కోట్లు కేటాయించి రోడ్ల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు, లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. లక్ష్మీనరసింహ స్వామి, వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవార్ల ఆశీస్సులతో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. కార్యక్రమంలో కురవి మండల బీఆర్ఎస్ నాయకులు ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను నాయక్, బాదే నాగయ్య, సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాలోతు ధన్సింగ్, కందికొండ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్, బండి మాధవయ్య, మెట్టు ఉప్పలయ్య, బయ్య శ్రీను, బొడ్డు రమేష్, మైసూర్ జాటోత్, గుగులోతు ఉపేందర్, ధరావత్ నరసింహ, బోడ వీరన్న, ధరావత్ వెంకన్న, చలమల వెంకన్న, బోడ శ్రీను, జటంగి సుధాకర్, బోడా బిక్షం తదితరులు పాల్గొన్నారు..



134 వ రోజు లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట నవంబర్ 12 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగాగురువారం నాటికి 134వరోజులకు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ స్పాన్సర్ చేశారు. అన్నదాన కార్యక్రమం సత్యనారాయణస్వామి చౌరస్తా,అశోక్ నగర్ లైన్స్ క్లబ్ ఆవరణ రెండు చోట్ల నిర్వహించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టాడ , శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కరువు ప్రకటనతో సరిపెట్టోద్దు... వెంటనే పరిహారం ఇవ్వాలి

బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు న్నామా జీ



నారాయణపేట నవంబర్ 12 : ఎలినీనో ప్రభావం వల్ల జిల్లాలో 11 శాతం లోటు వర్షపాతం నమోదైందని, దీనివల్ల రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోయి పెట్టుబడులు కోల్పోయి తీవ్ర ఆందోళ నలో ఉన్నారని ప్రభుత్వం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించడం సంతోషమే అయిన ఇంతవరకు రైతు లకు పరిహారం అందించ లేదని బిజెపి నారాయణ పేట జిల్లా లీగల్ సెల్ కన్వీ నర్ నందు నామా జీ ఒక ప్రకటనలోపేర్కొన్నారు.సాగు నీరు లేక పంటలు ఎండి పోయి తీవ్రంగా నష్టపోయా రని ఆవేదన వ్యక్తం చేశారు. నారా యణపేట జిల్లాలో గ్రామ గ్రామాన అన్ని పంట లు ఎండి పోయాయని అన్నారు.ఎకరాకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపో యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎండిపోయిన ఆహార ధాన్యాల పంటలకు ఎకరాకు రూ.30వెలు చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలనన్నారు. తీవ్రంగా నష్టపోయిన వాణిజ్య,కూరగా యల పంటలకు ఎకరాకు రూ. 50వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసా రు .ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రకటించి చేతులు దులుపుకోవడం సరికాదని వెంటనే పరిహా రం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమితులైన దుర్గం శేఖర్ గారికి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎస్సీ, ఎస్టీ యూనియన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 12 : ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జిగా నియమితులైన దుర్గం శేఖర్‌ను మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. ఆదిలా బాద్‌లోని కైలాసనగర్‌లో ఉన్న దుర్గం శేఖర్ నివాసంలో గురువారం యూనియన్ అధ్యక్షులు ఆడే సురేష్ ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఆడే సురేష్, ఉపాధ్యక్షులు ఆడే దేనిష్, కార్యదర్శి ఆడే కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ జాదవ్ కలిసి దుర్గం శేఖర్‌కు పూల బొకే అందించి, స్వీట్లు తినిపించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ బాల్యమిత్రుడైన దుర్గం శేఖర్ కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయి నాయకుడిగా గుర్తింపు పొందడం, ప్రస్తుతం ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమితులు కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు, పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కొలిపుర కాలనీలో చెరువు సుందరీకరణ నేపథ్యంలో ఇళ్ల తొలగింపు నోటీసులు -- బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 12 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ (కొలిపుర) కాలనీలో చెరువు సుందరీకరణ పనుల నేపథ్యంలో చెరువు పక్కన నివాసం ఉంటున్న 122 ఇళ్ల యజమానులకు ఇళ్లను ఖాళీ చేసి తొలగించాలంటూ సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డా.నరేష్ జాదవ్ లి,మాజీ డీసీసీ అధ్యక్షులు లిసాజీద్ ఖాన్ లి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిఅల్లూరి సంజీవ రెడ్డి లి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీమతి లిగంద్రత్ సుజాత,కొలిపుర కాలనీని సందర్శించి, కాలనీలో పర్యటిస్తూ నోటీసులు అందుకున్న బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న తమకు ఇళ్ల తొలగింపు నోటీసులు రావడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని స్థానికులు తమ ఆవేదనను డా. నరేష్ జాదవ్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ బాధితుల సమస్యలను, వారి ఇబ్బందులను సావధానంగా విన్నారు. ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా, ఇబ్బందులు కలగకుండా సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, బాధితులకు అండగా నిలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కిజార్ పాషా ,టౌన్ జనరల్ సెక్రటరీ మహేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీరు లేదు... వరి వద్దు! మొక్కజొన్న, పప్పు ధాన్యాలే సాగు చేయండి

- రైతులకు అధికారుల పిలుపు



లోకల్ గైడ్, సిరోలు మండలం నవంబర్ 12 : ఎల్ నినో ప్రభావం వలన తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున యాసంగిలో రైతులు ప్రత్యామ్నాయ పంటలే సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, ఆత్మ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి కోరారు. సిరోలు మండలం చింతపల్లి గ్రామంలో జరిగిన ఖేత్ బచావో అభియాన్ మరియు సూపర్ ఎల్ నినో ప్రభావంపై రైతుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న విజయ్ చంద్ర, సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా జలాశయాల్లో నీరు రాక, బోర్లు బావులు ఎండి, భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లో యాసంగిలో వరి సాగు చేయకూడదని తెలిపారు. ఒక ఎకరా వరి పంటకు సరిపోయే నీటితో రెండు నుండి మూడు ఎకరాల ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని, మొక్కజొన్న, నూనె గింజలు, పప్పు ధాన్యాలు, కూరగాయల సాగుకు రైతులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అధిక మోతాదులో పురుగుమందులు, ఎరువుల వాడకం మరియు పంట వ్యర్థాలను కాల్చివేయడంతో నేల ఆరోగ్యం దెబ్బతిని పంటలు పండే అవకాశం ఉండదని, కాబట్టి రైతులు రసాయనాల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు ఆలోచన చేయాలని కోరారు. అనంతరం రైతులకు పప్పు ధాన్య విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఛాయారాజ్, సర్పంచ్ వీరన్న, ఇరిగేషన్ ఏఈ నిఖిలేందర్, ఏఈఓలు వీరన్న, భరత్, రమేష్, సురేష్, రైతులు పాల్గొన్నారు.

బిర్సా ముండా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.

గూగులోతు సురేష్ నాయక్



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 12 : మహబూబాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బీజేపీ ఎస్టీ మోర్చా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గూగులోతు సురేష్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గిరిజనుల హక్కుల కోసం, ఆదివాసీల ఆత్మగౌరవం కోసం తన జీవితాన్నే అంకితం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన వీరుడు భగవాన్ బిర్సా ముండా అని కొనియాడారు. బిర్సా ముండా ఆదివాసీల భూమి, అడవి, నీరు మరియు వారి హక్కుల పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేశారని తెలిపారు. ముఖ్యంగా ఆయన నాయకత్వంలో జరిగిన ఉల్గులాన్ (మహా తిరుగుబాటు) ఉద్యమం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. ఆదివాసీల భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించిన బ్రిటిష్ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన బిర్సా ముండాను ప్రజలు ప్రేమతో భూమిపుత్రుడు, ధర్తీ ఆబా అని పిలుచుకునేవారని తెలిపారు. ఆయన పోరాట స్ఫూర్తి, ధైర్యం, త్యాగం నేటి యువతకు, ముఖ్యంగా గిరిజన యువతకు ఆదర్శమని అన్నారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను దేశవ్యాప్తంగా గుర్తించి, భగవాన్ బిర్సా ముండా జయంతి అయిన నవంబర్ 15వ తేదీని భారత ప్రభుత్వం జన్‌జాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించడం గిరిజన సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గిరిజన వీరుల చరిత్రకు, వారి త్యాగాలకు తగిన గుర్తింపు కల్పిస్తూ గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం మరియు ఆత్మగౌరవానికి విశేష ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ భగవాన్ బిర్సా ముండా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆదివాసీల హక్కుల పరిరక్షణకు, గిరిజన సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

నేపాల్ టిబెట్ స్వెటర్ విక్రయ కేంద్రాం ఘనంగా ప్రారంభం

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్12(లోకల్ గైడ్ న్యూస్) :హనుమకొండ అశోక జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నేపాల్, టిబెట్‌కు చెందిన స్వెటర్ విక్రయ కేంద్రాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. జీవనోపాధి కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్న నేపాల్, టిబెట్ ప్రాంతాల వారికి మనమంతా అండగా నిలవాలని అన్నారు. ప్రతి సంవత్సరం వారు ఇక్కడికి వచ్చి స్వెటర్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు.వారు మన సమాజంలో భాగమై, మనతో కలిసిమెలిసి జీవిస్తున్నారని, వారి జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. స్థానికులుగా వారికి ప్రోత్సాహం అందించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక డివిజన్ అధ్యక్షులు శ్యామ్ నాయకులు తాడిచెట్టి విద్యాసాగర్ నలుబోల సతీష్, కట్ల శ్రీను, తోట రాజకుమార్, బియబాని,కల్లూరి పవన్ తదితరులు ఉన్నారు.

సుల్తానాబాద్ బీసీ గురుకులంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు



పెద్దపల్లి జిల్లా నవంబర్ 12 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ బీసి బాలుర గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. అండర్ 17 విభాగంలో జరిగే ఈ క్రీడా పోటీలకి జిల్లాలోని వివిధ జ్యోతిబాపూలే పాఠశాలల నుండి విద్యార్థులు వచ్చి వివిధ క్రీడాంశాలలో పాల్గొననున్నారు. ఈ క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమం నిన్న ఘనంగా జరిగింది. క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రకుమార్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో చంద్రకుమార్ మాట్లాడుతూ క్రీడలు రాష్ట్ర దేశ సమగ్రతకు మరియు అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి వరకు క్రీడాంశాల్లో రాణించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రీడాంశాల్లో ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల్లో కూడా ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన భూపతిపూర్ సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఓటమిని గెలుపును సమానంగా భావించాలని గెలుపు కోసం నిరంతరం శ్రమించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హెన్రీ, వైస్ ప్రిన్సిపల్ సంతోష్ కుమార్, డిప్యూటీ వార్డెన్ ప్రమోద్ కుమార్ , ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల క్రీడ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

దాద్‌పల్లి కార్యకర్తల సమావేశంలో మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డిలి

గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, మంచాల నవంబర్ 12 (లోకల్ గైడ్) : పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విప్లవాత్మక పథకాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలను అర్హులైన పేదల దరికి చేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి పనిచేయాలని పార్టీ రాష్ట్ర యువ నాయకుడులి మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి లిసూచించారు. మంగళవారం మంచాల మండలం దాద్‌పల్లి గ్రామంలో పర్యటించిన ఆయన, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడి ఎన్నికపై చర్చించి, వీలైనంత త్వరగా కమిటీ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ.. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డితో పాటు, కాంగ్రెస్ నాయకులు పాలకూర్ల శేఖర్ గౌడ్ ,పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజా పంపిణీ వ్యవస్థ సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను దాద్‌పల్లి గ్రామంలో అభిషేక్‌రెడ్డి పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ శాంతీరాజు, వార్డు సభ్యులు, రెవెన్యూ అధికారులతో కలిసి లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పౌరసరఫరాల శాఖలో మరింత పారదర్శకతను పెంచేందుకు ఈ స్మార్ట్ కార్డులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలుడి మృతి

కృష్ణ నవంబర్ 12:కృష్ణ మండలం అలంపల్లిలో గంగి గంగప్ప(13) అనే బాలుడు చెట్టుకి వెలాడుతు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు.గంగప్ప ధన్వాడలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఏడవ తరగతి హాస్టల్లో ఉంటూ చదువుతున్నాడు. దీపా వళి సెలవులకి హాస్టల్ నుండి ఇంటికి వచ్చి దీపావళి అయిపోయాక 11న ఉదయం 11:30 కి అలంపల్లి గేట్ దగ్గర నుండి ధన్వాడ వెళ్లడానికి బయ లుదేరినాడు. సాయంత్రం స్కూల్ కి ఫోన్ చేసినప్పు డు గంగప్ప ఇంకా స్కూల్ కి రాలేదని తెలిపారు. గురువారం ఉదయం అందాజ 11 గంటలకి ఆలంపల్లి గ్రామ శివారులో గంగప్ప మృతదేహం చెట్టు కు వేలాడుతూ కనిపించింది. అనుమానా స్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ ఐ తెలిపారు.

గ్రంథాలయ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలి

కలెక్టర్ ప్రియాంక అన్ని సౌకర్యాలు

కల్పించాలి చైర్మన్ వార్ల విజయ్ కుమార్



నారాయణపేట నవంబర్ 12 : నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక సంబం ధిత అధికారులను ఆదేశిం చారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఎర్ర గుట్ట వద్ద నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికా రులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థా యిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భవనంలోని వివిధ గదులు, రీడింగ్ రూమ్, స్టోర్ రూమ్, ఇతర మౌలిక సదుపాయాల పను ల పురోగతిని అధికారుల ను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారు లు మాట్లాడుతూ తెలంగా ణ ప్రభుత్వం పాఠకులకు, విద్యార్థులకు, యువతీ యువకులకు మెరుగైన గ్రంథాలయ సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో నారాయణపేట జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణా నికి రూ.1.53 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటివరకు సుమారు రూ.90 లక్షల విలువైన పనులు పూర్త య్యాయని, మిగిలిన పనులుకొనసాగుతున్నాయని వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ గ్రంథాలయ భవనం నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంజనీ రింగ్ అధికారులు రూపొం దించిన ప్రణాళిక ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులన్నీ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భవన నిర్మా ణంలో వాస్తు, సౌకర్యవం తమైన నిర్మాణ విధానాల ను పరిగణనలోకి తీసుకోవ డంతో పాటు పాఠకులకు ఆహ్లాదకరమైన వాతావ రణం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా రీడింగ్ రూమ్ ను విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు, పాఠకులు సౌకర్యవంతంగా కూర్చొని చదువుకునే విధంగా ఆకర్షణీయమైన డిజైన్‌తో అభివృద్ధి చేయాలని ఆదే శించారు. స్టోర్ రూమ్‌తో పాటు గ్రంథాలయానికి సంబంధించిన మిగిలిన గదులు, అంతర్గత పను లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భవనానికి అవసరమైన గ్లాస్ ఫ్యాబ్రి కేషన్ పనులను ఇంజనీ రింగ్ ప్లాన్ ప్రకారం నాణ్య తతో చేపట్టాలని, భవనం పై అంతస్తు (మిద్దె)పై చేప ట్టాల్సిన పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రంథా లయానికి వచ్చే పాఠకులు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, గాలి, వెలు తురు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించా రు. నిర్మాణ పనుల పురోగ తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయా లని ఆదేశించారు. అదేవిధంగా గ్రంథాలయ భవనం పక్కనే నిర్మాణంలో ఉన్న నీటి ట్యాంకు పనులను కూడా పరిశీలించిన కలెక్టర్, వాటి ని డిసెంబర్ నెలలోగా పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావాలని సంబంధి త అధికారులను ఆదేశిం చారు. శిథిలావస్థలో ఉన్న పాత ఏరియా ఆసుపత్రి భవనం పరిశీలన అనంతరం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయానికి ఎదురుగా సివిల్ లైన్ ప్రాంతంలో ఉన్న పాత ఏరియా ఆసుపత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన భవనం పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, భవనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనం ప్రస్తుత స్థితి, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి అవసరమైన వివరాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, పబ్లిక్ హెల్త్ ఈఈ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, పబ్లిక్ హెల్త్ ఏఈ జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ పదో వార్షిక మహాసభ

నిషాన్-ఎ-సహాఫత్ అవార్డులతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆరుగురు సీనియర్ జర్నలిస్టులకు సత్కారం

ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, నవంబర్12(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్, తెలంగాణలో ఉర్దూ జర్నలిజం అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి, పాత్రికేయ రంగంలో విశేష సేవలందించిన జర్నలిస్టుల సేవలను గుర్తించి గౌరవించే లక్ష్యంతో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో పదో వార్షిక మహాసభతో పాటు ప్రతిష్టాత్మక 'నిషాన్-ఎ-సహాఫత్ అవార్డుల' ప్రదానోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లోని వెట్స్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, ప్రతినిధులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ తరఫున వరంగల్,హనుమకొండ, మహబూబాబాద్, ములుగు,జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కన్వీనర్ మిర్జా ఫతహుల్లా బేగ్ రియాజ్ నాయకత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన జర్నలిస్టుల ప్రతినిధి బృందం పాల్గొంది.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆరుగురు సీనియర్ జర్నలిస్టులకు పాత్రికేయ రంగంలో వారు అందించిన సుదీర్ఘ సేవలు, వృత్తిపట్ల అంకితభావం, ఉర్దూ జర్నలిజం అభివృద్ధికి చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ప్రతిష్టాత్మక 'నిషాన్-ఎ-సహాఫత్ అవార్డులతో' సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజిద్ హుస్సేన్ తన చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో మహమ్మద్ హుస్సేన్ పాషా, సయ్యద్ సాదిక్ హుస్సేన్, షేక్ అక్రమ్, మహమ్మద్ జమాల్ షరీఫ్, మహమ్మద్ అబ్దుల్ రజాక్ అక్రమ్, మహమ్మద్ ఫిరోజ్ బాబా ఉన్నారు. ఈ సందర్భంగా వారి పాత్రికేయ సేవలను ప్రముఖులు కొనియాడుతూ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అత్తర్ మొయినుద్దీన్, అధ్యక్షుడు డాక్టర్ షుజాఉద్దీన్ ఇఫ్తికారీ, రాష్ట్ర వ్యవస్థాపక సంరక్షకుడు డాక్టర్ సాజిద్ మిరాజ్‌తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, బాధ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనియన్ సీనియర్ నాయకులు, పెద్దలు అవార్డులు అందుకున్న జర్నలిస్టులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ వారి సేవలను ప్రశంసించారు. జర్నలిజం అనేది కేవలం వృత్తి మాత్రమే కాకుండా సమాజం పట్ల నిర్వహించాల్సిన కీలకమైన బాధ్యత అని పేర్కొన్నారు. పాత్రికేయులు నిష్పక్షపాతంగా, నిజాయితీతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని, ప్రజల గొంతుకగా నిలవాలని సూచించారు.అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల మార్గదర్శకత్వం యువ పాత్రికేయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి అనుభవాలు కొత్త తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని యూనియన్ పెద్దలు పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న జర్నలిస్టులు భవిష్యత్తులోనూ ఇదే అంకితభావం, పట్టుదలతో పాత్రికేయ రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అవార్డులు అందుకున్న జర్నలిస్టులు ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవస్థాపక సంరక్షకుడు, యూనియన్ నాయకులు, బాధ్యులు, నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమకు లభించిన ఈ గౌరవం పాత్రికేయ జీవితంలో ఎంతో గర్వకారణమైన సందర్భమని, తమ సేవలకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈ అవార్డు భవిష్యత్తులో మరింత బాధ్యతతో, ఉత్సాహంతో పాత్రికేయ విధులు నిర్వహించేందుకు ప్రేరణనిస్తుందని తెలిపారు. ఉర్దూ జర్నలిజం అభివృద్ధికి, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, ప్రజా సమస్యలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.ఉర్దూ జర్నలిజానికి విశేష సేవలందించిన పాత్రికేయులను గుర్తించి గౌరవించడంతో పాటు జర్నలిస్టుల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారాన్ని పెంపొందించే దిశగా ఈ పదో వార్షిక మహాసభ, నిషాన్-ఎ-సహాఫత్ అవార్డుల ప్రదానోత్సవం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది అన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎంపిక



మాగనూర్ నవంబర్12: మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకుజిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్షులు ప్రశాం త్ కుమార్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ మాగనూర్ మండల అధ్యక్షులు శివ రాం రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ జిల్లా కార్యదర్శి శ్రీని వాస్ ఎక్స్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దండు ఆనంద్ మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం ఎక్స్ ఎంపిటిసి మౌలాలి రాములు రమేష్ సమక్షంలో గురువారం మాగనూరు మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎంపిక చేశారు.గురురావులింగంపల్లి,తాళం కేరి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ లు యూత్ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ కమిటీ ఎస్సీ సెల్ కమిటీ మహిళా విభాగం లలో కమిటీలను ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. గురు రావులింగంపల్లి కాంగ్రెస్ అధ్యక్షులుగా రంగమొల్ల లక్ష్మణ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వర్కూరు ఆంజనేయులు బీసీ సెల్ అధ్యక్షులుగా ఎర్ర లక్ష్మణ్ ఎస్సీ సెల్ అధ్య క్షులుగా హరిజన రమేష్ ,తాళం కేరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గద్దె గూడెం శ్రీను యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా టి వెంకటేష్ బీసీ సెల్ అధ్యక్షులుగా జి శేఖర్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బి జగదీష్ ను గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులం దరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కల్తీ ఆహారం విక్రయిస్తున్న హోటల్స్ ను వెంటనే సీజ్ చేయాలి.

కరీంనగర్ నవంబర్ 12 లోకల్ గైడ్ ప్రతినిధి : ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న హోటల్ యాజమాన్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లాలోని కొన్ని హోటళ్లలో నాణ్యత లేని, కల్తీ ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారి రోహిత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హోటళ్లలో తయారు చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేయకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన బాధ్యత హోటల్ యాజమాన్యాలపై ఉందన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే సంబంధిత హోటల్‌లో తనిఖీలు నిర్వహించి, ఆహార నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాలని కల్తీ ఆహారం విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత హోటల్‌ను తక్షణమే సీజ్ చేసి, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే జిల్లాలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేశీదుకు అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్ నగర సమితి వైపున కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చెంచల మురళి, నగర సహాయ కార్యదర్శి జువ్వాజి తిరుపతి,రాజు తదితరులు పాల్గొన్నారు.

చాలీచాలని వేతనాలతోప్రైవేట్ డ్రైవర్లు అగచాట్లు

పెరుగుతున్న ధరలకనుగునంగా వేతనాలు పెంచాలి

ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ విజ్ఞప్తి



కరీంనగర్ నవంబర్ 12 లోకల్ గైడ్ ప్రతినిధి : ప్రైవేట్ ఫోర్ విలర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి వారిని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సజ్జుబాయి ప్రధాన కార్యదర్శి రాజుబాయి పటేల్ కోరారు. గురువారం స్థానికంగా జరిగిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ డ్రైవర్లు చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నారని, మార్కెట్ లో దినదినం పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరల కారణంగా ప్రస్తుతం వారు పొందుతున్నా వేతనాలు ఏమూలకు సరిపోవడం లేదని దీంతో వారి కుటుంబాలు పస్తులతో కాలం వెళ్ళదీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రైవేట్ డ్రైవర్ల వేతనాలను పెంచి వారి కుటుంభాలను అదుకోవాలని కోరారు. ప్రైవేట్ డ్రైవర్లకు ప్రస్తుతం ఇస్తున్న 20 వేల వేతనాన్ని 25 వేలకు పెంచాలని వారు కోరారు. అలాగే ఇన్సెన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగునంగా డ్రైవర్ల జీతాలు పెంచాలని,అలాగే టైమింగ్స్ కూడా సవరించాలని, టెంపరరీ డ్రైవింగ్ రేట్లు సవరించబడ్డాయని మొదటి 4 గంటలకు ఏడువందలు, అదనంగా ప్రతి గంటకు వంద అధనంగా ఇవ్వాలని, అలాగే నైట్ చార్జ్ రాత్రి 10 గంటల తర్వాత అదనంగా గంటకు 150 ఇవ్వాలని,ఈ ధరలు ఉదయం 6 నుండి రాత్రి 10 లోపు వర్తిస్తాయని,అలాగే అవుట్ స్టేషన్ లో 200 కి.మీ లోపు 2 వేల రూపాయలతో పాటు భోజనం సౌకర్యం కల్పించాలని, వేరే రాష్ట్రాలకు వేళ్ళే సమయంలో రోజుకు 2 రెండువేల 500లతో పాటు భోజనంతో పాటు నిద్రించేందుకు సౌకర్యం కల్పించాలని కోరారు. డ్రైవర్లు కారులో పడుకోడం కాకుండా కస్టమర్ తప్పనిసరిగా వసతి కల్పించాలని కోరారు. ఇక పర్మినెంట్ డ్రైవింగ్ జీతాలు 8 గంటల డ్యూటీ 25 వేలు వేతనంతో పాటు వారానికి ఒక సెలవు దినం ను ఇవ్వాలని కోరారు. అలాగే 10 గంటల ఆన్ డ్యూటీకి 28 వేల వేతనంతో పాటు వారానికి ఒక సెలవు ఇవ్వాలని,12 గంటల డ్యూటీకి 30 వేల వేతనం తో పాటు పిక్సెడ్ శాలరీ ఇవ్వాలని కోరారు. అలాగే ఫ్లెక్సిబుల్ టైమింగ్స్ కు 35 వేల నుండి 40 వేల వరకు ఇవ్వాలని కోరారు. అనంతరం శ్రమ నీది- గౌరవం నీది. సరైన వేతనం పొందడం నీ హక్కు" జై జవాన్, జై కిసాన్, జై డ్రైవర్ అన్న అంటూ నినధించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు గడ్డం పర్శరాములు, మనోహర్ రెడ్డీ, మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఏఈఓ రవితేజ



పెద్దపల్లి జిల్లా నవంబర్ 12 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మండలం చిన బోంకూర్ గ్రామంలో క్షేత్ర బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ రవితేజ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ పంటల సాగు చేపట్టాలని కోరారు.కేవీకే శాస్త్రవేత్త వినోద్ మాట్లాడుతూ పంట అవశేషాలను, వరి దుబ్బాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని సూచించారు. ఇలా చేయడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరిగి భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. నేల పరిరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రవితేజ, కేవీకే శాస్త్రవేత్త వినోద్, కృషి సఖీలు మంజుల, స్వప్నతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఎల్నినో ప్రభావం,

యాసంగి లో అనువైన ఆరుతడి పంటలపై అవగాహన సదస్సు




పెద్దపల్లి జిల్లా నవంబర్ 12 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఎల్నినో ప్రభావం, యాసంగి లో అనువైన ఆరుతడి పంటలపై భేతి బచావో కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని మంచ ర్యామీ, చిన్నబొంకుర్ గ్రామాలలో రైతులకు భూసార పరిరక్షణ, ఎల్నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పైడితల్లి మాట్లాడుతూ వరి కొయ్యకాలను తగలబెట్టకుండా భూమిలోనే కలియదున్ని సేంద్రియ పదార్థంగా మార్చుకోవాలని సూచించారు. అలాగే వర్మీ కంపోస్టు తయారీ ఆరుతడి పంటలు పై అవగాహన సాగు విధానం, ఆయిల్ పామ్, కూరగాయల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలను వివరించారు.వ్యవసాయ విస్తరణ అధికారి ఎర్ర రాజు మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి పంటకు బదులుగా మొక్కజొన్న, ప్రొద్దు తిరుగుడు, జొన్న, నువ్వులు, వేరుశనగ, అపరాలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాలు సంరక్షణ చేపట్టాలని అలాగే నీరు వృధా చేయకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఆయా పంటల సాగు విధానాలు, నిర్వహణపై రైతులకు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్ల శాస్త్రవేత్త డా. వినోద్ పాల్గొని భూసార పరీక్షల ప్రాధాన్యతను వివరించారు. రైతులు తమ పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించి వ్యవసాయ శాఖకు అందజేస్తే వాటిని ప్రయోగశాలకు పంపించి పరీక్షించి ఫలితాలను అందజేస్తామని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా దిగుబడులు పెరగడంతో పాటు సాగు వ్యయాలు కూడా తగ్గుతాయని సూచించారు.గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ గారు మాట్లాడుతూ ఎల్నినో విపత్తు పై గ్రామ ప్రజలందరూ అవగాహన కల్పించుకుని, రాబోయే యాసంగి లో వ్యవసాయ శాఖ వారి సూచనలతో ఆరుతడి పంటలు పండించి సాగు నీటితో పాటు త్రాగు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేపడుతూ ఎల్నినో విపత్తు నుండి బయటపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి రాజేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఈ నెల 15న మెగా జాబ్ మేళా

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులులి బుడిగల పరమేష్



ఇబ్రహీంపట్నం, మంచాల నవంబర్ 12 (లోకల్ గైడ్) : మల్ రెడ్డి యువశక్తి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్ తెలిపారు. బుధవారం ఆరుట్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నగరానికి చేరువలో ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పలు ఐటీ కంపెనీలతో పాటు వివిధ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు...పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఆపై విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఒరిజినల్/జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈ నెల 15న ఉదయం 10 గంటల వరకు ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ప్రజా భవన్ వద్దకు చేరుకోవాలని సూచించారు. నిరుద్యోగులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావుల నాగరాజు, నాయకులు పంబాల కిషోర్, ఆమంచ జగన్, ఆడెపు మధు, దూసరి రాజు, ఆరుట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుడ్డేటి అరుణ్ కుమార్ యాదవ్



IBRAHIMPATNAM YOUTH CONGRESS
Ibrahimpatnam, Ranga Reddy Dist., Telangana
Date : 12/11/2026
Appointment Order
I am here by pleased to appoint the following person in Rangareddy District , Ibrahimpatnam Constituency , Ibrahimpatnam mandal working President Youth congress committee with immediate effect.
Guddeti Arun Kumar yadav. - Mandal Working President
It is expected that you will work under the leadership of Telangana Pradesh Youth Congress In -charge , IYC Secretary Sh. Syed Khalid Ahmed ji, IYC Secretary Co- Incharge Ms Bhavya Kr ji ,Roshini Kushal Jaiswal Ji, State President Jakkidi Shiva charan reddy , State General Secretary Rangareddy District incharge Ram Reddy , Ranga Reddy District President Kondakalla Narender Reddy .

ఇబ్రహీంపట్నం, నవంబర్ 12(లోకల్ గైడ్) : ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుడ్డేటి అరుణ్ కుమార్ యాదవ్ నియమితులయ్యారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అరుణ్ కుమార్ యాదవ్ నియామక పత్రాన్ని అందుకున్నారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువతను ఏకతాటిపైకి తీసుకొచ్చి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగం, మంచాల మండల సొసైటీ చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పార్టీ నాయకులు చందరయ్య ముదిరాజ్, పండాల శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా నియమితులైన అరుణ్ కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

భూ రీ సర్వే పనులను వేగవంతం చేయాలి

రోజువారీ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా (లోకల్ గైడ్) : జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రీ సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతిరోజూ చేపడుతున్న సర్వే పనుల పురోగతిని సమీక్షించాలని, రోవర్ పరికరాల పనితీరు, వాటి వినియోగం, సర్వే బృందాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 70 కాడాస్ట్రల్ రీ సర్వే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించిన అనంతరం వెంటనే సర్వే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామసభలు పూర్తయిన గ్రామాల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 158 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఉండగా, వారిలో 144 మంది తమ సమ్మతిని తెలియజేశారని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం 50 సర్వే బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి బృందానికి ఒక లైసెన్స్‌డ్ సర్వేయర్‌ను కేటాయించి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు గ్రామసభలు నిర్వహించిన రీ సర్వే గ్రామాల వివరాలు, రోజువారీ పురోగతి, సర్వే బృందాల పనితీరు తదితర అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

శోధనలో నైతికత, జవాబుదారీతనం తప్పనిసరి

పరిశోధన సమగ్రతపై వర్చువల్ సెషన్‌లో వివరించిన సౌమ్య నాయర్



పఠాన్ చేరు, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి బి ఎన్ చంద్ర) : భారత దేశంలో వేగంగా విస్తరిస్తున్న పరిశోధన రంగంలో నైతికత, బాధ్యతాయుతమైన ప్రచురణ, సంస్థాగత జవాబుదారీతనం అత్యంత కీలకమని అసోసియేట్ రీసెర్చ్ ఇంటిగ్రిటీ అనలిస్ట్ సౌమ్య నాయర్ స్పష్టం చేశారు. భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం సహకారంతో స్ప్రింగర్ నేచర్ నిర్వహిస్తున్న 'రైజ్-ఉత్తాన్' కార్యక్రమంలో భాగంగా గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'పరిశోధన సమగ్రత'పై వర్చువల్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశోధనలో సమగ్రత, పారదర్శకత, విశ్వసనీయతతో పాటు బాధ్యతాయుతమైన మూల్యాంకనం అవసరమని సౌమ్య నాయర్ వివరించారు. పరిశోధన దుష్ప్రవర్తన, పేపర్ మిల్లులు, దోపిడీ ప్రచురణలు, సంస్థాగత సామర్థ్యంలోని అసమానతలు వంటి సవాళ్లను ఆమె ప్రస్తావించారు. పరిమాణాత్మక, గుణాత్మక పరిశోధన సహకారాలకు సమాన ప్రాధాన్యతనిచ్చే సమతుల్య మూల్యాంకనం అవసరమన్నారు. నైతిక పరిశోధన పద్ధతులు, ఓపెన్ యాక్సెస్, ఓపెన్ సైన్స్, బాధ్యతాయుత మైన ప్రచురణల ప్రాముఖ్యతను వివరించారు. విద్యా ప్రచురణ, పరిశోధన సమగ్రత రంగంలో ఐదేళ్ల అనుభవం కలిగిన సౌమ్య నాయర్, పరిశోధన సమగ్రతను విద్యా నైపుణ్యానికి పునాదిగా చేసుకోవాలని విద్యాసంస్థలకు సూచించారు. గీతం కేంద్ర పరిపాలనా కార్యాలయం పరిశోధన, అభివృద్ధి సంచాలకులు ప్రొఫెసర్ రామగోపాల్ ఈ సమావేశాన్ని నిర్వహించారు. పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొని పరిశోధన సమగ్రతకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

బూత్ స్థాయి కమిటీ లే

కాంగ్రెస్ పార్టీ పునాదులు: కాసర్ల శ్రీనివాస్ రెడ్డి


తంగడపల్లి లో 5,6వ వార్డు లలో నూతన వార్డు అధ్యక్షుల ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 12 (లోకల్ గైడ్) : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లోనీ తంగడపల్లి లో మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో గురువారం 5, 6వ వార్డుల లో నూతన బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. 5వ వార్డు అధ్యక్షుడిగా బండి చంటి ముదిరాజ్ , 6వ వార్డు అధ్యక్షుడిగా రావుల ఊషయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం తో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.అనంతరం కాసర్ల మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీ లే కాంగ్రెస్ పార్టీ కి పునాదు లని అన్నారు. నూతనంగా నియమితులైన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, డీసీసీ కార్యదర్శి బత్తుల లింగస్వామి గౌడ్, 6వ వార్డు ఇన్‌చార్జి, సింగిల్ విండో డైరెక్టర్ రావుల స్వామి, 5వ వార్డు ఇన్‌చార్జి కొండూరి ధర్మేంద్ర. మున్సిపల్ కమిటీ సభ్యులు ఇప్ప వెంకటేశం, ఎర్రగొని లింగస్వామి యాదవ్, సామకూర యాదయ్య, బండమీది మల్లేష్, అంతటి బాలరాజు, వర్కాల వెంకట కుమార్, సయ్యద్ వయ్యూద్దీన్, కారేదర్శి గుండెబోయిన ఐలయ్య యాదవ్, ఓర్సు రాజు. కేతరాజు అచ్చయ్య, కొండూరు వెంకటయ్య, సామకూర రాజయ్య, బాలగొని వెంకటేశం, బొజ్జ బుచ్చయ్య, పందుల రాజేష్, ముస్కు శ్యాంసుందర్ రెడ్డి, బెడదం లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ అమలుకు అధికారులకు ప్రత్యేక శిక్షణ

పట్టణ పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం



సైబరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : స్వచ్ఛ భారత్ మిషన్ (పట్టణం) 2.0లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అధికారులకు ఒకరోజు సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం బంజారాహిల్స్‌లోని పరిపాలనా సిబ్బంది కళాశాల (ఏఎస్‌సీఐ)లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఎస్‌సీఐ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.రమేష్ కుమార్, (రిటైర్డ్); సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఏఎస్‌సీఐ పరిశోధన అధ్యయనాల విభాగం డీన్, కేంద్ర సంచాలకులు డాక్టర్ ఎన్.జనార్ధన్ రెడ్డి (రిటైర్డ్) ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాల అమలులో అధికారుల సంస్థాగత, పరిపాలనా సామర్థ్యాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పట్టణ పారిశుధ్యం, ఘన వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, నిర్వహణ, పారిశుధ్య సేవల మెరుగుదలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్లు, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, ఉప కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పట్టణ పాలనను బలోపేతం చేస్తూ, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం, స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన పట్టణాల నిర్మాణం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.oo

నేడే నల్లగొండ నియోజకవర్గ చేయూత పెన్షన్ల పంపిణీ .

ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ఈనెల 13 న నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెన్లో నిర్వహించనున్న నల్గొండ నియోజకవర్గ స్థాయి చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. పింఛన్ల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ ఏర్పాట్ల విషయమై గురువారం కలెక్టర్ అధికారులతో కలిసి ఏచూరి గార్డెన్ ను సందర్శించారు. నల్గొండ నియోజకవర్గ పరిధిలోని మండలాలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని పెన్షన్ లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమానికి హాజరవుతారని, అందువల్ల పెన్షన్ల పంపిణీకి వచ్చే లబ్ధిదారులకు అవసరమైన తాగునీరు, శానిటేషన్, హెల్ప్ డెస్క్ , కౌంటర్లు ఏర్పాటు చేసి ఆయా మండలాల వారిగా లబ్ధిదారుల జాబితా రూపొందించి వారికి ఎక్కడ పెన్షన్లు పంపిణిచేస్తారో సులభంగా తెలుసుకునేలా ఏర్పాటు చేయాలని చెప్పారు.అలాగే పబ్లిక్ అడ్రస్ సిస్టం , మాండలాలు, మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల వారిగా లబ్ధిదారుల జాబితాల రూపకల్పన, భోజనం తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని , ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ విషయాన్ని ముందుగానే లబ్ధిదారులకు తెలియజేయాలని, ఆనర్హులకు ఎట్టి పరిస్థితులలో పెన్షన్లు పంపిణీ చేయకూడదని, ముందే జాబితాలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి ,మాజీ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి,ఆర్ బి శాఖ మంత్రి పి ఏ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, తదితరులు ఉన్నారు .

తుమ్మిడికుంట చెరువు

పునరుద్ధరణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి పాల్గొన్న..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



సైబరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని తుమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ, పునరుజ్జీవన పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హాజరై చెరువు పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ గద్వాల విజయలక్ష్మి, ఎంబీసీ చైర్మన్ జెరిపాటి జైపాల్, రాష్ట్ర యాదవ కురుమ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం. రఘునాథ్ యాదవ్, ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ఇతర డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా ఆధ్వర్యంలో తుమ్మిడికుంట చెరువును ఆధునిక పద్ధతుల్లో పునరుద్ధరించి, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పచ్చదనం, లైటింగ్ సదుపాయాలతో అందమైన పార్కుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. చెరువు పునరుజ్జీవనం వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తుమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ శేరిలింగంపల్లి ప్రజల చిరకాల కోరికని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైడ్రా ఆధ్వర్యంలో చెరువులను పరిరక్షిస్తూ, వాటిని అందమైన ప్రదేశాలుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.చెరువు పునరుజ్జీవనం తో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.తుమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

దీపావళి పండుగ సందర్భంగా

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు

మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..

బలరామ్ యాదవ్ బృందం



సైబరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దీపావళి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రజలలో ఐక్యత, సోదరభావం, సంతోషాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం మంచి విషయమని తెలిపారు. పండుగల సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు పరస్పరం కలుసుకోవడం ద్వారా ఆత్మీయత, స్నేహభావం మరింత బలపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమోహన్ రావు, సన్నీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

143 యూనియన్ జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ పదవులకు నామినేషన్



నారాయణపేట నవంబర్ 12: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) నారాయణపేట జిల్లా శాఖ తరఫున జాతీ య కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల స్థానాలకు నాయకులు నామినేషన్ పత్రాలు దాఖ లు చేశారు.ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా అధ్య క్షులు కలాల్ ఆనంద్, తెలం గాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల యూనియన్ (టీఈఎంజేయూ) జిల్లా అధ్యక్షుడు అవుటీ రాజ శేఖర్‌తో పాటు జిల్లా నాయకులు నారాయణ, రమేష్, రఫీ పాల్గొని నామినేషన్ ప్రక్రియలో భాగస్వాములయ్యారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నారాయణపేట నవంబర్ 12 :'ఖాసిద్-ఎ-హింద్' దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆధ్వర్యంలో జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీ విజేత విద్యార్థులకు జ్ఞాపికలను పంపిణీ చేశారు.దేశ ప్రథమ విద్యా శాఖ మంత్రి స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పుర స్కరించుకునినారాయణపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో "మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జీవిత చరిత్ర" అనే అంశం పై ఉర్దూ, తెలుగు మీడి యం విద్యార్థుల కోసం ప్రత్యేక పరీక్షా పోటీ నిర్వహించబడింది. ఈ పరీక్షలో పాఠశాల విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొ న్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, రెండో,మూడో స్థానాలు సాధించిన ప్రతిభావం తులైన విద్యార్థులను ప్రోత్సహించారు. సీనియర్, ప్రముఖ పాత్రికేయులు మహమ్మద్ హుస్సేన్ చేతుల మీదుగా వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారతదేశపు ప్రథమ విద్యాశాఖ మంత్రి అని, ఆయన కలలను సాకారం చేసుకోవడానికి విద్యే ఉత్తమమైన మార్గమని తెలిపారు. చారిత్రక విద్యా పమనిషిని శిఖరాలకు చేర్చే ఏకైక సాధనం చదువు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మహమ్మద్ హనీఫ్, పాఠశాల ఉపాధ్యా యులు, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

భక్తికి ప్రతిరూపం.. సేవకు చిరునామా సర్పంచ్ కిరణ్ కుమార్!

గంగారం తండాలో అయ్యప్ప స్వాములకు సొంత ఖర్చులతో నిత్య అన్నదానం.. భక్తి, సేవాభావంతో ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్



కారేపల్లి, నవంబర్ 12 (లోకల్ గైడ్ న్యూస్) : భక్తి అంటే కేవలం దైవారాధన మాత్రమే కాదు.. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆత్మీయతను పంచడంలోనూ నిజమైన భక్తి ఉందని నిరూపిస్తున్నారు సింగరేణి మండలం గంగారం తండా గ్రామ సర్పంచ్ నునావత్ కిరణ్ కుమార్. అయ్యప్ప స్వాముల పట్ల అపారమైన భక్తి, సేవాభావంతో తన సొంత ఖర్చులతో నిత్య అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఆదర్శంగా నిలుస్తున్నారు. అయ్యప్ప మాలధారణ చేసి మండల దీక్షలో ఉన్న స్వాములకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందించాలనే పవిత్ర సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీక్షలో ఉన్న స్వాములకు భోజన సౌకర్యం కల్పించడంతో పాటు, వారి ఆధ్యాత్మిక ప్రయాణంలో తన వంతు సేవ అందించాలనే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజాప్రతినిధిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూనే, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ ముందుంటూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఎలాంటి ఆర్భాటాలకు తావులేకుండా సొంత నిధులతో అన్నదానం నిర్వహించడం ఆయనలోని సేవా గుణానికి, దైవభక్తికి నిదర్శనంగా నిలుస్తోంది. అన్నదానం మహాదానం అనే నానుడిని ఆచరణలో చూపిస్తూ అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం అందిస్తున్న సర్పంచ్ నునావత్ కిరణ్ కుమార్ సేవలను గ్రామస్తులు, అయ్యప్ప భక్తులు అభినందిస్తున్నారు. భక్తితో కూడిన సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు.

ఏళ్ల నాటి నిరుపయోగ బోరుకు పునర్జీవం..

సర్పంచ్ మేదరి టోనీ చొరవతో నీటి వసతి పునరుద్ధరణ!

నీటి కొరతను ముందుగానే గుర్తించి మరమ్మతులు -- ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా చర్యలు



కారేపల్లి (సింగరేణి), నవంబర్ 12 (లోకల్ గైడ్ న్యూస్) : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజల అవసరాలకు పెద్దపీట వేస్తూ సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) ప్రత్యేక చొరవ చూపారు. గ్రామంలో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డోర్నకల్ బైపాస్ రోడ్డులోని రైస్ మిల్లు సమీపంలో ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న బోరును గుర్తించి, అవసరమైన మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఏళ్ల తరబడి వాడకంలో లేకుండా ఉన్న బోరును పునరుద్ధరించడంతో నీటి వసతి తిరిగి అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం నీటి కొరత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో సర్పంచ్ టోనీ ఈ చర్యలు చేపట్టడం విశేషం. సమస్యలు తలెత్తిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే వాటిని గుర్తించి పరిష్కరించాలనే లక్ష్యంతో ఆయన చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. గ్రామ ప్రజలకు తాగునీరు, ఇతర అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను పునరుద్ధరించడంతో పాటు, గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యుడు ఆదేర్ల అంజయ్య, గ్రామ కార్యదర్శి నెహ్రూ పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నూమూరి శ్రీధర్ పటేల్

20 ఏళ్లుగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్నా..

అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా



పెద్దపల్లి, నవంబర్ 12: (లోకల్ గైడ్) : పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నూమూరి శ్రీధర్ పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య నియామక ఉత్తర్వులు జారీ చేయగా, శ్రీధర్ పటేల్ గురువారం నియామక పత్రాన్ని అందుకున్నారు. గతంలో ఆయన బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేసి బీసీల హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం విశేష కృషి చేశారు. గత 20 సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లాలో బీసీ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తూ, వివిధ సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు, చైతన్య కార్యక్రమాల ద్వారా బీసీలను సంఘటితం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. బీసీల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తూ వారి హక్కుల సాధన కోసం తనవంతు కృషి చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా నూమూరి శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవుల కంటే సామాజిక సేవే ముఖ్యమని, గత 20 సంవత్సరాలుగా బీసీల అభివృద్ధి, సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు అప్పగించిన ఈ కొత్త బాధ్యతను కూడా చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు. శ్రీధర్ పటేల్ నియామకం పట్ల పలువురు బీసీ సంఘాల నాయకులు, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, కొత్త బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

వరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించి, ధాన్యం సేకరించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా నవంబర్ 11 (లోకల్ గైడ్) : వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి జిల్లాలో జరుగుతున్న వరిధాన్యం కొనుగోళ్ల పురోగతిపై గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు (ఎఫ్‌ఏక్యూ) అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే సేకరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత వివరాలను ట్యాబ్‌లలో త్వరితగతిన నమోదు చేయాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, ణవీ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భర్త వేధింపులు తాళలేక యువతి అదృశ్యం

మహేశ్వరం: నవంబర్ 12: జల్‌పల్లి సర్కిల్: (లోకల్ గైడ్ న్యూస్) : భర్త వేధింపులకు ఒక యువతి అదృశ్యం అయిన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఈ కేసు యొక్క సంక్షిప్త వివరాలు ఏమిటంటే, ఫిర్యాదుదారు కుమార్తె అయిన మేకల మానస (భర్త: మేకల ప్రశాంత్, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: గృహిణి) వివాహం పెద్దల సమక్షంలో మేకల ప్రశాంత్ వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్, నివాసం: బాలాజీ నగర్, జవహర్ నగర్, కాప్రా మండలం, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా) తో జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు మరియు ఒక కుమారుడు సంతానం. వివాహం అయిన తర్వాత, ఫిర్యాదుదారు అల్లుడు ఆమె కుమార్తెను తిడుతూ, దుర్భాషలాడుతూ, ఇంట్లో నుండి వెళ్లిపొమ్మని శారీరకంగా మరియు మానసికంగా వేధించేవాడు. ఆ వేధింపుల కారణంగా, ఆమె కుమార్తె అత్తారింటిని వదిలి జల్‌పల్లిలోని సబితా ఇంద్రారెడ్డి కాలనీలో ఉన్న ఫిర్యాదుదారు ఇంటికి వచ్చి అప్పటి నుండి అక్కడే నివసిస్తోంది. తేదీ 10.11.2026 నాడు రాత్రి సుమారు 10:00 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులందరూ ఇంట్లో నిద్రపోయారు. తేదీ 11.11.2026 నాడు తెల్లవారుజామున సుమారు 02:30 గంటల ప్రాంతంలో ఫిర్యాదుదారు నిద్రలేచి చూడగా, తన కుమార్తె ఇంట్లో కనిపించలేదు. వెంటనే ఫిర్యాదుదారు మరియు ఆమె కుటుంబ సభ్యులు తెలిసిన అన్ని ప్రదేశాలలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు.

అదృశ్యమైన మహిళ యొక్క ఆనవాళ్లు:

ఎత్తు: 5.5 అడుగులు రంగు: చామనఛాయ తెలిసిన భాషలు: తెలుగు ధరించిన దుస్తులు: లేత ఆకుపచ్చ రంగు టాప్, తెలుపు రంగు ప్యాంటు మరియు తెలుపు రంగు చున్నీ తన కుమార్తె అదృశ్యం



కావడానికి 2 రోజుల ముందు, అల్లుడిని పిలిపించి పెద్దల సమక్షంలో వారి వైవాహిక సమస్యలపై చర్చించి పరిష్కరిస్తానని తాను కుమార్తెకు చెప్పినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అయితే, తన భర్త మళ్లీ అదే విధంగా వేధిస్తాడని, తాను తిరిగి తన భర్త వద్దకు వెళ్లడానికి ఇష్టపడటం లేదని ఆమె కుమార్తె చెప్పింది. తిరిగి భర్త వద్దకు పంపిస్తారేమోనన్న భయంతోనే తన కుమార్తె ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయి ఉండవచ్చని ఫిర్యాదుదారు అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, ఫిర్యాదుదారు తన కుమార్తె మొబైల్ నంబర్ కు ఫోన్ చేయడానికి ప్రయత్నించగా, ఫోన్ స్విచ్ ఆఫ్ అని వస్తోందని తెలిపారు. కావున, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదుదారు కోరారు.

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : రైతులందరూ సహకరిస్తేనే భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా, మునుగోడు మండలం, సింగారం గ్రామంలో భూముల రీ సర్వే పై జారీ చేసిన నోటీసులకు వచ్చిన అభ్యంతరాల పరిష్కారానికై నిర్వహించిన గ్రామ సభకు హాజరయ్యారు. గ్రామంలో మొత్తం 255 ఖాతాలు ఉండగా, 417 ల్యాండ్ పార్సెల్ మ్యాపులు (ఎల్ పి ఎం)లు ఇవ్వడం జరిగిందని, వాటిపై 59 అభ్యంతరాలు వచ్చినట్లు స్థానిక తహసిల్దారు, చండూర్ ఆర్డీవో శ్రీదేవిలు జిల్లా కలెక్టర్ కు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు రీ సర్వే కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించడం జరిగిందని, గ్రామ కంఠం సరిహద్దులు ,ప్రభుత్వ భూములు, రహదారులు, పట్టా భూములు, ప్రభుత్వ భూములు అన్నింటిని సర్వే చేసి హద్దులు నిర్ణయించడం జరిగిందని, అయితే రీ సర్వే తర్వాత 59 అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు.అభ్యంతరాలు వ్యక్తం చేసిన రైతులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనివల్ల సమస్యలు పరిష్కారం కావాలని ,కొత్త సమస్యలు రాకూడదని, రైతులు సమన్వయంతో ప్రభుత్వానికి సహకరిస్తే ఏ గ్రామంలో భూ సమస్యలు ఉండవని తెలిపారు. చట్ట ప్రకారమే భూములకు హద్దులు నిర్ణయించడం జరుగుతుందని, ఎవరి భూములకు వారికి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. సాధ్యమైనంత వరకు అభ్యంతరాలను తగ్గించుకునేలా రైతులు చూడాలని, రానున్న రోజులలో అభ్యంతరాల స్వీకరణకు కేవలం 25 రోజుల గడువు మాత్రమే ఉంటుందని, అందువల్ల రైతులు పక్కనున్న రైతులతో సామరస్య పూర్వకంగా చర్చించుకొని అనవసరమైన గొడవలకు వెళ్లకుండా భూ సమస్యలు పరిష్కరించుకునేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు .గ్రామంలో మిగిలిపోయిన సర్వేకు గ్రామస్తులందరూ సహకరించాలని, అందరూ సహకరిస్తే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందన్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పట్టాల ప్రకారమే భూములకు హద్దులు నిర్ణయించి ఇవ్వాలని, అన్నదమ్ముల భూముల పంచాయతీకి సంబంధించి తేడాలు వచ్చిన కేసులు , భూమి ఉండి పట్టా లేని కేసులు ,నక్ష మ్యాపు సర్వే మ్యాపులలో తేడాలు అసైన్డ్ భూములు , పట్టా భూముల వివాదాల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రీ సర్వే చట్టం ప్రకారం ప్రతి సమస్యకు పరిష్కారం ఉందని, చట్ట ప్రకారమే రైతుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెల్లడించారు. శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, స్థానిక సర్పంచ్ ఆండాలు, తహసిల్దార్ ,సర్వేయర్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలి.. లేదంటే ఢిల్లీ వరకు పోరాటం!

షోకాజ్ నోటీసులు, ఫిర్యాదు లేకుండా చర్యలేంటి

ఎంపీ కార్యక్రమానికి హాజరైతే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా

మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దేవు భూమయ్య, ఉపసర్పంచ్ లక్కవు సవేందర్ ఆగ్రహం



పెద్దపల్లి , నవంబర్ 12:(లోకల్ గైడ్) : ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిర్వహించిన స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి హాజరైనందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు స్థానిక నాయకులను సస్పెండ్ చేయడంపై మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దేవు భూమయ్య, కొయ్యూరు ఉపసర్పంచ్ లక్కవు సవేందర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కనీసం షోకాజ్ నోటీసులు జారీ చేయకుండా, తమపై వచ్చిన ఫిర్యాదుల వివరాలు తెలియజేయకుండా సస్పెన్షన్ విధించడం ఏమిటని పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని, లేనిపక్షంలో ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేస్తామని హెచ్చరించారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవు భూమయ్య మాట్లాడుతూ.. అక్టోబర్ 26న కొయ్యూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ తన ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైనప్పటికీ, ముగ్గురిని మాత్రమే ఎంపిక చేసి సస్పెండ్ చేయడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నించారు. బాధితులు గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన వారు కావడంతోనే ఈ చర్యలు తీసుకున్నారనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం అందరినీ సమానంగా చూడాలని, సస్పెన్షన్ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై న్యాయం కోరుతూ హైదరాబాద్ గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసేందుకు ప్రయత్నించామని, ఆయన అందుబాటులో లేకపోవడంతో పార్టీ ఉపాధ్యక్షుడికి వినతిపత్రం అందజేశామని వివరించారు. వారం రోజుల్లో స్పందిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి సమాచారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం స్పందించకపోతే ఢిల్లీకి వెళ్లి అధిష్టానం దృష్టికి సమస్యను తీసుకెళ్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలపై కొందరు దళిత నాయకులు ఆరోపణలు చేస్తూ ఫిర్యాదులు చేయడం సరికాదని భూమయ్య అన్నారు. గడ్డం వెంకటస్వామి కుటుంబంపై ఆధారాలు లేని ఆరోపణలు చేయవద్దని, ఇతరుల ప్రభావానికి లోనుకాకుండా వ్యవహరించాలని దళిత నాయకులకు విజ్ఞప్తి చేశారు.

సస్పెన్షన్‌కు కారణం ఏమిటో చెప్పాలి

కొయ్యూరు ఉపసర్పంచ్ లక్కవు సవేందర్ మాట్లాడుతూ.. స్థానిక నాలుగో వార్డు సభ్యురాలు లక్ష్మి, ఆమె భర్త తిరుపతి ఆహ్వానం మేరకు ఎంపీ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. అయితే అదే రోజు సాయంత్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్ తనతో పాటు వార్డు సభ్యురాలు లక్ష్మి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు కలీముద్దీన్‌ను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారని వెల్లడించారు. ఈ విషయంపై వివరణ కోరగా, మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకే సస్పెన్షన్ విధించినట్లు మండల అధ్యక్షుడు తెలిపారని పేర్కొన్నారు. అయితే తమపై ఎవరు ఫిర్యాదు చేశారు? ఏ కారణంతో సస్పెండ్ చేశారు? కనీసం ఫిర్యాదు ప్రతిని కూడా ఇవ్వకుండా, వివరణ కోరే అవకాశం కల్పించకుండా పార్టీ నుంచి ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని పార్టీ నాయకత్వాన్ని కోరారు. తమపై సస్పెన్షన్ విధించిన మండల అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్ వ్యవహారంపైనా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం వెంటనే స్పందించి ముగ్గురిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయకపోతే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి సమస్యను వివరించడంతో పాటు ఢిల్లీ వరకు వెళ్లి న్యాయపోరాటం కొనసాగిస్తామని దేవు భూమయ్య, లక్కవు సవేందర్ స్పష్టం చేశారు.

ప్రాజెక్టు నీళ్లు పక్కదారి.. సింగరేణి రైతులకు కన్నీళ్లేనా

బీజేపీ మండల అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ ఆగ్రహం..

సీతారామ ప్రాజెక్టు నీటిని సింగరేణికి మళ్లించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్



కారేపల్లి, నవంబర్ 12(లోకల్ గైడ్ న్యూస్) : సీతారామ ప్రాజెక్టు నీటిని సింగరేణి మండలానికి విడుదల చేసి రైతులకు సాగునీరు అందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ నాయకులు, రైతులు మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద మండల అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. గత టీఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు మ్యాప్‌లో సింగరేణి మండలానికి సాగునీరు అందించేలా ప్రణాళిక రూపొందించినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రణాళికను పక్కన పెట్టిందని విమర్శించారు. సింగరేణి మండలానికి నీళ్లు అందించాల్సిన ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి మాత్రం ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రాంతాలకు, అదేవిధంగా మైదాన ప్రాంతమైన పాలేరుకు నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న సింగరేణి మండలంలో అనేక మంది రైతులు సాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు సక్రమంగా కురవక, సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని, రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో తమ ప్రాంతానికి సాగునీరు అందుతుందని ఆశించిన రైతులకు నిరీక్షణే మిగిలిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మండల రైతులకు సాగునీరు అందించేలా కృషి చేయాలని కోరారు. రైతుల కష్టాలను గుర్తించి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సింగరేణి మండలానికి సాగునీరు అందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని మేకల మల్లేష్ యాదవ్ హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బిచ్చు నాయక్, జిల్లా నాయకులు రాంప్రసాద్, రామ్మూర్తి, నారాయణ, సుజాత, మండల నాయకులు మాన్సింగ్, వినోద్, సురేష్, ప్రసాద్, నరేష్ తదితరులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ తెంబెళ్లి

మేడ్చల్‌లో మరో ఐదుగురికి జైలు శిక్ష

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురిపై కేసులు..

రూ.4,500 జరిమానా



సైబరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలకు సంబంధించి నమోదైన 8 కేసులను గురువారం మేడ్చల్ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, ఏడో అదనపు ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో విచారించారు. ఇందులో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన రెండు కేసుల్లో రూ. 2,000 జరిమానా విధించగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరు కేసుల్లో రూ. 4,500 జరిమానా విధించారు. వీరిలో ఐదుగురికి జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఒకరికి 10 రోజులు, మరో నలుగురికి నాలుగు రోజుల చొప్పున జైలు శిక్ష విధించింది. ఈ సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని హెచ్చరించారు.

నవంబర్ 14న కల్చరల్ ఫెస్ట్

-- ఆటపాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు .

పాలడుగు నాగార్జున, కల్చరల్ ఫెస్ట్ ఇన్‌చార్జి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్లగొండ పట్టణంలో నవంబర్ 14 నుంచి 18 వరకు నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 14న నల్లగొండ పెద్ద గడియారం సెంటర్‌లో కల్చరల్ ఫెస్ట్ (కళా సాంస్కృతిక ఉత్సవం) నిర్వహిస్తున్నట్లు ఫెస్ట్ ఇన్‌చార్జి పాలడుగు నాగార్జున తెలిపారు.నల్లగొండ పెద్ద గడియారం సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగం సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధర, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవశ్యకత వంటి అనేక అంశాలను ప్రజలకు తెలియజేసే విధంగా వివిధ కళారూపాలతో ఈ కల్చరల్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా కళాకారులు తమ ఆటపాటల ద్వారా రైతాంగ సమస్యలను, ప్రజా ఉద్యమాల చరిత్రను, సామాజిక అంశాలను ప్రజల ముందుకు తీసుకురానున్నారని పేర్కొన్నారు. పాటలు, నృత్యాలు, జానపద కళారూపాలు, నాటికలు తదితర సాంస్కృతిక ప్రదర్శనలతో పెద్ద ఎత్తున ఈ ఉత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కళలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా సమాజంలో చైతన్యం తీసుకురావడానికి, ప్రజల సమస్యలను ప్రతిబింబించడానికి, ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినివ్వడానికి ఉపయోగపడతాయని అన్నారు. రైతాంగ పోరాటాలకు కళారూపాలు ఎప్పుడూ అండగా నిలిచాయని తెలిపారు. నవంబర్ 14న ఉదయం 10 గంటలకు కల్చరల్ ఫెస్ట్ ప్రారంభమవుతుందని, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రత్యేకంగా ఆటపాటల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.నల్లగొండ పట్టణ ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కల్చరల్ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని పాలడుగు నాగార్జున విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఆవుట రవీందర్, భీమగాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేతకృష్ణ ఎస్సై నవీద్



కృష్ణ నవంబర్ 12 : కృష్ణ మండల పరిధిలోని కున్సి గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుక తరలి స్తున్న టిప్పర్‌ను టాస్క్ ఫోర్స్ ,కృష్ణ పోలీసులు పట్టుకున్నారనీ కృష్ణ ఎస్సై ఎస్ ఎం నవీద్ తెలిపా రు.ఖూూ33జ0059 నంబర్ గల టిప్పర్‌లో ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి, వాహనాన్ని స్వాధీనం చేసుకొని యాధిర్ కు చెందిన డ్రైవర్ మల్లికార్జున్ తో పాటు వాహన యజమాని మంజునాథ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్ప డితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

పాఠశాల స్థలాన్ని కబ్జా నుండి విడిపించాలి : బీఎస్పీ



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : దౌల్తాబాద్ మండలం, కుప్పగిరి గ్రామంలో కబ్జాకు గురవుతున్న పాఠశాల స్థలాన్ని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉషనోల్ల రమేష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం బహుజన సమాజ్ పార్టీ బృందం ఎంఆర్పీఎస్ నాయకులు సంయుక్తంగా కబ్జా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఈ విషయమై దౌల్తాబాద్ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ సర్పంచే తమకు అనుమతులు ఇచ్చాడని కబ్జాదారు చెప్పడాన్ని బట్టి కబ్జాదారుడికి సర్పంచ్ అండదండలు పూర్తిగా ఉన్నాయని స్పష్టమవుతుందన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, కార్యకర్తలు పాఠశాల భవనాన్ని కబ్జా చేయడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. యదేచ్ఛగా కబ్జాదారులు ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఈ విషయమై గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు విన్నవించినప్పటికీ పనులు నిలిపివేకపోవడం, కనీసం ఆదిశగా చర్యలు తీసుకోకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనం అన్నారు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు అలసత్వాన్ని వీడి కబ్జాకు గురవుతున్న పాఠశాల స్థలాన్ని స్వాధీనం చేసుకొని, గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం అక్కడ అంగన్వాడి భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ కొడంగల్ నియోజకవర్గం అధ్యక్షులు మ్యాతరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేశవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు నరేందర్, కొడంగల్ మండల అధ్యక్షులు అన్నారం సాయిలు, అంబేద్కర్ సంఘం నాయకులు హనుమంతు కుప్పగిరి గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పొగమంచుతోఅప్రమత్తం... వాహనాలను నెమ్మదిగా నడపండి...

సురక్షితంగా గమ్యం చేరుకోండి

ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట నవంబర్ 12 : వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరు గుతున్న నేపథ్యంలో వాహ నదారులు అప్రమత్తంగా ఉండాలని, వీలైనంతవరకు రాత్రి వేళల్లో, తెల్లవారు జామున ప్రయాణాలను నివారించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం తప్పనిసరైతే వాహనాలను నెమ్మదిగా, జాగ్రత్తగా నడు పుతూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకుసూచించారు. ఇటీవల పొగమంచు కారణంగాచోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో జిల్లా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కార ణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనా లు, పాదచారులు, మలు పులు సరిగా కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నా రు. తక్కువ దూరం మాత్ర మే కనిపించే పరిస్థితుల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీ స్తుందని, అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలు చేయవద్దని సూచించారు.

పొగమంచు సమయంలో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1. పొగమంచు ఉన్న సమయంలో వాహనాలను అతివేగంగా నడపకుండా, నియంత్రిత వేగంతో ప్రయాణించాలి. 2. వాహనాల హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వినియోగించాలి. 3. ముందున్న వాహనానికి తగినంత దూరం పాటించాలి. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం, ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేయడం చేయరాదు. 4. ప్రయాణానికి ముందు వాహనాల బ్రేకులు, హెడ్‌లైట్లు, టెయిల్ లైట్లు, టైర్ల పనితీరును తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి. 5. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు. రహదారిపై పూర్తి అప్రమత్తతతో వాహనం నడపాలి. 6. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. 7. పొగమంచు మరీ ఎక్కువగా ఉండి రహదారి కనిపించని పరిస్థితుల్లో సురక్షితమైన ప్రదేశంలో వాహనాన్ని నిలిపి, పరిస్థితులు అనుకూలించిన తర్వాత ప్రయాణం కొనసాగించాలి. ప్రజల ప్రాణాల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, వాహనదారులు పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తమ ప్రయాణాన్ని సురక్షి తంగా ముగించుకోవాలని, తమ కుటుంబ సభ్యులకు క్షేమంగా చేరుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.


ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు విస్తృ తంగా పని కల్పించాలి.

ఇందిరమ్మ ఇండ్లు, జలసిరి, స్వచ్ఛ భారత్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి.

కలెక్టర్ సిహెచ్. ప్రియాంక

నారాయణపేట నవంబర్ 12 : జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక అధికారులను ఆదేశించా రు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్లు, ప్రగతి, పీఎంఏ వై-జి, ఉపాధి హామీ పనుల్లో కార్మికుల సమీకరణ, జలసిరి, స్వచ్ఛ భారత్ మిషన్, కొత్త జాబ్ కార్డుల నమోదు, చేయూత పింఛన్లు, తాగునీటి సరఫరా, పురపాలక సంఘాల అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే సుమారు 45 నుంచి 50 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత ఏడాది సాధారణ వర్షపాతంతో పోల్చినా గణనీయమైన లోటు ఉందని తెలిపారు. ముఖ్యంగా అక్టోబర్ నెలలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే సుమారు 96 శాతం లోటు నమోదవడం ఆందోళనకరమన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వచ్చే వేసవిలో జిల్లాలోని ఏ గ్రామంలోనూ, ఏ పట్టణంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తాగునీటి సరఫరాపై పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామాల వారీగా నీటి అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, నీటి సరఫరా సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన నిధులను కలెక్టరేట్ నుంచి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, అధికారులు సమస్యలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రజలు బిందెలతో రోడ్లపైకి వచ్చే పరిస్థితి రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉపాధి కోసం వలస వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులన్నింటినీ ప్రస్తుత నిబంధనల ప్రకారం పరిశీలించి, ప్రతి ఆవాసంలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజువారీగా ఎక్కడెక్కడ పనులు ప్రారంభమయ్యాయి, ఎంతమంది కూలీలు హాజరవుతున్నారు అనే వివరాలను ఎంపీడీవోలు సమీక్షించాలని సూచించారు. కూలీల సంఖ్యను పెంచి, వలసలను నివారించేలా అధికారులు క్షేత్రస్థాయిలో చొరవ చూపాలన్నారు. అలాగే జలసిరి పనులకు సంబంధించి కొన్ని మండలాల్లో వారం రోజులుగా కొత్త పనుల ప్రారంభం, గ్రౌండింగ్, పూర్తిలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మరికల్, మద్దూర్, కోస్గి తదితర మండలాల్లో మంజూరైన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ సోక్‌పిట్స్ నిర్మాణంలో కూడా ఉద్కూర్, నర్వ, నారాయణపేట తదితర ప్రాంతాల్లో పురోగతి పెంచాలన్నారు. కృష్ణ మండలంలో పనుల మంజూరు, గ్రౌండింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వచ్చే వారం నాటికి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, ఫైళ్లు సమర్పించి, మంజూరైన పనులన్నీ ప్రారంభించి పురోగతి సాధించాలని ఆదేశించారు. పీఎంఏవై-జి పోర్టల్‌లో అర్హులైన లబ్ధిదారుల జాబ్ కార్డుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల పరిధిలో రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రతిపాదనలను గెజిటెడ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఆదేశించారు. చేయూత పింఛన్ల మంజూరులో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా దివ్యాంగుల పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే ఆమోదించాలని స్పష్టం చేశారు. వినికిడి లోపం, శారీరక వైకల్యం, ఇతర అనుమానాస్పద కేసుల విషయంలో అవసరమైతే సంబంధిత వైద్య నిపుణుల ద్వారా పునఃపరిశీలన చేయించాలని సూచించారు. 360 డిగ్రీల పరిశీలనలో వచ్చిన వివరాలను ఆధారంగా తీసుకొని ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా ధ్రువీకరించాలని, అనుమానం ఉన్న కేసులను తొందరపడి ఆమోదించకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) పనులపై త్వరలో ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సంబంధిత డేటా ధ్రువీకరణ తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని ఆదేశించారు. రానున్న వారం రోజుల్లో పనితీరులో స్పష్టమైన మెరుగుదల కనిపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశ నిర్మాణాల పూర్తిలో జిల్లా వెనుకబడకుండా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, నిర్మాణాలు వివిధ దశల్లో నిలిచిపోకుండా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రతిపాదనల పరిశీలనను కూడా నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన సేవలను అందించాలని, వచ్చే వారం నాటికి ప్రతి అంశంలోనూ స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డివో వెంకట్ రాములు, జెడ్పీ డిప్యూటీ సీ ఈ వో సుజాత, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్,మిషన్ భగీరథ ఈ ఈ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఉపాధి హామీ కూలీలకు దిశానిర్దేశం.

వి బి జి ఆర్ ఏ ఎం జి పథకాన్ని సద్వినియోగం చేసుకొని

-- నీటిని వృథా చేయొద్దు.

రానున్న రోజుల్లో ఏలినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం.. తాగు, సాగునీటిని పొదుపుగా వినియోగించాలి-

ఎంపీడీవో గాలి యాదయ్య.



తీసుకోవాలి

తలకొండపల్లి, నవంబర్ 12, (లోకల్ గైడ్) : కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు అధికారులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వీబీజీరాంజీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామానికి ఉపయోగపడే పనులను చేపట్టాలని అధికారులు సూచించారు. కూలీలు క్రమం తప్పకుండా ఉపాధి హామీ పనులకు హాజరై, ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ గాలి యాదయ్య కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గాలి యాదయ్య మాట్లాడుతూ.. కూలీలు కష్టపడి పనిచేసి సంపాదించిన ఆదాయాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా కొంత మొత్తాన్ని భవిష్యత్ అవసరాల కోసం పొదుపు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పిల్లల చదువులు, వైద్యం తదితర ఖర్చులు పెరుగుతున్నందున ప్రతి కుటుంబం ఆర్థికంగా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ కష్టపడి పనిచేస్తే కుటుంబానికి మెరుగైన ఆదాయం సమకూరుతుందని, అందులో కొంత మొత్తాన్ని పిల్లల చదువులు, వైద్యం, అత్యవసర అవసరాల కోసం దాచుకోవాలని సూచించారు.

వి బి జి ఆర్ ఏ ఎం జి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో లభిస్తున్న ఉపాధి అవకాశాలను కూలీలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఎంపీడీఓ తెలిపారు. ఉపాధి హామీ పనులకు ఉదయాన్నే హాజరై నిర్దేశిత సమయంలో పనులను పూర్తి చేయడంతో పాటు పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. గ్రామానికి దీర్ఘకాలికంగా ఉపయోగపడే పనులను గుర్తించి చేపట్టడం ద్వారా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

నీటిని వృథా చేయొద్దు.. ముందస్తు జాగ్రత్తలు

రానున్న రోజుల్లో ఏలినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున నీటి వనరుల విషయంలో ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ గాలి యాదయ్య సూచించారు. తాగునీరు, సాగునీటిని ఏమాత్రం వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని అన్నారు. భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే ప్రతి కుటుంబం నీటి వినియోగంపై బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నీరు వృథా చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు.. ప్రతి చుక్కను పొదుపు చేస్తేనే రాబోయే తరాలకు నీటి భద్రత ఉంటుంది" అని ఎంపీడీఓ గాలి యాదయ్య పేర్కొన్నారు. వ్యవసాయంలో కూడా అందుబాటులో ఉన్న సాగునీటిని పొదుపుగా వినియోగిస్తూ, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు.

పెన్షన్ లబ్ధిదారులకు శుభవార్త

ఇటీవల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు కూడా అధికారులు శుభవార్త తెలిపారు. భర్తను కోల్పోయిన మహిళలు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు సంబంధించిన పెన్షన్ దరఖాస్తులు మంజూరైనట్లు తెలిపారు. సంబంధిత ప్రక్రియను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెన్షన్‌కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించాలని సూచించారు. గ్రామ కార్యదర్శి, సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సమస్యలను తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పనులకు కొత్తగా పేర్లు నమోదు చేసుకోవాలనుకునే వారు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.

పిల్లల భవిష్యత్తుకు విద్యే పునాది

కూలీలు తమ సంపాదనలో కొంత మొత్తాన్ని పిల్లల చదువుల కోసం కేటాయించాలని అధికారులు సూచించారు. తల్లిదండ్రులు ఎదుర్కొన్న కష్టాలను తమ పిల్లలు ఎదుర్కోకుండా ఉండాలంటే విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. "మీరు మారితే మీ కుటుంబం మారుతుంది.. మీ పిల్లలు మారితే భవిష్యత్ తరాలు మారుతాయి" అని పేర్కొంటూ పిల్లలను ఉన్నతంగా చదివించాలని కోరారు. గ్రామ సంఘం సమావేశాన్ని ప్రతి నెల నిర్వహించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి పనిచేసి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని ఎంపీడీఓ గాలి యాదయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ జోగు రమణమ్మ సత్యనారాయణ, వార్డు సభ్యుడు అర్జునయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బుడుమ జయమ్మ, పరుశరాములు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన నాయకులు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : బిఆర్ఎస్ నాయకుడు ఖలీం కు ఇటీవల హైదరాబాద్ లో వైద్యులు గొంతు ఆపరేషన్ చేసి పెద్ద కంతిని తొలగించారు. ఆపరేషన్ తర్వాత ఇంటికి వచ్చిన ఆయనను చెన్నూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ గురువారం ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆయనకు తాము ఉన్నామని ధైర్యం చెప్పారు. ఆయన వెంట నాయకులు వేముల వెంకన్న,సత్యనారాయణ,మూర్తి,కరుణాకర్,అరుణ్ రిషి,బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

వైస్ ఛాన్స్ లర్ ను పదవినుంచి తప్పించి విచారణ చేపట్టాలి: మేడి రమేష్ విద్యుత్ ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ సంఘం సెక్రటరీ జనరల్



రాజేంద్ర నగర్, నవంబర్ 12, (లోకల్ గైడ్) : రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పారదర్శకంగా ముందుకు తీసుకు వెళ్తున్న ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చే విధంగా వ్యవహరించిన అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసిని పదవి నుంచి వెంటనే తప్పించాలని విద్యుత్ ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ సంఘం సెక్రటరీ జనరల్ మేడి రమేష్ అన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వీసి పదవి నుంచి తప్పిస్తేనే నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతుందన్నారు. అయన పదవీలో ఉంటే అధికార యంత్రాంగాన్ని, పోలీసు వ్యవస్థని అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉందన్నారు. గురువారం వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ధర్నా చౌక్ వద్ద శాంతియుతంగా ధర్నా చేస్తున్న బాధితురాలు (అసిస్టెంట్ ప్రొఫెసర్) కు మద్దతుగా విద్యార్థులు, విద్యార్థులు చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాధితురాలికి సంఘీభావం ప్రకటించి విద్యార్థులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో యూనివర్సిటీల మంచి మొదలు పాఠశాల స్థాయి వరకు ఎంతో పారదర్శక తతో కూడిన పాలను కొనసాగిస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి విచారణకు పూర్తి స్థాయిలో సహకరించాలని, వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారన్న అనుమానాలకు తావు లేకుండా ఆ పదవి నుంచి తప్పుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంచి వాతావరణం నెలకొనాలన్నారు. ఈ కార్యక్రమంలో టాసా అధ్యక్షుడు పవన్ చంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సౌజన్య, ఉపాధ్యక్షుడు కమలాకర్, సహాయ కార్యదర్శి పరమేష్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.జయరాం, గౌరవ అధ్యక్షుడు రాజు, విద్యార్థి నాయకుడు రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి దూడలే రేపటి పాడి పశువులు

మేలు జాతి దూడల ప్రదర్శన .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : పశు సంవర్ధక శాఖ, నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నల్లగొండ మండలంలోని పానగల్లు గ్రామంలో మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు మరియు తెలంగాణ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ బి. సుబ్బారాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి. సుబ్బారాయుడు మాట్లాడుతూ, రైతులందరూ తమ పశువులకు లింగ నిర్ధారిత వీర్యాన్ని (రావఞ ాశీ్తీవస ావఎవఅ) వినియోగించి కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా అధిక సంఖ్యలో ఆడదూడలను పొందాలని సూచించారు. నేటి ఆడదూడలే రేపటి పాడి పశువులు కాబట్టి వాటి సంరక్షణకు రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. దూడలు పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించాలని, ఎదుగుదలకు అవసరమైన కాల్షియం టానిక్‌లను అందించాలని విలువైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి.వి. రమేష్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రైతులు తమ పశువులకు అవసరమైన పచ్చి మరియు ఎండు పశుగ్రాసాన్ని విరివిగా సాగు చేసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్యం, ఉత్పాదకతను కాపాడుకోవడంలో పశుగ్రాసం మరియు దూడల పెంపకం కీలకమని తెలిపారు.తదుపరి జిల్లా పశు సంవర్ధక అధికారి కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు,గోపాల మిత్రులుతో సమీక్షా సమావేశం నిర్వహించి ఎల్నినో పరిస్థితులలో తీసుకోవలసిన చర్యలు గురించి దిశ నిర్దేశం చేశారు.ఈ ప్రదర్శనలో 50 ముర్రా జాతి గేదె దూడలు, 10 మేలు జాతి ఆవు దూడలు కలిపి మొత్తం 60 దూడలను ప్రదర్శించారు.ప్రదర్శనలో పాల్గొన్న అన్ని దూడలకు నట్టల నివారణ మందులు, బలవర్ధక కాల్షియం టానిక్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగరాజు, సహాయ సంచాలకులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, గోపాల మిత్రులు పాల్గొన్నారు

జీకేఎస్ హాస్పిటల్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన.. మారబోయిన రవి యాదవ్

-ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి.. డాక్టర్ కుమార్‌కు శుభాకాంక్షలు

-తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు



సైబరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి బి.ఎన్.చంద్ర): గచ్చిబౌలి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన జీకేఎస్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. గచ్చిబౌలిలోని స్ట్రీట్ నంబర్ 3లో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ కుమార్ ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన మారబోయిన రవి యాదవ్ జీకేఎస్ హాస్పిటల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి, అక్కడ అందుబాటులో ఉండనున్న వైద్య సదుపాయాలు, ప్రజలకు అందించనున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ కుమార్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నేటి రోజుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఆసుపత్రి యాజమాన్యం కృషి చేయాలని ఆకాంక్షించారు. రోగులకు నాణ్యమైన చికిత్సతో పాటు మెరుగైన వైద్య సదుపాయాలు, సకాలంలో సేవలు అందించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. జీకేఎస్ హాస్పిటల్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించి, గచ్చిబౌలి పరిసర ప్రాంతాలతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే కేంద్రంగా ఎదగాలని మారబోయిన రవి యాదవ్ ఆకాంక్షించారు. ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థుల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం కాసిపేట మండలంలోని ప్రాంతాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి,నాణ్యమైన విద్య,మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని తెలిపారు.పాఠశాలలకు అవసరమైన బెడ్స్ ఇంకా అందుబాటులోకి రాలేదని గుర్తించి,సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే బెడ్స్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన పరుపులతో పాటు బెడ్స్ త్వరగా ఏర్పాటు చేయాలని తెలిపారు.విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించాలని,వంటశాల,భోజనశాలను పరిశుభ్రంగా నిర్వహించాలని అవసరమైన అన్ని వసతులు సమకూర్చుకోవాలని సూచించారు.మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే ప్రక్రియను నాయబ్ తహసిల్దార్ అంజయ్యతో కలిసి పరిశీలించి,సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.రీ సర్వే సిబ్బంది ఉదయం వేళల్లోనే క్షేత్రస్థాయికి చేరుకొని పనులు ప్రారంభిస్తే ఎక్కువ భూమిని సర్వే చేయడానికి అవకాశం ఉంటుందని,తద్వారా పనులు త్వరగా పూర్తవుతాయని తెలిపారు.సర్వే సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని తహసిల్దార్లకు సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోను అక్రమ భూ ఆక్రమణలకు అవకాశం కల్పించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.దేవాపూర్ గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు.వంటశాలను తనిఖీ చేసి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడంపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని తరగతి గదులు,వసతి గదులు,ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సదుపాయాలు కల్పించాలని,సెలవుల అనంతరం విద్యార్థులందరు తిరిగి పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి మండలాల తహసిల్దార్లతో భూ రీ సర్వే,జిఓ నంబర్ 59,76 అమలు భూభారతి డిజిటల్ ప్రక్రియ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత దరఖాస్తులు,సర్వే పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.సింగరేణి ప్రాంతానికి సంబంధించిన భూ సమస్యలు,జిఓ 76క్రింద చేపట్టవలసిన చర్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.భూ రీ సర్వే పనులు వేగంగా పూర్తయ్యేలా తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని,సర్వే సిబ్బంది ఉదయాన్నే గ్రామాలకు చేరుకొని పనులు ప్రారంభించేలా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు కృష్ణ,రాంచెందర్,జ్యోత్స్న సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ మేరకు రూ.1,20,000 (ఒక లక్ష ఇరవై వేల) ఆర్థిక సహాయం అందజేసిన




సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.లోకల్ గైడ్, నవంబర్ : పట్టణంలో దుర్గామాత మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన దేవీ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవ వేడుకల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ.1,20,000 (ఒక లక్ష ఇరవై వేల రూపాయలు) చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. నిమజ్జనోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన ఎల్ ఈ డి ట్రస్, డీజే, లైటింగ్ ఏర్పాట్ల కోసం ఈ ఆర్థిక సహకారం అందిస్తానని ఉత్సవాల సందర్భంగా హామీ ఇచ్చారు. ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన అనంతరం ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహకారం అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి దుర్గామాత మిత్రమండలి సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మిత్రమండలి అధ్యక్షులు కరుణాకర్,సభ్యులు రవీందర్ రెడ్డి, అశోక్ రెడ్డి లతో పాటు ఫౌండేషన్ సభ్యులు రమేష్,రఘు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ధిక్కరణకు పాల్పడిన ముగ్గురు రిజిస్ట్రేషన్ అధికారులకు జైలు శిక్ష

బాచుపల్లి భూ వివాదంలో హైకోర్టు కీలక తీర్పు..

ఏడీఆర్ ఎస్టేట్స్ ఎండీకి కూడా జరిమానా



హైదరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : కోర్టు మధ్యంతర ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తూ రిజిస్ట్రేషన్లు కొనసాగించిన ముగ్గురు రిజిస్ట్రేషన్ అధికారులకు తెలంగాణ హైకోర్టు జైలు శిక్ష విధించింది. బాచుపల్లి భూ వివాదానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. అధికారులతో పాటు ఏడీఆర్ ఎస్టేట్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు కూడా రూ.2 వేల చొప్పున జరిమానా విధించింది. బాచుపల్లి సర్వే నంబర్ 140లోని భూమికి సంబంధించి 2023లో హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను ఉల్లంఘించి రిజిస్ట్రేషన్లు చేశారంటూ ఏపీకి చెందిన చలసాని కల్యాణి లీల కోర్టును ఆశ్రయించారు. వివాదాస్పద భూమికి సంబంధించిన కొనుగోలు పత్రాన్ని ఎన్కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) నుంచి తొలగించాలంటూ ఏడీఆర్ ఎస్టేట్స్ చేసిన అభ్యర్థనపై సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను ఆమె సవాలు చేశారు. అనంతరం డివిజన్ బెంచ్ 2023లో ఆ ఉత్తర్వుల అమలును నిలిపివేసి, 2025లో అప్పీలును అనుమతిస్తూ సింగిల్ జడ్జి ఉత్తర్వులను రద్దు చేసింది. అయినప్పటికీ రిజిస్ట్రేషన్లు కొనసాగించడాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. మధ్యంతర ఉత్తర్వుల కాపీ అందిన తర్వాత కూడా వి.అశోక్ రిజిస్ట్రేషన్లు చేయగా, ఉత్తర్వులు రద్దయిన అనంతరం పి.శ్రీను నాలుగు రిజిస్ట్రేషన్లు చేసినట్లు గుర్తించింది. కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన పి.మధుబాబు కూడా రిజిస్ట్రేషన్లు కొనసాగించినట్లు పేర్కొంది. ఒకే కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు కోర్టు ఆదేశాలు తెలియవనడం సమర్థనీయం కాదని, ఉద్దేశపూర్వకంగానే ఉత్తర్వులను ఉల్లంఘించినట్లు స్పష్టం చేసింది. అయితే అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాలపాటు నిలిపివేసింది. ఈ కేసులో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, జిల్లా రిజిస్ట్రార్లపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను కొట్టివేసింది. న్యాయస్థానాల ఆదేశాలను ప్రభుత్వ అధికారులు తప్పనిసరిగా గౌరవించాలనే అంశాన్ని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది.

విద్యార్థుల పరీక్షా కేంద్రం వెంకటాపురంలోనే ఏర్పాటు చేయాలి

60 కిలోమీటర్ల ప్రయాణ భారాన్ని తగ్గించాలి.. కనగాల చైతన్య డిమాండ్



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : చర్ల మండలంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు భద్రాచలంలో పరీక్షా కేంద్రం కేటాయించడంతో రోజూ సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కనగాల చైతన్య ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చర్లకు సమీపంలోని వెంకటాపురం డిగ్రీ కళాశాలను పరీక్షా కేంద్రంగా కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు చర్లలో వారిని కలిసిన కనగాల చైతన్య, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. భద్రాచలం వెళ్లేందుకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడం, రహదారులు అధ్వానంగా ఉండటంతో సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవడం ఇబ్బందిగా మారిందని విద్యార్థులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిరోజూ ప్రయాణ ఖర్చులు భరించలేక పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన కనగాల చైతన్య కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారితో ఫోన్‌లో మాట్లాడి విద్యార్థుల సమస్యలను వివరించారు. చర్ల విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని వెంకటాపురం డిగ్రీ కళాశాలను పరీక్షా కేంద్రంగా కేటాయించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యూనివర్సిటీ అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమస్య పరిష్కారమయ్యే వరకు వారికి అండగా ఉంటానని కనగాల చైతన్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణపై యువతకు నిత్యం అవగాహన కల్పించాలి అదనపు ఎస్పీ : లక్ష్మీనారాయణ





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఆలేరు నవంబర్ 12 (లోకల్ గైడ్) : రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ, మంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు లోని దినేష్ గార్డెన్స్ లొ గురువారం నిర్వహించిన విద్యార్థి యువ సమ్మేళనంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ చెక్రోలు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ బెదిరింపుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా యాదాద్రి డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, గుట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ యువతకు తమ సందేశాన్ని అందించారు. ఆలేరు ఎస్‌హెచ్ఓ ఉదయ్ కిరణ్, ఎస్ఐ వినయ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులు, యువతకు సైబర్ నేరాల పద్ధతులు, వాటి నివారణ చర్యలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పులిపలుకుల మహేష్ గౌడ్, మంగా ఫౌండేషన్ చైర్మన్ మంగా నర్సింహులు, బబ్బూరి పోశెట్టి, మంగా అరవింద్‌తో పాటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ఆలేరు పట్టణ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహేష్, మంగ నర్సింహులు లను అదనపు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

సింధు కళాశాలలో సంబరాల సందడి.

ఘనంగా సింధుస్ యూఫోరియా--2026 వేడుకలు.

నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికిన కళాశాల యాజమాన్యం.

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



లోకల్ గైడ్ /తాండూరు : తాండూరు పట్టణంలోని సింధు డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ గురువారం "సింధుస్ యూఫోరియా--2026" పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తులసి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడిగా సాగాయి. కళాశాల వ్యవస్థాపకులు, అధ్యక్షులు వి. రంగారావు, ప్రిన్సిపాల్ ఎస్. విజయదేవి, వైస్ ప్రిన్సిపాల్ పి. అమరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా కళాశాలలో చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం అధ్యక్షులు వి. రంగారావు మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాల్లోనూ విద్యార్థులు రాణించాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఎస్. విజయదేవి మాట్లాడుతూ.... విద్యార్థి జీవితంలో కళాశాల దశ ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. విద్యతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలని, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ పి. అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి సరైన మార్గంలో అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యాలు, పాటలు, నాటికలు, వినోద కార్యక్రమాలతో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి సభికులను ఆకట్టుకున్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ వారితో ఆనందాన్ని పంచుకున్నారు. దీంతో కార్యక్రమ ప్రాంగణమంతా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ వేడుకలు విద్యార్థుల మధ్య స్నేహభావం, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంతో పాటు కళాశాల పట్ల అనుబంధాన్ని మరింత బలోపేతం చేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు వి. రంగారావు, ప్రిన్సిపాల్ ఎస్. విజయదేవి, వైస్ ప్రిన్సిపాల్ పి. అమరేందర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులతో పాటు ప్రథమ సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే ఎ143 జాతీయ మరియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నామినేషన్లు వేసిన వికారాబాద్ జర్నలిస్టులు..



లోకల్ గైడ్, వికారాబాద్ : టియుడబ్ల్యూజే ఎ 143 జాతీయ మరియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యత్వం కోసం వికారాబాద్ జర్నలిస్టులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం హైదరాబాదులో ఎన్నికల అధికారి, సీనియర్ జర్నలిస్ట్ బుచన్నకు తమ నామినేషన్ పత్రాలు అందచేశారు. జాతీయ కౌన్సిల్ సభ్యత్వం కోసం సీనియర్ జర్నలిస్టులు సయ్యద్ ఆసిఫ్ హుస్సేన్,జి నర్సిములు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యత్వం కోసం సీనియర్ బస్వరాజ్,సయ్యద్ జావీద్,సాతాని నర్సింహా లు బరిలో నిలిచారు. తమపై నమ్మకంతో కౌన్సిల్ సభ్యత్వం కోసం అవకాశం కల్పించిన యూనియన్ పెద్దలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, రాష్ట్ర కోశాధికారి యోగానంద, జాతీయ కార్యవర్గ సభ్యులు భాస్కర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతి నాయక్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం రవీందర్,ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్ చారి,కోశాధికారి బొబ్బిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

పోలీసు స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్‌కు శ్రీమంతం

కుటుంబ సభ్యుల్లా దీవించిన పోలీసులు



నారాయణపేట నవంబర్ 12 : నిత్యం విధి నిర్వహ ణలో నిమగ్నమై ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమించే పోలీసుల జీవితా ల్లో కుటుంబానికి, వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించడం ఎంతో అరుదు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిళ్లు, సవాళ్ల మధ్య పోలీస్ సిబ్బంది ఒకరికొకరు కుటుంబ సభ్యుల్లా అండగా నిలుస్తూ ఆప్యాయతను పంచు కుంటారనే దానికి నారాయ ణపేట పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ శిరీష ప్రస్తుతం ఏడు నెలల గర్భి ణిగా ఉన్నారు. ఈ సంద ర్భంగా గురువారం పోలీస్ స్టేషన్‌లో ఆమెకు శ్రీమంతం వేడుకను ఘనంగా నిర్వ హించారు. సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళా ఎస్ఐ గాయత్రి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బం ది కలిసి సంప్రదాయ బద్ధంగా శ్రీమంతం వేడు కను నిర్వహించి ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శిరీషకు చీర, పూలు, పండ్లు అంద జేసి కుటుంబ సభ్యుల మాదిరిగా ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో ఎల్ల ప్పుడూ బిజీగా ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ సహోద్యోగి జీవితంలో ఎంతో ప్రత్యేక మైన ఈ సందర్భాన్ని గుర్తించి శ్రీమంతం వేడు కను నిర్వహించడం పోలీస్ శాఖలోని ఆత్మీయత, ఐక్యత, పరస్పర సహకా రానికి నిదర్శనంగా నిలిచిం ది.తనకు పోలీస్ స్టేషన్‌లోని ఉన్నతాధికా రులు, సహచర సిబ్బంది కుటుంబ సభ్యుల్లా అండగా నిలిచి, తన శ్రీమంతం వేడుకను ఇంత ఘనంగా నిర్వహించడం వల్ల మహిళా కానిస్టేబుల్ శిరీష ఆనందం వ్యక్తం చేస్తూ పోలీస్ అధికారు లకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సాహిత్య జ్ఞానానికే పీఠమైన మహాకవి గుంటూరు శేషేంద్రశర్మ

శేషేంద్ర కవిత్వం ప్రాగ్పశ్చిమ సంగమం–హైదరాబాద్ విశ్వవిద్యాలయం

ఉపకులపతి ఆచార్య జొన్నలగడ్డ అనురాధ



సైబరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం గుంటూరు శేషేంద్రశర్మ స్మారకోపన్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జొన్నలగడ్డ అనురాధ మాట్లాడుతూ..మహాకవి గుంటూరు శేషేంద్రశర్మ సాహిత్య జ్ఞానానికే పీఠమైనవారని కొనియాడారు. జ్ఞానపీఠ పురస్కారం లభించకపోవడం కొంత నిర్వేదం కలిగించినప్పటికీ, నోబెల్ బహుమతికి నామినేట్ అయిన అరుదైన భారతీయ సాహితీవేత్తగా ఆయన ప్రత్యేకతను చాటుకున్నారని ప్రశంసించారు. ఇలాంటి స్మారక కార్యక్రమాలు విద్యార్థుల్లో సాహిత్య జిజ్ఞాస, స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శేషేంద్రశర్మ సతీమణి శ్రీమతి ఇందిరాదేవి ధన్‌రాజ్ గిరి ఔదార్యాన్ని అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ.. శేషేంద్రశర్మ సాహిత్యం ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాల సంగమమని, సంస్కృత పాండిత్యం, ఆధునిక సాహిత్య ధోరణులు ఆయన కవిత్వంలో ప్రతిబింబించాయని అన్నారు. ముఖ్య వక్త ఏ.పి.కాలేజ్ ఆఫ్ జర్నలిజం ప్రిన్సిపాల్, కవి సతీష్ చందర్ శేషేంద్రశర్మ విమర్శనాత్మక దృక్పథం, వచన కవిత్వ స్వరూపం, భావచిత్రాలు, ప్రతీకలు, అంతర్లీన లయ, సంగీతాత్మకతను వివరించారు. ఆచార్య పెన్నా మధుసూదన్ శేషేంద్ర కవిత్వంపై సంస్కృత సాహిత్య ప్రభావాన్ని విశ్లేషించగా, డాక్టర్ బి.ప్రసాదమూర్తి ఆయన వినూత్న వాక్య నిర్మాణం, పద ప్రయోగాలు, భావప్రధానమైన కవిత్వం గురించి వివరించారు. డాక్టర్ పి. విజయకుమార్ స్వాగతం పలుకగా, డాక్టర్ బాశెట్టి లత వందన సమర్పణ చేశారు. ఎం.ఏ. విద్యార్థులు శ్యామల, నీహారిక శేషేంద్రశర్మ రచించిన సినీగీతం, పద్యాలను ఆలపించి సభికులను అలరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు, ఆచార్య గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య పి. వారిజారాణి, ఆచార్య వి.త్రివేణి, ఆచార్య భూక్యా తిరుపతి, డాక్టర్ బి.భుజంగరెడ్డి, డాక్టర్ డి.విజయకుమారి, ఇతర విభాగాల అధ్యాపకులు, సాహితీ సహృదయులు రాజేశ్వరి, గౌరీ, అధ్యాపకేతర సిబ్బంది రామకృష్ణ, పరిశోధకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మరణాలను లేని జిల్లాగా రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దాలి

– రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి (డి ఆర్ ఓ) శారదాదేవి.

రవాణా శాఖ ఆధ్వర్యంలో జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్స్ (జడ్ ఎఫ్ డి)పై ఒకరోజు అవగాహన కార్యక్రమం.





రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): రోడ్డు ప్రమాదాలను తగ్గించి, రోడ్డు ప్రమాద మరణాలు లేని జిల్లాగా రంగారెడ్డి జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) శారదాదేవి పిలుపునిచ్చారు.గురువారం రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సేవ్‌లైఫ్ ఫౌండేషన్ సహకారంతో జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్స్ కార్యక్రమంపై ఒకరోజు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం ప్రతి శాఖ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా వాహనదారులు సైతం ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న అంశాల గుర్తింపు, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) గుర్తింపు, రహదారుల మౌలిక సదుపాయాల మెరుగుదల, రోడ్డు భద్రతా ప్రమాణాల అమలు, ప్రమాద బాధితులకు సత్వర వైద్య సహాయం అందించే అత్యవసర స్పందన వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను శాస్త్రీయంగా విశ్లేషించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని కార్యక్రమంలో వివరించారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రమాదాల తీవ్రతను తగ్గించే చర్యలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని అధికారులు నొక్కిచెప్పారు. రంగారెడ్డి జిల్లాను జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్‌గా తీర్చిదిద్దడం ద్వారా విలువైన మానవ ప్రాణాలను కాపాడటమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు అన్ని సంబంధిత శాఖలు సమష్టి బాధ్యతతో పనిచేయాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ అఫ్రీన్ సిద్ధిఖీ, జిల్లా రవాణా అధికారి కె. వాసుదేవరావు, రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రణేష్, రోడ్ సేఫ్టీ కన్సల్టెంట్ ధన్‌రాజ్ గౌడ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సాయి శ్రుతి, బి. స్వాతి, ఎం. రాఘవులు, పోలీస్ శాఖ, రోడ్లు, భవనాల శాఖ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న అం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీనియర్ కాంగ్రెస్ నేత మొగళ్లపు చెన్నకేశవరావు భేటీ

ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహం, అశ్వారావుపేట పార్టీ బలోపేతంపై సుదీర్ఘ చర్చ

నియోజకవర్గ అభివృద్ధికి, సీనియర్ నేతలకు పూర్తి సహకారం ఉంటుందని ఉప ముఖ్యమంత్రి హామీ



లోకల్ గైడ్ : అశ్వారావుపేట : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో అశ్వారావుపేట నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత, అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం మరియు ప్రాంతీయ అభివృద్ధి అంశాలపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది.

కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన ధీశాలి

అశ్వారావుపేట నియోజకవర్గంలో మొగళ్లపు చెన్నకేశవరావు నిఖార్సయిన కాంగ్రెస్ వాదిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరంగా ఉన్న పదేళ్ల కష్టకాలంలో, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఆర్థిక, రాజకీయ ఇబ్బందులు చుట్టుముట్టినా ఆయన పార్టీ జెండాను వీడలేదు. అధిష్టానం ఇచ్చిన ప్రతి పిలుపును నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రతి ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

సీనియర్లకు తగిన గుర్తింపు కోరుతూ

దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న పాత, సీనియర్ కాంగ్రెస్ నాయకులను విస్మరిస్తున్న పరిస్థితులు ఎదురైనప్పటికీ, చెన్నకేశవరావు ఏనాడూ పార్టీ గీత దాటకుండా క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని క్షేత్రస్థాయి రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు.

డిప్యూటీ సీఎం సానుకూల స్పందన

చెన్నకేశవరావు వివరించిన అంశాలను సావధానంగా విన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. పార్టీ కోసం కష్టపడిన నిజమైన కార్యకర్తలు, సీనియర్ నాయకులకు అన్యాయం జరగదని భరోసా ఇచ్చారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అశ్వారావుపేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, పార్టీ బలోపేతానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు.

సగరులను బిసి ఎ లో చేర్చాలి

బిసి కమిషన్ ముందు సగర సంఘం నాయకుల మొర

వాస్తవ పరిస్థితుల పై అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి





లోకల్ గైడ్ హైదరాబాద్ : నవంబర్ 12: ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకబాటుకు లోనైన సగరులను బిసి–డి నుంచి ఏ లోకి మార్చాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర నాయకత్వం బిసి కమిషన్ ముందు మొరపెట్టుకుంది. గురువారం ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి ల ముందు హాజరై సగర ఉప్పరుల జీవనస్థితిగతులను విన్నవించారు. తెలంగాణ సగర సంఘం అధ్యకుడు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. సగర ఉప్పరులు కులవృతిపై ఆధారపడి ఎక్కడ నిర్మాణ పని ఉంటే అక్కడికి వెళ్ళి దినసరి కూలీలుగా జీవనం కొనసాగిస్తూ విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ సామాజిక కోణాలలో అతి వెనుకబాటుకు గురయ్యారని తెలిపారు. బిసి డి లో ఉన్న అగ్రకులస్తుల తో చేర్చటం వలన తీవ్ర అన్యాయానికి గురయ్యారని తెలుపుతూ, వాస్తవ పరిస్థితులను సగరుల దైనందిన జీవితాలపై అధ్యయనం చేసి బిసి–ఏ లో చేర్చే విధముగా ప్రభుత్వానికి సూచించాలని సగర సంఘం నాయకులు కోరారు. ఈ విన్నపాన్ని పరిగణలోకి తీసుకున్న బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు మాట్లాడుతూ సగర నాయకులు తెలిపిన విజ్ఞాపనలు వాస్తవానికి దగ్గర ఉన్నాయని, నిర్మాణ రంగంలో వారు అనేక ప్రదేశాలు తిరుగుతూ సంచార జాతులవలె బ్రతుకుతున్నారని అన్నారు. ఒక కుల సంఘాన్ని గ్రూప్ మార్చడం వెనకాల తీవ్రమైన కృషి, సాధ్యసాధ్యాలు పరిగణలోకి తీసుకోవలసి ఉంటుందని అన్నారు. ఈ విషయంపై అధ్యయనం చేసి సగరులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు ఉదయ్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సగర, మోడల ఆంజనేయులు సగర, దిండి శేఖర్ సగర, కమతం వేణుగోపాల్ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ సగర, ప్రచార కార్యదర్శి కోఎటి రాజశేఖర్ సగర, గ్రేటర్ అధ్యక్షులు మోడల మోడల రవి సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు అతినరపు విజయలక్ష్మి సగర, ప్రధాన కార్యదర్శి సూర జయమ్మ సగర, కోశాధికారి అస్కానీ గాయత్రి సగర, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సాగర్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు నరసింహ సగర, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి సగర, నల్గొండ జిల్లా అధ్యక్షులు నేర్లకంటి రవి సగర, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దేవునూరి శ్రీనివాస్ సగర, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్ రాయుడు సగర, యువజన సంఘం నాయకులు కుమార్ సగర, గ్రేటర్ కోశాధికారి ఇంకా మర్క సతీష్ సగర తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ల అరెస్టుతో తీవ్ర ఉద్రిక్తత.

లైంగిక వేధింపులకు పాల్పడిన విసిని వెంటనే పదవి నుంచి తప్పించాలి

– టాసా అసోసియేషన్ నాయకులు, విద్యార్థులు.

మహిళా ప్రొఫెసర్ పై లైంగిక వేదిక పాల్పడిన విసిని సస్పెండ్ చేయాలని ప్రొఫెసర్లు విద్యార్థుల ధర్నా.

మహిళా ప్రొఫెసర్ ని వేధించిన వీసీకి పోలీసుల రక్షణ...

న్యాయం కోసం పోరాడుతున్న ప్రొఫెసర్లను అరెస్ట్ చేసిన పోలీసులు.

పోలీసుల తీరుపై మండిపడుతున్న ప్రజాసంఘాల నాయకులు.

రాజేంద్ర







నగర్ నవంబర్ 12, (లోకల్ గైడ్): మహిళా ప్రొఫెసర్ పై లైంగిక వేధింపులకు పాల్పడిన వీసీ అల్తాఫ్ జానయ్య ను వెంటనే పదవి నుంచి తొలగించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టాసా అసోసియేషన్ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు విద్యార్థులు డిమాండ్ చేశారు. వీసి పై చర్యలు తీసుకోవాలని శాంతియుతంగా యూనివర్సిటీ ప్రాంగణంలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని టాసా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చల్లా సౌజన్య ప్రశ్నించారు. న్యాయం కోసం పోరాడుతున్న మహిళా ప్రొఫెసర్ కు మద్దతు తెలుపుతున్న మహిళా ప్రొఫెసర్లు విద్యార్థులు, ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. మహిళా ప్రొఫెసర్ పై లైంగిక వేధింపులకు పాల్పడిన వీసీని వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన ప్రొఫెసర్లను వివిధ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ లకు తరలించడం అన్యాయం అన్నారు. మహిళా ప్రొఫెసర్లు అని చూడకుండా, మహిళలనే కనీస గౌరవం ఇవ్వకుండా పోలీసులు ఈడ్చుకుంటూ లాకెళ్లడం ఎంత దారుణం అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బీసీ అల్తాఫ్ జానయ్యను సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తున్న ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉద్యోగులు , విద్యార్థులు ఇతర రాజకీయ పార్టీల నాయకులతో కలిపి ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

వచ్చే దీపావళి నాటికి హైదరాబాద్ క్యూర్ (క్యూర్) పరిధిలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణాలు పూర్తి.

రాజేంద్రనగర్‌లో పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 2,21,500 ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో దీపావళి వెలుగులు

– మంత్రి పొంగులేటి.





రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్) : పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్‌దేవ్‌పల్లిలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా, కేటాయింపుల కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 30 వేల మంది ప్రజలు, లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎకరా రూ.250 కోట్ల నుంచి రూ.270 కోట్ల వరకు విలువ చేసే అత్యంత ఖరీదైన భూముల్లో సైతం పేదల కోసం ఇందిరమ్మ టవర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. పేదలను నగరానికి దూరంగా పంపకుండా, వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే అన్ని మౌలిక సదుపాయాలతో ఇళ్లు నిర్మించి అందించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ క్యూర్ (క్యూర్) పరిధిలోని 23 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టామని, వచ్చే దీపావళి నాటికి నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ, కుల, మత వివక్షకు తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. రాజేంద్రనగర్‌లో చిన్నారి చేతుల మీదుగా లక్కీ డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 2,21,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మొదటి విడతలో ఇళ్లను కేటాయించామని, మొదటి విడతలో ఇళ్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రాబోయే రెండు, మూడు, నాలుగు విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ద్వాక్రా మహిళలకు రూ.73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు, 4.50 లక్షల మందికి కొత్త ఆసరా పెన్షన్లు అందిస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఆడబిడ్డలకు చిలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన గృహాలను నిర్మించి అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా నగరానికి దూరంగా కాకుండా, విలువైన భూముల్లోనే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇళ్లు అందిస్తామని, మొదటి విడతలో ఇల్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపడుతూ, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మహేశ్వరం శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, రాజేందర్ నగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, తహశీల్దార్లు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ పారిజాతం, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఆశావర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు ప్రజాప్రభుత్వం సిద్ధం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ

సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం



ఇబ్రహీంపట్నం, నవంబర్ 12 (లోకల్ గైడ్) : ఆశావర్కర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పలు గ్రామాల ఆశావర్కర్లు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, పదోన్నతులు (ప్రమోషన్లు), కనీస వేతనం, డీఏ తదితర అంశాలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. ఆశావర్కర్లు అందిస్తున్న సేవలను ప్రజాప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. రాష్ట్రంలో ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామని, త్వరలోనే ఆశాల సమస్యలు సైతం తప్పకుండా పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు. వీరి డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీఐటీయూ నాయకులు నర్సింహ, వివిధ గ్రామాల ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల అభివృద్ధికి ఎమ్మెల్యే చొరవ చూపాలి!

- తాండూరులో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయం
- ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి
- కొడంగల్‌కు నిధులు తెస్తున్నారు.. తాండూరుకు ఎందుకు కేటాయించరు?
- తాండూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని 8వ వార్డు కౌన్సిలర్ జావేద్ డిమాండ్



లోకల్ గైడ్/తాండూరు : తాండూరు పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ జావేద్ కోరారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోందని, వాటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తేనే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా తాండూరు పట్టణంలో విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని జావేద్ ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కొందరు వాణిజ్య సముదాయాలు నిర్మించుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు తీసుకొస్తున్నారని, అదే సమయంలో పక్కనే ఉన్న తాండూరు పట్టణ అభివృద్ధికి నిధులు ఎందుకు కేటాయించడం లేదని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. తాండూరులో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, రహదారులు, మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు విద్యా సంస్థల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, తాండూరు పట్టణానికి తగిన నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించాలని కౌన్సిలర్ జావేద్ డిమాండ్ చేశారు.

నేటి దూడలే రేపటి పాడి పశువులు

మేలు జాతి దూడల ప్రదర్శన .





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : పశుసంవర్ధక శాఖ, నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నల్లగొండ మండలంలోని పానగల్లు గ్రామంలో మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు మరియు తెలంగాణ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ బి. సుబ్బారాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి. సుబ్బారాయుడు మాట్లాడుతూ, రైతులందరూ తమ పశువులకు లింగ నిర్ధారిత వీర్యాన్ని (ావఞ ాశీతీవన ావఎవఅ) వినియోగించి కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా అధిక సంఖ్యలో ఆడదూడలను పొందాలని సూచించారు. నేటి ఆడదూడలే రేపటి పాడి పశువులు కాబట్టి వాటి సంరక్షణకు రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. దూడలు పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించాలని, ఎదుగుదలకు అవసరమైన కాల్షియం టానిక్‌లను అందించాలని విలువైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి.వి. రమేష్ మాట్లాడుతూ, ఎల్‌ఎన్‌వో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రైతులు తమ పశువులకు అవసరమైన పచ్చి మరియు ఎండు పశుగ్రాసాన్ని విరివిగా సాగు చేసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్యం, ఉత్పాదకతను కాపాడుకోవడంలో పశు గ్రాసం మరియు దూడల పెంపకం కీలకమని తెలిపారు.తదుపరి జిల్లా పశు సంవర్ధక అధికారి కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు,గోపాల మిత్రులుతో సమీక్షా సమావేశం నిర్వహించి ఎల్నినో పరిస్థితులలో తీసుకోవలసిన చర్యలు గురించి దిశ నిర్దేశం చేశారు.ఈ ప్రదర్శనలో 50 ముర్రా జాతి గేదె దూడలు, 10 మేలు జాతి ఆవు దూడలు కలిపి మొత్తం 60 దూడలను ప్రదర్శించారు.ప్రదర్శనలో పాల్గొన్న అన్ని దూడలకు నట్టల నివారణ మందులు, బలవర్ధక కాల్షియం టానిక్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగరాజు, సహాయ సంచాలకులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, గోపాల మిత్రులు పాల్గొన్నారు

కేంద్రప్రభుత్వ పథకాలు, బ్యాంకింగ్ సేవలపై అవగాహన



నారాయణపేట నవంబర్ 12:నారాయణపేట మండ లం శేర్నాపల్లి గ్రామంలో గురువారం కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలపై,బ్యాంకు సేవలపై అవగాహనా కార్య క్రమంనిర్వహించారు..ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించ డంతో పాటు ప్రభుత్వ బ్యాంకింగ్, బీమా పథకా లపై అవగాహన కల్పించేం దుకు ప్రభుత్వం సాచురే షన్ క్యాంపెయిన్ నిర్వహి స్తోందని నాబార్డ్ డిడియం మహేందర్, ఎల్ డి ఎం సురేష్ ఆత్రేయఅన్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతి థిగా వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీ ఆఫ్ ఎల్ కౌన్సిలర్ యం.అనసూయ మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలపై ప్రతిఒక్కరు అవ గాహనా కలిగి ఉండాలన్నా రు.ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, పథకా లలో కొత్తగా నమోదు చేసుకోవడం, బీమా పున రుద్ధరణ వంటి సేవలు పొందాలన్నారు.అలాగే ఖాతాదారులకు ఖ్‌జ, జఖ్‌జ ప్రక్రియ పూర్తి చేయ డం, పెండింగ్‌లో ఉన్న ఖ్‌జ వివరాలను నవీక రించడం, ఇన్‌యాక్టివ్‌గా ఉన్న జన్‌ధన్ ఖాతాలను తిరిగి యాక్టివ్ చేయడం, ఆర్థిక అక్షరాస్యతపై అవ గాహన కల్పించడం, క్లెయిమ్ చేయని డిపాజిట్ల పరిష్కరించుకోవల్లన్నారు. సైబర్ నేరలపట్ల అప్రమ తంగా ఉండాలని,ూఖా ఫైల్స్ లింక్ లపై నొక్కోద్దు, సైబర్ నేరలకు గురైతే టోల్ ఫ్రి నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో రాదీ× బ్యాంకు మేనేజర్ దేవిడ్, సెక్రటరి శైలజ, సర్పంచ్ అనురాధ వెంక టేష్, జఖీూ కౌన్సిలర్ వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్--2026 ఏర్పాట్లకు మరింత వేగం.

స్కిల్ యూనివర్సిటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏర్పాట్లను వివరించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్

మీర్‌ఖాన్‌పేట్‌లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఐఏఎస్, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు

భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, వివిధ శాఖల సమన్వయంపై ఫ్యూచర్ సిటీ పోలీసుల ప్రత్యేక దృష్టి





ఫ్యూచర్ సిటీ నవంబర్ 12: (లోకల్ గైడ్) : ప్రతిష్ఠాత్మక ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 ఏర్పాట్లు మరింత వేగం పుంజుకున్నాయి. ఇందులో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లోని స్కిల్ యూనివర్సిటీ ప్రాంగణాన్ని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, ఐఏఎస్, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు ఉన్నతాధికారులను సదస్సు వేదిక వద్దకు తీసుకెళ్లి, అక్కడ కొనసాగుతున్న ఏర్పాట్లు, పోలీసు భద్రతా ప్రణాళికలను వివరించారు. ఈ సందర్శనలో తెలంగాణ ప్రభుత్వ హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ (డీజీ) శిఖా గోయల్, ఐపీఎస్; మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్, పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, సీనియర్ పోలీసు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రతిష్ఠాత్మక గ్లోబల్ సమ్మిట్ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి భద్రతా ఏర్పాట్లు, పోలీసు సన్నద్ధత, ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. సదస్సుకు హాజరయ్యే ప్రముఖులు, జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధుల భద్రత, వారి రాకపోకలు సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధతతో పాటు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ, వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయంపై పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. డిసెంబర్ 7 నుంచి 9, 2026 వరకు మీర్‌ఖాన్‌పేట్‌లోని స్కిల్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ఉన్నతాధికారుల సందర్శనతో ఏర్పాట్లు మరింత ఊపందుకున్నాయి.ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సు సజావుగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్ పర్యవేక్షణలో ఫ్యూచర్ సిటీ పోలీసులు తమ సన్నద్ధతను మరింత పటిష్టం చేసుకుంటున్నారు.

యానిమేషన్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ : యానిమేషన్ రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని, నేటికీ అపారమైన అవకాశాలు ఉన్నాయని అసోసియేషన్ ఇంటర్నేషనల్ డు ఫిలిం ది అనిమేషన్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు బుగ్గ వీటి రాజశేఖర్ తెలిపారు. రవీంద్ర భారతి లో యానిమేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఎ ఐ) తో యానిమేషన్ రంగానికి వచ్చిన ముప్పు ఏం లేదన్నారు. ఏఐ మనుషులను తగ్గించగలుగుతుందేమో కానీ మన ఆలోచనలను, క్రియేటివిటీని చేయలేదన్నారు. అసోసియేషన్ ఇండియా అధ్యక్షులు సంజయ్ ఖిమేసర మాట్లాడుతూ.. భారతీయ ప్రతిభను ప్రపంచ యానిమేషన్ సమాజంతో అనుసంధానించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సృజనాత్మకత, నైపుణ్యం, సాంకేతికత, విభిన్నంగా కథ చెప్పడం, యానిమేషన్ రంగంలో మహిళల అవకాశాలు వంటి పలు అంశాలపై యానిమేషన్ నిపుణులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇండియా ఉపాధ్యక్షురాలు వినీత బచాని, యానిమేషన్ నిపుణులు క్రాంతి శర్మ, జయంతి మహాపాత్ర, రూపాలి గట్టి, చిత్ర నిర్మాత సిద్ధార్థ మస్కేరి లతోపాటు వివిధ కళాశాలకు చెందిన 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కమిటీల రద్దు: బోయ దేవేందర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 12 (లోకల్ గైడ్) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామ కాంగ్రెస్ కమిటీలను రద్దు చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బోయ దేవేందర్ గురువారం ప్రకటించారు. మండల పరిధిలోని 26 గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ కాంగ్రెస్ కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16 నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీకి నిబద్ధతతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఈద్దుల మస్తాన్ బాబు, ఆందోల్ మైసమ్మ దేవాలయ చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అర్ద వెంకటరెడ్డి, నూతన కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖేత్ బచావో అభియాన్'

కార్యక్రమం(సాగు భూమి సంరక్షణ కార్యక్రమం



కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : నేల ఆరోగ్య పరిరక్షణ, భూసారాన్ని పెంపొందించడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం లక్ష్యంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో 'ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాను శ్రీ మాట్లాడుతూ, రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి భూసార పరీక్షలు చేయించుకొని, వాటి ఫలితాల ఆధారంగా సమతుల్యంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వాడకుండా, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు, నేలలో సేంద్రియ కర్బనం పెంచడం, పంట మార్పిడి పద్ధతులు పాటించడం, నేలలోని పోషకాలను సమతుల్యంగా నిర్వహించడం ద్వారా భూసారాన్నికాపాడుకోవచ్చని తెలిపారు. రైతులు నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, దీర్ఘకాలంలో అధిక దిగుబడులు సాధించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారి శిల్ప మాట్లాడుతూ వరి పంట కోతల అనంతరం పంటల అవశేషాలను తగలబెట్టకూడదని, వాటిని నేలలో కలియ దున్నడం ద్వారా భూసారం, నేలలోని సేంద్రియ పదార్థాలను పెంపొందించుకోవచ్చని తెలపడం జరిగింది. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని మిత్ర పురుగులు మరియు సూక్ష్మజీవులు నశించి పంట దిగుబడి తగ్గుతుందని వివరించడం జరిగింది, ప్రతి సీజన్ ఒకే రకమైన పంట కాకుండా పంటల వైవిధ్యత కి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించడం జరిగింది ఇందులో భాగంగా ముఖ్యంగా కూరగాయలు, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు మరియు ఆరుతడి పంటలు సాగును ప్రోత్సహించుకోవాలని తెలిపారు. రైతుల అవసరానికి మించి రసాయనిక ఎరువులు వాడకుండా సిఫారసు చేసిన మోతాదులోనే ఎరువులను వాడాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి భానుశ్రీ, అన్నారం సర్పంచ్ లత శ్రీనివాస్, ఉప సర్పంచ్ దయానంద్, ఏఈఓ శిల్ప, రైతులు నరేందర్ రెడ్డి, గంగారెడ్డి, తిరుపతి రెడ్డి, కిషన్, నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి, పంగ రాజం, అంబిర్య తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డి గెలుపే లక్ష్యం..

ఉసిరికాయలపల్లి బీఆర్ఎస్ నేత భరోసా!

ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ధారావత్ రాంబాబు.. సింగరేణి మండలంలో బీఆర్ఎస్‌కు యువత, పట్టభద్రుల మద్దతు ఉందని వెల్లడి



కారేపల్లి, నవంబర్ 12 (లోకల్ గైడ్ న్యూస్) : రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధారావత్ రాంబాబు భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ప్రచారం, పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా ధారావత్ రాంబాబు మాట్లాడుతూ సింగరేణి మండల పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి యువత, పట్టభద్రులు, మేధావుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమవుతూ అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నాయని తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ధారావత్ రాంబాబు వంటి సీనియర్ నాయకుల సహకారం, అంకితభావం పార్టీకి ఎంతో బలమని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ పట్టభద్రుల ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు.

వయోజన విద్యాశాఖ జిల్లా ఇంచార్జిగా పురుషోత్తం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా వయోజన విద్యాశాఖ జిల్లా ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన ఎ పురుషోత్తం గురువారం బాధ్య త లు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకం గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు యు ఎల్ ఎల్ ఏ ఎస్ నవ భారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంతో పాటు,ప్రజల్లో విద్య పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానన్నారు.సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్లు ఎ సత్యనారాయణమూర్తి,ఎం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ నుంచి శబరిమలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా నవంబర్ 12 : శబరిమల అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యం వికారాబాద్ బస్ డిపో నుంచి కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు వికారాబాద్ డిపో మేనేజర్ నమ్రత ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం వికారాబాద్ బస్ డిపో ద్వారా వికారాబాద్ ఆర్టిసి బస్టాండ్ లో ప్రత్యేక బస్సులను ముందస్తుగా బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. వికారాబాద్ డిపో పరిధిలోని అయ్యప్ప భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

సురక్షిత, పర్యావరణహిత ప్రజా రవాణా వ్యవస్థే లక్ష్యం

నవంబర్ 26 నుంచి 28 వరకు టీ-హబ్‌లో 'సైబరాబాద్ మూవ్స్' మూడు రోజుల కార్యక్రమం



సైబరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సురక్షితమైన, సమ్మిళితమైన, పర్యావరణహిత, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నగర రవాణా వ్యవస్థను రూపొందించే లక్ష్యంతో 'సైబరాబాద్ మూవ్స్' పేరుతో మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నవంబర్ 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది. సైబరాబాద్‌లో పెరుగుతున్న ఉద్యోగ, నివాస ప్రాంతాల కారణంగా ప్రైవేట్ వాహనాల వినియోగం అధికమై ట్రాఫిక్ రద్దీ, వాయు కాలుష్యం, ప్రయాణ సమయం వృథా వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజా రవాణాను నగర అభివృద్ధికి ప్రధాన ఆధారంగా మార్చడం, మెరుగైన మొబిలిటీ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. "మూడు రోజుల పాటు ప్రత్యేక ప్రదర్శనలు, నిపుణుల చర్చలు" ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా రవాణా నెట్‌వర్క్‌లు, జనాభా, ఉద్యోగ ప్రాంతాలు, పచ్చదనం, నీటి వనరులు, ట్రాఫిక్ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన భారీ మ్యాప్‌లు, డేటా విజువలైజేషన్లు, ఇంటరాక్టివ్ ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. నాయకత్వ చర్చలు, ప్యానెల్ సమావేశాలు, నిపుణుల ప్రసంగాలు, డిబేట్లు, రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే పాఠశాలలు, కళాశాలలు, విద్యార్థులు, పౌరుల నుంచి వచ్చిన వినూత్న ఆలోచనలను 'మొబిలిటీ ఇన్నోవేషన్ ఛాలెంజ్' ద్వారా ప్రదర్శించి ప్రోత్సహించనున్నారు. ఐటీ, ఫార్మా, బహుళజాతి సంస్థల యాజమాన్యాలు, ఉద్యోగులను భాగస్వాములుగా చేస్తూ 'కార్పొరేట్ కమ్యూట్ నడ్జెస్' ద్వారా ప్రజా రవాణా, పర్యావరణహిత ప్రయాణాలను ప్రోత్సహించే విధానాలపై చర్చించనున్నారు. ప్రభుత్వ ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, పట్టణాభివృద్ధి నిపుణులు, విద్యాసంస్థలు, పౌర సమాజ ప్రతినిధులు, విద్యార్థులు, సామాన్య పౌరులు పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా ప్రజా భాగస్వామ్యంతో మెరుగైన నగర రవాణా నిర్ణయాలకు పునాది వేయనున్నారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం 129వ మహాజనసభ



ఖమ్మం, నవంబర్ 12: లోకల్ గైడ్ : బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు బ్యాంకు పి.ఐ.సి కమిటీ చైర్మన్ ఒ జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ టి ఎస్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశ సభనందు 2025-26 సంవత్సర వార్షిక నివేదిక మరియు జరిగిన ఖర్చులు, లాభముల కేటాయింపులు, స్టాట్యూటరీ ఆడిట్ రిపోర్ట్ లను మహాజన సభ్యులందరూ ఆమోదం తెలుపుతూ తీర్మానించారు. అదనపు ఎజెండా గా ప్రవేశపెట్టిన ఏ క్లాస్ సంఘములకు 2025-26 సంవత్సరానికి డివిడెంట్ చెల్లించుటకు మరియు ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇచ్చుటకు, నాబార్డ్ వారు అంబరిల్లా ప్రాజెక్టు లో భాగంగా నూతన సీబీఎస్ పినాకిల్ నకు మైగ్రేషన్ అగుటకు, ఎస్.ఎస్.పి.ఎల్ సహకార సారథి ప్రైవేట్ లిమిటెడ్ కు నాబార్డ్ వారిచే అగ్రిమెంట్ చేసుకొనుటకు చర్చించి ఆమోదించబడ్డాయి. సమావేశంలో మోటాపురం సంఘ అధ్యక్షులు శ్రీ భాగం హేమంతరావు గారు మాట్లాడుతూ ఎలినో కారణంగా వర్షాలు లేక రైతులు నష్టపోయిన కారణంగా వ్యవసాయ రుణములకు వడ్డీ రాయితీ కేంద్ర ప్రభుత్వం 3% ఇస్తున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 4% ఇచ్చి రైతులని ఆదుకోవాలని కోరుతూ ఇట్టి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధ్యక్షుల వారిని కోరారు. వివిధ సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్ష లేమి కారణంగా రైతుల రుణాలకు మారిటోరియం ప్రకటించాలని కోరారు, సంఘముల ద్వారా పామ్ ఆయిల్ కలెక్షన్ సెంటర్స్ ప్రారంభించాలని, సంఘమునందు సోలార్ ప్లాంట్లను స్థాపించి సంఘమునకు విద్యుత్తు వ్యాపార అవకాశం వస్తుందని, ప్రభుత్వము దాన్యం కొనుగోలు నకు సరైన మద్దతు ధర ఇస్తే రైతులను దళారుల నుంచి కాపాడి, వారి ఆదాయాన్ని పెంచినట్లు అవుతుందని కోరారు. మత్స్య సహకార సంఘముల అధ్యక్షులు శ్రీ మామిడి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ మత్స్యకారులు కూడా ఈ సంవత్సరం వారి జీవనోపాధిని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని మత్స్యకారులను కూడా గుర్తించి ప్రభుత్వం వారికి కూడా ఆర్థిక సహాయం అందించాలని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు సమావేశమునకు సంఘ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి డిమాండ్లను, అభ్యర్థనలను బ్యాంకు చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు, సంఘ అధ్యక్షులు బేతుపల్లి చెరువు నందు జరిగిన రెస్క్యూ ఆపరేషన్ లో జిల్లా కలెక్టర్ గారి పనితీరుని అభినందించారు, ఖమ్మం జిల్లా మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు వ్యవసాయ శాఖ మంత్రి గా ఉండడం వారి సారథ్యంలో మనందరం పనిచేయడం చాలా సంతోషకరమని తెలుపుతూ మంత్రిగారు పామ్ ఆయిల్ సాగు రైతులకి ఎంతో ఉపయోగకరమని వారి భవిష్యత్తుకు మేలు జరుగుతుందని తెలియపరుస్తూ రైతులకు అడుగడుగున అండగా ఉంటూ ఎంతో తోడ్పాటున ఇవ్వడం మనందరి అదృష్టంగా భావించాలని వ్యక్తపరిచారు. బ్యాంకు పి ఐ సి అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ అధ్యక్షుల వారి డిమాండ్లన్నీ పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని బ్యాంకు సీఈఓ గారిని ఆదేశించారు. బ్యాంకు సీఈఓ శ్రీ ఎన్ వెంకట ఆదిత్య గారు మాట్లాడుతూ బ్యాంకు యొక్క ప్రతి నిర్ణయము రైతు శ్రేయస్సు కోరే విధంగా తద్వారా సంఘములకు లాభము వాటిల్లు విధంగా ఉంటుందని కావున గౌరవ సంఘ అధ్యక్షులు అందరూ బ్యాంకుతో సమన్వయమై ప్రయాణించాలని అభ్యర్థించారు. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా సహకార అధికారి శ్రీ జి గంగాధర్ రావు గారు, కొత్తగూడెం జిల్లా సహకార అధికారి శ్రీ ఏ శ్రీనివాసరావు గారు, డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీ పుల్లారావు గారు, బ్యాంకు డీజీఎం శ్రీమతి జి ఉదయశ్రీ గారు, శ్రీ జి. వేణుగోపాల్ రావు గారు, శ్రీ ఎం సర్వేశ్వరరావు గారు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

చౌక ధరల దుకాణంలో తనిఖీ

– గత 3 నెలల సన్న బియ్యం స్టాక్‌లో 76.76 క్వింటాళ్ల కొరత, డీలర్‌పై 6ఏ కేసు నమోదు...

జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్



ఖమ్మం, నవంబర్ - 12: లోకల్ గైడ్ : సాధారణ తనిఖీలలో భాగంగా, జిల్లాలోని కామేపల్లి మండలం, గరిడేపల్లి గ్రామంలోని చౌక ధరల దుకాణం నెం. 2223009 ను జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ తమ సిబ్బందితో కలిసి గురువారం తనిఖీ చేశారు . తనిఖీ సమయంలో చౌక దుకాణంలోని స్టాక్ రికార్డులను, భౌతికంగా ఉన్న నిల్వలతో సరిపోల్చి చూడగా, గత మూడు నెలల సన్న బియ్యం స్టాక్‌కు సంబంధించి ఉండవలసిన 76.76 క్వింటాళ్ల బియ్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు పౌరసరఫరాల అధికారి తెలిపారు. పేద ప్రజలకు అందవలసిన సన్న బియ్యంను అక్రమంగా అమ్ముకున్న సదరు డీలర్‌పై శాఖపరంగాను, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, లబ్ధిదారులకు అందాల్సిన సరుకులు సక్రమంగా పంపిణీ అయ్యేలా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పౌరసరఫరాల అధికారి హెచ్చరించారు.

ఆశాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటీయు,బిఆర్టియుల ఆధ్వర్యంలో డిసెంబర్15నుండి జరిగే సమ్మె నోటిస్ ను మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే పిఆర్ఓ శ్రీధర్ కు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,ఫిక్స్ డ్ వేతనం 18వేలు నిర్ణయించి చెల్లించి,ఉద్యోగ భద్రత,ఇన్సూరెన్స్ పీఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు.నవంబర్ 12 వచ్చినప్పటికీ ఇంకా ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే జీతాలు చెల్లించాలన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్,ఆశా యూనియన్ సీఐటీయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ,జిల్లా కమిటీ సభ్యురాలు పద్మ,సుజాత,పద్మ,కవిత కృష్ణవేణి రమ,వినోద రాణి,ఆశా యూనియన్,బిఆర్టియు జిల్లా అధ్యక్షురాలు వాణి, శ్రీలత కోశాధికారి శ్రీలత,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

"నారాయణ స్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు"





ఖమ్మం : లోకల్ గైడ్ బ్యూరో: నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్.పి.ఎల్) 2026--27లో భాగంగా బ్రాంచ్ లెవల్ ఈ చాంప్స్ స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.రాంకీ హాజరయ్యారు . ప్రత్యేక ఆహ్వానితులుగా ఆర్.ఐ క్రాంతి కుమార్ , కో ఆర్డినేటర్ వినోద లక్ష్మి పాల్గొన్నారు . ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం , క్రమశిక్షణ , నాయకత్వ లక్షణాలు మరియు జట్టుగా పనిచేసే నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో క్రీడలు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు . చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ టీచర్స్ , పీఈటీలు చందు పావని, లైఫ్ స్కిల్స్ ట్రైనర్ నరేష్ పాల్గొన్నారు .

శ్రీదేవి సినిమా హాల్ ఎదుట మురుగునీటి సమస్య..

ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

రోడ్డుపై నిలిచిన మురుగునీటితో వ్యాధులు ప్రబలే ప్రమాదం

వెంటనే శుభ్రం చేయాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్



సైబరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ కాలనీ రోడ్ నంబర్ 4లో శ్రీదేవి సినిమా హాల్ ఎదురుగా ప్రధాన రోడ్డుపై మురుగునీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే మిద్దెల మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై మురుగునీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. మురుగునీరు నిలిచిన ప్రాంతం గుండా నిత్యం వాహనదారులు, పాదచారులు, స్థానిక నివాసితులు రాకపోకలు సాగిస్తుంటారని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. నిలిచిన మురుగునీటి కారణంగా దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అపరిశుభ్ర వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందన్నారు. ప్రజారోగ్యానికి సంబంధించిన ఇంతటి సమస్యపై సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతలు చేపట్టాల్సిన అధికారులు సమస్యను పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తక్షణమే స్పందించి శ్రీదేవి సినిమా హాల్ ఎదురుగా రోడ్డుపై నిలిచిన మురుగునీటిని తొలగించి, పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా మురుగునీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తన పోరాటం కొనసాగుతుందని మిద్దెల మల్లారెడ్డి స్పష్టం చేశారు.

రైతుకు రక్షణ లఘు చిత్రం రూపకల్పన

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : సమాజంలో నెలకొన్న భూ వివాదాలు,వాటి కారణంగా కుటుంబాల మధ్య తలెత్తుతున్న సమస్యలపై సామాజిక దృక్పథంతో అవగాహన కల్పించేలా రైతుకు రక్షణ లఘు చిత్రాన్ని రూపొందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లా కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే,జైపూర్ మండల తహసిల్దార్ వనజారెడ్డి,సంబంధిత అధికారులతో కలిసి రైతుకు రక్షణ లఘు చిత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు దేశవ్యాప్తంగా భూములకు సంబంధించిన వివాదాలు కొనసాగుతున్నాయని,ఈ నేపథ్యంలో భూ సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించే ఉద్దేశంతో సామాజిక సందేశాత్మకంగా లఘు చిత్రాన్ని రూపొందించడం సంతోషకరమని తెలిపారు.సుమారు వంద సంవత్సరాల క్రితం నిర్వహించిన భూ సర్వే ఆధారంగా రూపొందిన రెవెన్యూ రికార్డులు ఇప్పటికీ కొనసాగుతున్నాయని,దీనివల్ల వారసత్వంగా సంక్రమించిన భూముల విషయంలో కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయని తెలిపారు.భూ వివాదాలకు సంబంధించిన కేసుల సంఖ్య అధికంగా ఉండటంతో న్యాయస్థానాలలో వాటి పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతుందని తెలిపారు.కుటుంబ సభ్యులందరూ పరస్పర అంగీకారంతో ఒకే నిర్ణయానికి వచ్చి భూముల పంపిణీ చేసుకుంటే వివాదాలను సులభంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు.భూముల పంపిణీ విషయంలో అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరిస్తు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం లఘు చిత్ర దర్శకుడు నాగరాజు రూపొందించిన 'రైతుకు రక్షణ' లఘు చిత్ర గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దర్శకుడిని శాలువాతో సత్కరించి అభినందించారు.

ఆసుపత్రి కార్మికుల కొత్త టెండర్లు వేసి వేతనాలు పెంచాలి

పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్ ,సెక్యూరిటీ గార్డ్ కార్మికుల కొత్త టెండర్లు వెంటనే వేసి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఏఐటియుసి మెడకల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఈరోజు ఎఐటియుసి ఆధ్వర్యం లో కార్మికులు నిరసన తెలియజేసి ఆర్ఎంఓ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒకసారి ఆస్పత్రిలో కొత్త టెండర్లు వేయాల్సి ఉన్నప్పటికీ ఈసారి నాలుగు సంవత్సరాలు దాటిన నేటికి కొత్త టెండర్లు వేయకుండా పాత టెండర్లతోనే కొనసాగించడం వల్ల కార్మికులు తీవ్ర నష్టపోతున్నారని అన్నారు. చాలీ చాలని వేతనాలతో ఆసుపత్రి కార్మికులు ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వేతనాలు పెంచకపోవడం విచారకరమని అన్నారు. కరోనాలో ప్రాణాలు పణంగా పెట్టి పని చేశారని ఎలాంటి బీమా సౌకర్యం కూడా లేదని అన్నారు. నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ నాలుగు సంవత్సరాలుగా కార్మికుల వేతనాల పెంచకపోవడం భావ్యం కాదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 పెంచాలని వెంటనే కొత్త టెండర్లు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక చట్టాల ప్రకారం పండుగ, జాతీయ అర్జిత సెలవులు అమలు చేయాలని ప్రతి సంవత్సరం బోనస్ ఇవ్వాలని ప్రతి ఒక్కరికి రెండు జతల యూనిఫామ్, ఒకటో తారీకున వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో కార్మికులకు పి .ఎఫ్ ,ఈ ఎస్ ఐ, సక్రమంగా చెల్లించడం లేదని కనీస వేతనాల చట్టాలు కూడా ఎక్కడ అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం స్పందించి కొత్త టెండర్లు వేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయాల్సి వస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి విశ్వనాధుల లెనిన్ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి ఎల్లమ్మ, పద్మ భాగ్యమ్మ, ఉషమ్మ నాగమణి, లక్ష్మి, ఇందిర ,రజియా బేగం, సుశీల, మంగమ్మ, యాదమ్మ

నల్లగండ్ల ఫ్లైఓవర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

వాటర్ ట్యాంకర్ ఢీకొని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి.. ఇద్దరు చిన్నారులకు

తండ్రిని దూరం చేసిన ప్రమాదం



సైబరాబాద్, నవంబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : నల్లగండ్ల ఫ్లైఓవర్ సిగ్నల్ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రాణాలు కోల్పోయారు. గచ్చిబౌలి నుంచి పటాన్‌చెరు వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఏ. రాజ్‌కుమార్ (40)ను వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి, గురువారం మధ్యాహ్నం సుమారు 2.00 గంటల సమయంలో ఏ. రాజ్‌కుమార్ తన హోండా యాక్టివా (టీఎస్ 15 ఎఫ్‌పీ 0112) వాహనంపై గచ్చిబౌలి నుంచి పటాన్‌చెరు వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో నల్లగండ్ల ఫ్లైఓవర్ సిగ్నల్ వద్ద టీఎస్ 08 యూఏ 8274 నంబరు గల వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి ఆయన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజ్‌కుమార్‌ను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. మృతుడు రాజ్‌కుమార్ బీరంగూడలో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు తొమ్మిది, ఐదు సంవత్సరాల వయస్సు గల ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న తండ్రి ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ప్రమాదానికి కారణమైన వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసులు విచారణ చేపట్టాల్సి ఉంది.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఖమ్మం,

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ,డాక్టర్ డి. రామారావు,



ఖమ్మం : లోకల్ గైడ్ బ్యూరో; సత్యసాయి సేవా సంస్థల (ట్రస్ట్) ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ప్రతి నెల 12వ తేదీన నిర్వహిస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలలో భాగంగా, ఈ రోజు (12-11-2026) హెచ్.ఐ.వి బాధితులకు మరియు నిరుపేద వృద్ధులకు పౌష్టికాహార కిట్లపంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ,డాక్టర్ డి. రామారావు ముఖ్య అతిథిగా హాజరై బాధితులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ట్రస్ట్ సభ్యులు గత 15 ఏళ్లుగా క్రమం తప్పకుండా హెచ్.ఐ.వి బాధితులకు, వృద్ధులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయమని ప్రశంసించారు. గత నెలలో టీ బి వ్యాధి బాధితుల కు కూడా పోషకాహర కిట్లు పంపిణి చేయడం జరిగిందని పేర్కొన్నారు. వైద్యంతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల హెచ్.ఐ.వి బాధితుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని టీ బి వ్యాధి గ్రస్థులకు,నిరు పేదలకు వయో వృద్ధులకు మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్ రామారావు సూచించారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి సేవా కార్యక్రమాలలో మరింతగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సేవాదళ్ సభ్యులు ప్రసిడెంట్ శంకర్, సిబ్బంది,మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి . ఖమ్మం

శబరిమల అయ్యప్ప భక్తులకు శుభవార్త: వికారాబాద్ డిపో నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

వికారాబాద్ డిపో మేనేజర్ నమ్రత



లోకల్ గైడ్ వికారాబాద్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : పవిత్ర కార్తీక మాసం ప్రారంభమైన నేపథ్యంలో, శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వికారాబాద్ డిపో ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. వికారాబాద్ డిపో మేనేజర్ నమ్రత ఆధ్వర్యంలో జిల్లా నుండి కేరళలోని శబరిమల పుణ్యక్షేత్రానికి ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు అందుబాటులో ప్రత్యేక సదుపాయాలు: కార్తీక మాసంలో మాలధారణ చేసిన అయ్యప్ప స్వాముల ప్రయాణం సుఖవంతంగా, సురక్షితంగా సాగేందుకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా భక్తులు నేరుగా శబరిమల పంబ వరకు ప్రయాణించవచ్చు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం: భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ముందుగానే సీట్లు బుక్ చేసుకునే (అడ్వాన్స్ రిజర్వేషన్) సదుపాయం కల్పించారు. గ్రూప్ బుకింగ్ అవకాశం : ఒకే గ్రామం లేదా కాలనీకి చెందిన అయ్యప్ప స్వాములు బృందంగా (కనీసం 35 నుండి 40 మంది) వెళ్లదలిస్తే, వారి ఇంటి వద్దకే బస్సును పంపే విధంగా ప్రత్యేక అద్దె బస్సు (కాంట్రాక్ట్) సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ప్రత్యేక రాయితీలు అనుభవజ్ఞులైన డ్రైవర్లు ఘాట్ రోడ్లలో ప్రయాణించే అనుభవం ఉన్న నిపుణులైన డ్రైవర్లను ఈ సర్వీసులకు కేటాయించారు. అయ్యప్ప స్వాములు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడి అధిక ఛార్జీలు చెల్లించి ఇబ్బందులు పడకుండా, సురక్షితమైన మరియు సరసమైన ఆర్టీసీ ప్రత్యేక బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ నమ్రత విజ్ఞప్తి చేశారు. టికెట్ల బుకింగ్ మరియు మరిన్ని వివరాల కోసం వికారాబాద్ ఆర్టీసీ బస్ స్టేషన్‌లోని రిజర్వేషన్ కౌంటర్‌ను లేదా డిపో అధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు.o

ఖమ్మం డిసిసిబి పర్సన్ ఇంచార్జి, ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరను సన్మానించిన

డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.

ఖమ్మం జిల్లా డిసిసిబి 129 వ మహాజనసభల్లో పాల్గొన్న పాల్వంచ సొసైటీ అధ్యక్షులు టీకొత్వాల



ఖమ్మం : లోకల్ గైడ్ బ్యూరో : కేంద్ర సహకార బ్యాంకు పర్సన్ ఇంచార్జి అధ్యక్షులు, ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర ను డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పలువురు సొసైటీ అధ్యక్షులు శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా డిసిసిబి 129 వ మహాజనసభ గురువారం ఖమ్మం డిసిసిబి కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాజనసభకు ముఖ్యఅతిథిగా డిసిసిబి పర్సన్ ఇంచార్జి, జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనను కలిసి సన్మానించారు. పాల్వంచ సొసైటీలోని రైతుల వాయిదా మీరిన రుణాలను రెన్యువల్ చేయాలి - సి.ఇ.ఒ కి వినతిపత్రం ఇచ్చిన కొత్వాల మహాజన సభ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ సొసైటీలోని రైతుల వాయిదా మీరిన రుణాలను రెన్యువల్ చేయించాలని డిసిసిబి సిఇఒ. ఎస్. వెంకట ఆదిత్య ను కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం డిసిఒ జి. గంగాధర్, భద్రాద్రి కొత్తగూడెం డిసిఒ అవధానుల శ్రీనివాస్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీర హనుమంతరావు, పలు సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

మహేశ్వరం జల్‌పల్లి సర్కిల్ లో ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.





మహేశ్వరం: 12 నవంబర్: జల్‌పల్లి సర్కిల్: (లోకల్ గైడ్ న్యూస్) పేదింటి సొంత ఇల్లు కల నెరవేరబోతుంది. పొంగులేటి... ఈ రోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మహేశ్వరం స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. అందులో భాగంగా జల్‌పల్లి గ్రామం లో ఉన్న ప్రభుత్వం యొక్క స్థలంలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. అనంతరం రెవెన్యూ మంత్రి మాట్లాడుతూ వచ్చే దీపావళికి లబ్ధిదారులకు వారి సొంత ఇంట్లో దీపావళి పండుగ జరుపుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఇష్టాగోష్టిగా ఆయన లబ్ధి దారులను పలుకరించి వారి సంతోషాన్ని పంచుకుంటూ ఇలాంటి అవకాశం తనకు ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా డి సి సి అధ్యక్షురాలు చిగురింత పారిజాత నరసింహ రెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, జల్‌పల్లి 65 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ జహంగీర్, డివిజన్ జెనరల్ సెక్రటరీ ఆదిళ్ల జంగయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాలశ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ నవాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్లికార్జున్, బాలాజీ, చింతకింది ప్రవీణ్ గౌడ్, చింతకింది నవీన్ గౌడ్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం

ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ట భద్రత కల్పించాలి..

కలెక్టర్, ఎస్పీకి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలు



మార్కాపురం జిల్లా స్టాఫర్, ఉప్పలపాటి రమేష్, నవంబర్12 : మార్కాపురం జిల్లాలో నగర పంచాయతీ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లపై గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతోనిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఎన్నికల సన్నద్ధత,పరిపాలనా ఏర్పాట్లు,శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలను సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛాయుతంగా,నిష్పక్షపాతంగా,ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు,సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పొదిలి నగర పంచాయతీకిఎన్నికలు,రాష్ట్రవ్యాప్తంగా 23 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా మార్కాపురం జిల్లాలోని పొదిలి నగర పంచాయతీకి ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 14 నుంచి 16 వరకు నామినేషన్ల స్వీకరణ, 17న పరిశీలన,19నఉపసంహరణ, ప్రక్రియ నిర్వహించనున్నారు.నవంబర్ 26న పోలింగ్, 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు,ప్రకటించనున్నారు.మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషనర్ వెల్లడించారు. మొదటి దశకు నవంబర్ 13న,రెండో దశకు 16న, మూడో దశకు 19న నోటిఫికేషన్లువిడుదల చేయనున్నారు.మొదటి దశ ఎన్నికలు నవంబర్ 26న, రెండో దశ ఎన్నికలు 29న, మూడో దశ ఎన్నికలు డిసెంబర్ 2న నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు రెండు లేదా మూడు గ్రామ పంచాయతీలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి నామినేషన్లుస్వీకరించనున్నారు.ఎన్నికలనియమావళిని పకడ్బందీగా అమలుచేస్తూ ఎలాంటి అవాంఛనీయ,సంఘటనలకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులకు స్పష్టం చేశారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గద్దె ప్రసాద్ ఇక లేరు



విజయవాడ నవంబర్ 12 : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గద్దె ప్రసాద్ ఈరోజు మధ్యాహ్నం స్వర్గస్తులైనారు. కావున రేపు ఉదయం 9.30 గంటలకు విజయవాడ కానూరు తులసి నగర్ లోని వారి నివాసం నుండి అంతిమయాత్ర జరుగును. కావున తెలియపరచటమైనది.

పీఠాధిపతుల ఆశీస్సులు పొందిన కూటమి సర్పంచ్ అభ్యర్థి గాండ్ల శ్రీయ!

చెన్న బసప్ప దంపతులకు ఆశీర్వచనాలు..

వివిధ కుల సంఘాలతో అభ్యర్థి ఆత్మీయ సమావేశం

కౌతాళం 12.11.2026 నరేష్ : ఉరుకుంద ఈరన్న దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చెన్న బసప్ప ఆహ్వానం మేరకు పాల్తూరు, రౌడుకుందా పీఠాధిపతులు గురువారం ఆయన స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా చెన్న బసప్ప దంపతులు పీఠాధిపతులకు పాదపూజ నిర్వహించి ఆశీర్వచనాలు పొందారు. అనంతరం పీఠాధిపతులు చెన్న బసప్ప దంపతులకు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా అధికార కూటమి ప్రభుత్వం బలపరిచిన కౌతాళం సర్పంచ్ అభ్యర్థి, ఊరి ఆడబిడ్డగా బరిలో నిలిచిన చెన్న బసప్ప సతీమణి గాండ్ల శ్రీయను ఆశీర్వదించాలని పీఠాధిపతులను కోరారు.



అనంతరం మంగళ ఆంజనేయ స్వామి దేవస్థానం సమీపంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులను, తదుపరి కటికె కులస్తులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా కృషి చేస్తానని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. తదుపరి శ్రీకృష్ణ దూత ఆశ్రమాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమంలోని భక్తులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బసవరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, జనసేన నాయకులు రామంజి, మల్లికార్జున, రాంబాబు, సిద్ధు, భీమయ్య, చిరంజీవి, మంజునాథ, పుగ్గి ఈరన్న, పుగ్గి రంగస్వామి, చంద్రప్పతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిసాల్వెన్ సీఈవో పరాగ్ శర్మతో నారా లోకేశ్ భేటీ..

సీమలో భారీ ప్రాజెక్టుకు ఆహ్వానం

సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో పరాగ్ శర్మతో భేటీ అయిన లోకేశ్

రాయలసీమ పునరుత్పాదక ఇంధన జోన్‌లో ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ఆహ్వానం

ప్రాజెక్టుల సకాల అమలుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ



విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ప్రాంగణంలో ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ రిసాల్వెన్ సీఈవో పరాగ్ శర్మతో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్వచ్ఛ ఇంధన రంగంలో పెట్టుబడులు, ప్రస్తుతం అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిపై వీరి మధ్య కీలక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... 2025 పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న 1 గిగావాట్ ఎంవోయూ నుంచి 180 మెగావాట్ల విండ్ ప్రాజెక్టు వరకు రిసాల్వెన్ సంస్థ రాష్ట్రంలో స్థిరంగా ఎదుగుతుండటంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల సకాల అమలుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలతో కూడిన రాయలసీమ పునరుత్పాదక ఇంధన జోన్‌లో రౌండ్-ది-క్లాక్ విండ్-సోలార్-బీఈఎస్ఎస్ (బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్) ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని కంపెనీని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 12.62 జీడబ్ల్యూహెచ్ బ్యాటరీ స్టోరేజ్ సామర్థ్యాన్ని ఆమోదించిందని, నిర్దేశించుకున్న 25 జీడబ్ల్యూహెచ్ లక్ష్యంలో సగం ఇంకా అందుబాటులో ఉందని వివరించారు. రిసాల్వెన్ సీఈవో పరాగ్ శర్మ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే తమ సంస్థ మూడు ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు. గనేకో త్రీ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌కు 300 మెగావాట్ల విండ్-సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మరోవైపు రూ.980 కోట్ల వ్యయంతో కూడిన 100 మెగావాట్ల విండ్-సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే భూసేకరణ ప్రారంభించాల్సి ఉందని పేర్కొన్నారు. ఏపీలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టును చేపట్టేందుకు తమ సంస్థ ఎంతో ఆసక్తిగా ఉందని పరాగ్ శర్మ స్పష్టం చేశారు.

2047 వరకు వేచి చూడాల్సిన పనిలేదు..

అంతకంటే ముందే వికసిత భారత్: ప్రధాని మోదీ

వికసిత భారత్ లక్ష్యం అందుబాటులోనే ఉందన్న ప్రధాని మోదీ

2047 అనేది డెడ్‌లైన్ కాదు, నిరంతర లక్ష్య సాధన మార్గమని వెల్లడి

దేశ విజయాలను ప్రపంచానికి చాటిచెప్పాలని మీడియాకు పిలుపు

స్వాతంత్ర్య ఉద్యమంలా చిన్న లక్ష్యాలతోనే పెద్ద గమ్యానికి చేరతామన్న ప్రధాని



'వికసిత భారత్' లక్ష్యం మనకు పూర్తిగా అందుబాటులోనే ఉందని, ఇటీవలి సంవత్సరాలలో దేశం సాధించిన విజయాలే దీనికి నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. 2047వ సంవత్సరాన్ని మనం వేచి చూడాల్సిన డెడ్‌లైన్‌గా కాకుండా, ఆ లక్ష్యం దిశగా నిరంతరం పురోగతి సాధించాల్సిన మార్గంగా చూడాలని ఆయన స్పష్టం చేశారు. నేడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆధ్వర్యంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'దీపావళి మిలన్ సమారోహ్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "భారత్ నేడు సాధిస్తున్న విజయాల దృష్ట్యా, వికసిత భారత్ లక్ష్యం మనకు అందనంత దూరంలో లేదు" అని అన్నారు. సాంకేతిక, మౌలిక సదుపాయాల రంగాల్లో దేశం సాధించిన ప్రగతిని ఆయన ఉదహరించారు. "ఒకప్పుడు ఊహించడానికే కష్టంగా ఉన్న మైలురాళ్లను భారత్ ఇప్పుడు అందుకుంటోంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను దింపి భారత్ చరిత్ర సృష్టిస్తుందని, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా ఎదుగుతుందని ఎవరైనా ఊహించారా గత 12 ఏళ్లలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థను నిర్మించుకున్నాం. మన యూపీఐ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్‌గా నిలిచింది. ఇవన్నీ సాధించగలిగినప్పుడు, వికసిత భారత్ కలను కూడా మనం కచ్చితంగా సాకారం చేసుకోగలం. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి నిర్మిస్తారని ఎవరు భావించారు?" అని ప్రధాని పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వచ్చిన మార్పును ఆయన ఉదహరించారు. "మిత్రులారా.. 12 ఏళ్ల క్రితం నాలుగు లేన్ల రహదారి నిర్మాణం కూడా పెద్ద విజయంగా భావించేవారని గుర్తుంచుకోండి. నేను ముఖ్యమంత్రిగా ఉన్న తొలి రోజుల్లో గ్రామాలకు వెళితే, కరవు పనుల్లో భాగంగా మా ఊరికి కనీసం ఒక రోడ్డు వేయించండి సారూ అని వినతిపత్రాలు ఇచ్చేవారు" అని ఆయన గుర్తుచేసుకున్నారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రభుత్వాల వైఖరిలో వచ్చిన మార్పును కూడా మోదీ వివరించారు. "ఒకప్పుడు ప్రతి నాయకుడు ఎర్రకోట నుంచి పేదరికాన్ని నిర్మూలిస్తామని నినదించేవారు. అది ఒక మంత్రంలా ఉండేది. ప్రతి ఎన్నికలోనూ పేదరికాన్ని పోగొడతామని హామీలు ఇచ్చేవారు. కానీ నేడు, పేదలు స్వయంగా పేదరికం నుంచి బయటపడుతున్నారు. పేదరికం తగ్గుముఖం పట్టడం మనం చూస్తున్నాం" అని తెలిపారు. వికసిత భారత్ లక్ష్యంపై మాట్లాడుతూ, ప్రధాని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉదాహరణగా చూపారు. "సంపూర్ణ స్వాతంత్ర్యం అనేది ఒకటి రెండు రోజుల్లో సాధ్యపడలేదు. క్రమంగా చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరిగింది. అదే విశ్వాసం ఇప్పుడు దేశ ప్రజల్లో కనిపిస్తోందని, అదే మనల్ని వికసిత భారత్ లక్ష్యం వైపు నడిపిస్తుంది" అని పేర్కొన్నారు. భారతదేశ విజయగాథలను ప్రపంచానికి తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. "21వ శతాబ్దంలో కమ్యూనికేషన్ అనేది అతిపెద్ద బలం. మనకు యువ జనాభా, ప్రతిభ, టెక్నాలజీ, చౌకైన డేటా ఉన్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ప్రపంచానికి చెప్పడానికి మన దగ్గర ఒక అద్భుతమైన కథ 'ఇండియా స్టోరీ' ఉంది. నా 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా దేశ ప్రజల విజయాలకు నేను నిరంతరం ఒక వేదిక కల్పిస్తున్నాను. భారత మీడియా కూడా దేశ విజయాలను చాటిచెప్పే కథనాలపై పనిచేసి, వాటిని ముందుకు తీసుకెళ్లాలి. ఇది దేశానికి చేసే గొప్ప సేవ అవుతుంది" అని ప్రధాని కోరారు. అనంతరం దీపావళి, నవరాత్రి, ఛఠ్ పూజ పండుగల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధిలో మోదీ-బాబుది 'ఆర్ఆర్ఆర్' జోడీ..

సీఎం చంద్రబాబుపై గోయెల్ ప్రశంసల వర్షం

సీఐఐ సదస్సులకు విశాఖపట్నం శాశ్వత వేదికగా ఉంటుందని పీయూష్ గోయెల్ ప్రకటన

అభివృద్ధి కోసం మోదీ, చంద్రబాబు 'ఆర్ఆర్ఆర్'లోని నీరు, నిప్పులా పనిచేస్తున్నారని కితాబు

చంద్రబాబుది 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం అని కేంద్రమంత్రి ప్రశంస



ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ నగరం ఇకపై కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) భాగస్వామ్య సదస్సులకు శాశ్వత వేదికగా మారనుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయెల్ కీలక ప్రకటన చేశారు. విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రశంసల వర్షం కురిపించారు. అభివృద్ధి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబుల పనితీరును 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని నీరు, నిప్పుతో పోలుస్తూ, ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఏపీ ముందుకు

ఇటీవల రెండు తీవ్రమైన తుపాన్లు రాష్ట్రాన్ని దెబ్బతీసినా, విశాఖ నగరం వేగంగా కోలుకుని అంతర్జాతీయ సదస్సుకు వేదిక కావడం అభినందనీయమని గోయెల్ అన్నారు. "ప్రపంచమంతా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి చర్చిస్తుంటే, సీఎం చంద్రబాబు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన కాలం కంటే ముందు ఆలోచించి ఏఐ, క్వాంటం టెక్నాలజీల ప్రాముఖ్యతను ఎప్పుడో గుర్తించారు" అని వివరించారు. 2024లో చంద్రబాబు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం అప్పుల్లో ఉండగా, వ్యవస్థలు చిన్నాభిన్నమై ఉన్నాయని, అయినా పట్టుదలతో రాష్ట్రాన్ని పునరుద్ధరించి పెట్టుబడులకు స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంచేందుకు పారిశ్రామిక ప్రోత్సాహకాలను అందించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాను ప్రారంభించడం గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు.

పెట్టుబడిదారులకు భారత్ భరోసా

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం, సవాళ్లు నెలకొన్న ప్రస్తుత తరుణంలో పెట్టుబడిదారులకు భారత్ అత్యంత సురక్షితమైన, విశ్వసనీయమైన గమ్యస్థానంగా నిలుస్తోందని గోయెల్ భరోసా ఇచ్చారు. "అప్పటి కాకతీయ రాజు గణపతి దేవుడు విదేశీ పెట్టుబడిదారులకు భరోసా కల్పించిన చారిత్రక నేపథ్యం మనది. అప్పటి నుంచి ఇప్పటి వరకు భారత్ విదేశీ భాగస్వాములను గౌరవిస్తూనే ఉంది" అని గుర్తుచేశారు. భారత్ ఎన్నడూ టెక్నాలజీ బదిలీని కోరదని, ఇతర దేశాల మేధోసంపత్తిని దొంగిలించదని, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ హక్కులను పూర్తిగా గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖ నగరం 'స్టీల్ సిటీ' నుంచి 'సిలికాన్ సిటీ'గా రూపాంతరం చెందుతోందని, ఓర్వకల్లు, పూడిమడక వంటి ప్రాంతాలు గ్రీన్ ఎనర్జీ హబ్స్‌గా ఎదుగుతున్నాయని తెలిపారు. తయారీ, పర్యాటకం వంటి అనేక రంగాల్లో ఏపీలో, భారత్‌లో అపార అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. "దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని, అలాంటి తీయనైన ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడం సంతోషాన్నిస్తుంది" అని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499